/manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్
మంగళవారం
17-10-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 258
పేజీలు : 12

KARIMNAGAR | HYDERABAD | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

అశ్వయుజ మాసం, మంగళవారం, తిథి : తదియ తె.01.13 వరకు, నక్షత్రం: విశాఖ, సా:08.31 వరకు, వర్జ్యం: తె.12.36-02.14 వరకు, దుర్ముహూర్తం: ఉ.08.32-09.19 వరకు, రాహుకాలం: మ.02.55-04.22 వరకు



## బాండ్స్‌పై రాజ్యాంగ ధర్మాసనం విచారణ

**న్యూఢిల్లీ, అక్టోబర్ 16 :** రాజకీయ పార్టీలకు విరాళాల సమీకరణల ఎలక్టోరల్ బాండ్స్ చెల్లుబాటును సవాలు చేస్తూ దాఖలైన పలు పిటిషన పై ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం విచారణ జరుపుతుంది. ఎలక్టోరల్ బాండ్స్‌పై అధికారిక రూలింగ్‌కు వీలుగా ఈ విస్తృత ధర్మాసనం ఏర్పాటు చేసినట్లు సుప్రీంకోర్టు సోమవారం తెలిపింది. రాజకీయ నిధుల విషయంలో పారదర్శకతను ఉద్దేశించి 2018 జనవరి 2వ తేదీన ప్రభుత్వం ఎలక్టోరల్ బాండ్స్ స్కీం తీసుకువచ్చింది. ఎన్నికల్లో పోటీ చేసే రాజకీయ పార్టీలకు నగదు రూపేణా విరాళాల క్రమబద్ధీకరణకు, ఎంత మొత్తంలో విరాళాలు అందుతున్నాయనేది నిర్ధారించేందుకు దీనిని అమలులోకి తీసుకువచ్చారు. అయితే వీటి చట్టబద్ధతను సవాలు చేస్తూ పలు వ్యాజ్యాలు దాఖలు అయ్యాయి. దాదాపు నాలుగు ప్రజావ్యాజ్యాలను ఈ నెల 31, నవంబర్ 1వ తేదీలలో ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్‌తో కూడిన ముగ్గురు సభ్యుల ధర్మాసనం తుది ..మిగతా 2లో

## కారు భేఖారైంది..
## హస్తం మొండి చేయి చూపింది

బీఆర్ఎస్ ఒక లిమిటెడ్ కంపెనీ

కుటుంబ ఆర్థికాభివృద్ధే కేసీఆర్ ధ్యేయం

ఉద్యోగాల పేరిట యువతను వంచిస్తోన్న కేసీఆర్ క్షమాపణ చెప్పాలి

దేశ సమగ్రాభివృద్ధి బీజేపీతోనే సాధ్యం

కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్



**జమ్మికుంట, అక్టోబర్ 16 (మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో కారు.. భేఖారయిపోయిందని.. హస్తం ప్రజలకు మొండి చేయి చూపించిందని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్‌సింగ్ వ్యాఖ్యానించారు. బిఆర్ఎస్ రాజకీయ పార్టీలా కాకుండా ఒక లిమిటెడ్ కంపెనీలా కార్యకలాపాలు సాగిస్తోందని, కేసీఆర్ కుటుంబ సభ్యుల ఆర్థికాభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతోందని విమర్శించారు. ఉద్యోగాలు, పోటీ పరీక్షల పేరిట తెలంగాణ యువతను వంచిస్తోన్న ముఖ్యమంత్రి కేసీఆర్ ..మిగతా 2లో



## కలకలం రేపిన రెడ్ డైరీ

ఆ 'రెడ్ డైరీ'లో ఇదే రాసి ఉంది..

మల్లికార్జున ఖర్గే

**జైపుర్, అక్టోబర్ 16 :** ఒకవేళ రాజస్థాన్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ ఏర్పడితే.. 2024 లోక్‌సభ ఎన్నికల్లో కేంద్రంలోనూ అధికారంలోకి వస్తుందని పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు. రాజస్థాన్‌లోని బారాణ్‌లో నిర్వహించిన ఓ ర్యాలీలో ఖర్గే పాల్గొని ..మిగతా 2లో




# ఎన్నికలు రాంగనే ఆగం కావొద్దు

ఆలోచించి ఓటు వేయాలి.. : సీఎం కేసీఆర్

ఎలక్షన్లు చాలా సందర్భాల్లో వస్తాయి. ఎన్నికలు రాంగనే ఆగం కావొద్దు. పరేషన్ కావొద్దు.. ఎవరో చెప్పారని ఓటు వేయవద్దు.. కాంగ్రెస్‌తో ప్రమాదం పొంచి ఉంది.. ప్రజలు ఏమాత్రం ఏమరపాటు వహించినా మళ్లీ దళారుల రాజ్యం వస్తుంది.. అభివృద్ధి కొనసాగాలంటే.. మళ్లీ మా ప్రభుత్వమే రావాల్సిన అవసరం ఉంది. మళ్లీ అధికారంలోకి వస్తే పాత పథకాలు కొనసాగిస్తూనే.. కొత్త పథకాలు అమలు చేస్తాం.. **సీఎం కేసీఆర్ హామీ**

నేను బతికి ఉన్నంతవరకు ధరణి పోర్టల్ రద్దు చేయను

ఎవరో చెప్పిండ్రని ఆగం కావద్దు.. ఆలోచించి ఓటు వేయాలి

పల్లానుగెలిపించుకురండి..

చీటకోడూర్ రిజర్వాయర్‌ను బాగు చేసుకుందాం..

జనగామకు ఎప్పుడు కరువు రానివ్వను..

బచ్చన్నపేటను చూసి ఒకప్పుడు కన్నీరు పెట్టాను..

జనగామ బహిరంగ సభలో సీఎం కేసీఆర్

## ఓటు అనేది మన తలరాత మారుస్తుంది

పల్లా నా ఇంటి మనిషి.. నిండుగా ఆశీర్వదించి లక్ష మెజారిటీతో పంపించండి

**జనగామ, అక్టోబర్ 16, మనం ప్రతినిధి:**

ఓటు అనేది మన తలరాత మారుస్తుంది ఇప్పుడిప్పుడే రాష్ట్రం కుదుటపడుతుంది. ఆపదమొక్కుల వారు వస్తే నమ్మి మోసపోవద్దు ఆగం కావద్దు తెచ్చుకున్న తెలంగాణను మరింత అభివృద్ధి చేసుకునేందుకు ఎవరో చెప్పిండ్రని ఆగం కావద్దు పల్లా కంటే ముత్తిరెడ్డి నయం అని సార్ రెండు ముచ్చట్లు చెప్పి పోదు రా అని పిలిచి నాకు ఇది కావాలి అది కావాలి అని దొడ్డికొచ్చిన బర్రె పెండ పెట్టక తప్పుతధా అన్న రీతిలో నన్ను ఇరుకులు పెట్టే కోరికలు కోరుతున్నాడని ఇలాంటి వాడు జనగామకు అవసరమని చిరు దరహాసంతో ప్రజలకు తెలిపి పల్లా నా ఇంటి మనిషి నిండుగా ఆశీర్వదించి అసెంబ్లీకి పంపించండి జనగామను ఇండ్రస్టీ ఐటీ కారిడార్ నర్సింగ్ కళాశాల, పారామెడికల్ కళాశాలలతో పాటు మరింత అవసరమయ్యే అభివృద్ధిని చేసుకుందాం అని ..మిగతా 2లో



## కాంగ్రెస్‌లో ఉండి అవమానానికి గురయ్యా

మూడోసారి కేసీఆర్ సీఎం అవ్వాలి: పొన్నాల

సీఎం కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన పొన్నాల



**జనగామ, అక్టోబర్ 16 (మనం న్యూస్):** సీనియర్ నేత పొన్నాల లక్ష్మయ్య బీఆర్ఎస్‌లో చేరారు. జనగామలో బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ సమక్షంలో పార్టీలో చేరారు. పొన్నాలకు కండువా కప్పి సీఎం కేసీఆర్ పార్టీలోకి ఆహ్వానించారు. లక్ష్మయ్యతోపాటు ముగ్గురు కౌన్సిలర్లు, పలువురు కాంగ్రెస్, బీజేపీ నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా పొన్నాల మాట్లాడుతూ.. కాంగ్రెస్‌లో ఉండి అవమానానికి గురయ్యానని ఆవేదన వ్యక్తం చేశారు. 45 ఏళ్లు కష్టపడినా తనకు ఫలితం దక్కలేదని అన్నారు. ముఖ్యమంత్రి అయిన మూడు నెలల్లోనే సమగ్ర కుటుంబ సర్వే చేయించిన ఘనత కేసీఆర్‌కు దక్కుతుందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అణగారిన వర్గాలను పైకి తీసుకురావడానికి చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నట్లు ..మిగతా 2లో



## మణిపూర్ కంటే మోడీకి ఇజ్రాయెల్ ముఖ్యమా

మణిపూర్‌లో ఏం జరుగుతుందనే దానిపై పట్టించుకోవడం లేదు

కాంగ్రెస్ నేత, ఎంపీ రాహుల్ గాంధీ

**న్యూఢిల్లీ, అక్టోబర్ 16 :** ప్రధాని నరేంద్రమోడీ మణిపూర్ హింసాకాండ కన్నా ఇజ్రాయిల్-హమాస్ యుద్ధంపైనే ఎక్కువగా ఆసక్తి చూపుతున్నారంటూ కాంగ్రెస్ నేత, ఎంపీ రాహుల్ గాంధీ ఫైర్ అయ్యారు. మిజోరాంలో వచ్చే నెల ఎన్నికలు ఉండటంతో ఆ రాష్ట్రంలో సోమవారం పర్యటించారు. ఇజ్రాయిల్‌లో ఏం జరుగుతుందనే దానిపై ప్రధాని, భారత ప్రభుత్వం ఎక్కువగా ఆసక్తి కనబరచడం నాకు ఆశ్చర్యాన్ని ..మిగతా 2లో

## లిక్కర్ స్కామ్ కేసులో 'ఆప్' పేరు..

ఆమ్ ఆద్మీ పార్టీని నిందితుల జాబితాలో చేర్చాలి : సీబీఐ, ఈడీ 2

### మంచిమాట

ఒక మనిషి గురించి మరొక
మనిషికి జీవితాంతం
గుర్తుండిపోయే రెండే
రెండు విషయాలు ..
చేతితో చేసిన సాయం ..
మాటతో మనసుకు
చేసిన గాయం ..

శుభోదయం



## కేసీఆర్‌ను తిడితే ఓట్లు రావు

ఇది ప్రతిపక్షాలు గుర్తు పెట్టుకోవాలి

రాష్ట్రంలో 50 సంవత్సరాల్లో కాంగ్రెస్ చేసిన అభివృద్ధి ఎక్కడ?

9 ఏళ్లలో సీఎం కేసీఆర్ చేసి చూపించారు

45 రోజులు మా కోసం పని చేయండి..

ఐదేళ్లు మీ కోసం పని చేస్తాం: మంత్రి కేటీఆర్

రాజన్న సిరిసిల్ల జిల్లా పర్యటనలో మంత్రి కేటీఆర్

**రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 16 (మనం న్యూస్):** రాష్ట్రంలో 50 సంవత్సరాల్లో కాంగ్రెస్ పార్టీ చేయని అభివృద్ధిని.. సీఎం కేసీఆర్.. 9 ఏళ్లలో చేసి చూపించారని కేటీఆర్ పేర్కొన్నారు. రైతు బంధు, రైతు బీమా, కల్యాణ లక్ష్మీ, ఆసరా పింఛన్ వంటి కార్యక్రమాలు రూపొందించి.. బీఆర్ఎస్ దేశానికే దిక్సూచిగా నిలిచిందని కేటీఆర్ వివరించారు. తెలంగాణ అస్తిత్వానికి చిహ్నంగా.. ఈ కార్యాలయాలు నిలుస్తాయని కేటీఆర్ పేర్కొన్నారు. కార్యకర్తల భరోసా కోసం అన్ని జిల్లాల్లో వీటిని నిర్మించుకోవడం జరుగుతుందని.. రాబోయే ..మిగతా 2లో

## పదేండ్లలో పూర్తి చేయనోడు.. ఆరు నెలల్లో పూర్తి చేస్తాడట

కేసీఆర్ ప్రసంగంలో పస లేదు

ఎమ్మెల్యేగా సతీశ్‌కుమార్ అన్‌ఫిట్

అమలు కానీ హామీలు కేసీఆర్‌వి

గత పాలకులను విమర్శించే హక్కు మీకు లేదు

కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యుడు పొన్నం ప్రభాకర్ గౌడ్



**హుస్నాబాద్, అక్టోబర్ 16 (మనం న్యూస్) :** గత పదేండ్లలో గౌరవెల్లి ప్రాజెక్టును పూర్తి చేయనోడు.. మళ్లీ అధికారంలోకి వస్తే ఆరు నెలల్లో గౌరవెల్లి ప్రాజెక్టును పూర్తి చేసే ..మిగతా 2లో



## రాబోయేది డబుల్ ఇంజన్ సర్కారే

బిఆర్ఎస్, కాంగ్రెస్‌ల పట్ల ప్రజల్లో నమ్మకం లేదు

దేశ సమగ్రాభివృద్ధి, ప్రజా సంక్షేమం బిజెపితోనే సాధ్యం

ఎంపి ధర్మపురి అర్వింద్ 2

## బీఆర్ఎస్ విశ్వాసం కోల్పోయింది

బీజేపీ అధికారంలోకి వస్తే 6 నెలలకో జాబ్ క్యాలెండర్

తెలంగాణ కోసం పార్లమెంటులో గర్జించిన వ్యక్తి సుష్మా స్వరాజ్

హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్



**హైదరాబాద్, అక్టోబర్ 16 (మనం న్యూస్) :** తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ ప్రజల విశ్వాసం కోల్పోయిందని హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ పేర్కొన్నారు. దళితబంధు, బీసీ బంధు పేర్లు చెప్పి.. అన్నీ బంద్ చేస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల్లో గెలుపు కోసం కేసీఆర్ డబ్బు, మద్యాన్ని నమ్ముకున్నారని ధ్వజమెత్తారు. ఈ క్రమంలోనే అందరి కోసం ఆలోచించే పార్టీ బీజేపీ అని.. అధికారంలోకి వస్తే ప్రతి 6 నెలలకు ఓ ..మిగతా 2లో

## సంపద సృష్టించడం.. ప్రజలకు పంచడం

తెలంగాణ అభివృద్ధికి ఇదే కారణం

బిఆర్ఎస్ మేనిఫెస్టోతో విపక్షాల్లో వణుకు

బిజెపికి అన్ని సీట్లలో డిపాజిట్లు గల్లంతు

ఎమ్మెల్సీ కవిత వెల్లడి



**హైదరాబాద్, అక్టోబర్ 16 (మనం న్యూస్):** తెలంగాణను ప్రగతి పథంలో దూసుకెళ్లేలా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేసేలా బీఆర్ఎస్ మేనిఫెస్టో ఉందని ఎమ్మెల్సీ కవిత అన్నారు. కేసీఆర్ ప్రకటించిన మేనిఫెస్టోకు ప్రజలు ఆమోదం తెలుపుతారని అభిప్రాయ పడ్డారు. బీఆర్ఎస్ మేనిఫెస్టో చూసి కాంగ్రెస్, బీజేపీకి ..మిగతా 10లో

## మణిపూర్ కంటే మోడీకి ఇజ్రాయెల్ ముఖ్యమా

(మొదటిపేజీ తరువాయి)

కలిగించింది, కానీ మణిపూర్‌లో ఏం జరుగుతుందనే దానిపై ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు.రాహుల్ గాంధీ జూన్ నెలలో మణిపూర్ రాష్ట్రాన్ని సందర్శించడాన్ని ప్రస్తావించారు. అక్కడి చూసిన సంఘటనల్ని నమ్మలేకపోతున్నానని, మణిపూర్ ఆలోచనల్ని బీజేపీ నాశనం చేసిందని, ఇప్పుడు మణిపూర్ ఒక రాష్ట్రం కాదని, రెండు రాష్ట్రాలని.. మైయితీ, కుకీ తెగల మధ్య కొనసాగతున్న సంఘర్షణను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ప్రజలు హత్యలకు గురైనా, మహిళలు వేధింపులకు గురైనా, పసిపిల్లలు చంపబడినా.. ప్రధానికి అక్కడికి వెళ్లడం ముఖ్యం కాదని భావిస్తున్నారని రాహుల్ గాంధీ దుయ్యబట్టారు. మేలో మణిపూర్ రాష్ట్రంలో కుకీ, మైయితీ తెగల మధ్య జాతుల ఘర్షణ ఏర్పడింది. ఇరు వర్గాల మధ్య హింసాత్మక సంఘటనలు చోటు చేసుకున్నాయి. ఇంత జరుగుతున్నా.. ప్రధాని మోడీ మణిపూర్ పర్యటించకపోవడం సిగ్గుచేటని రాహుల్ గాంధీ అన్నారు. మణిపూర్ హింస కేవలం సమస్యకు సంబంధించిన లక్షణం అని, భారత ఆలోచనపై దాడి జరుగుతోందని, దేశ ప్రజలు అణచివేతకు గురవుతున్నారని ఆయన అన్నారు.మణిపూర్ లో జరిగింది భారతదేశం యొక్క ఆలోచనపై దాడి అని అన్నారు. దీనికి విరుద్ధంగా తన నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ భారత్ జోడో యాత్రను నిర్వహించిందని, దేశంలోని ప్రతీ ఒక్క మతం, సంస్కృతి, భాష, సంప్రదాయాన్ని రక్షించడం యాత్ర ఉద్దేశమని చెప్పారు. ఈ రోజు మిజోరాంలో పర్యటించిన రాహుల్ గాంధీ ఐజ్వాల్ లోని చన్మరి జంక్షన్ నుంచి రాజ్ భవన్ వరకు రెండు కిలోమీటర్ల మేర పాదయాత్ర చేశారు. 40 మంది సభ్యులు ఉన్న మిజోరాం అసెంబ్లీకి నవంబర్ 7న ఎన్నికలు జరగనున్నాయి.

## కలకలం రేపిన రెడ్ డైరీ

(మొదటిపేజీ తరువాయి)

ప్రసంగించారు. కుల గణన ద్వారా ప్రజలను విభజించాలని చూస్తోందని కాంగ్రెస్‌పై ఆరోపణలు వస్తున్నాయని, అయితే.. కుల మతాల ప్రాతిపదికన విభజించడం బీజేపీకే అలవాటని మండిపడ్డారు. రాజస్థాన్‌కు చెందిన బీజేపీ ఎంపీలు.. ప్రజల కోసం నీళ్లు, నిధులు తేలేకపోయారని విమర్శించారు. రాజస్థాన్‌లో కలకలం రేపిన 'రెడ్ డైరీ' గురించి ప్రస్తావిస్తూ.. రానున్న అసెంబ్లీ ఎన్నికల తర్వాత రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మరోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని అందులో రాసి ఉందన్నారు. ఇక్కడ మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే.. 2024లో కేంద్రంలోనూ అధికారంలోకి వస్తుందని ఖర్గే ధీమా వ్యక్తం చేశారు. 'కుల గణన ద్వారా ప్రజలను విభజించాలని కాంగ్రెస్ భావిస్తోందంటూ ప్రధాని నరేంద్ర మోదీ ఆరోపించారు. అయితే.. కులమతాల ప్రాతిపదికన విభజించడం బీజేపీకు అలవాటు' అని విమర్శించారు. 2019 ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు 25 మంది బీజేపీ ఎంపీలను గెలిపించారని.. అయితే, వారు స్థానికుల కోసం నీళ్లు, నిధులు సాధించలేకపోయారన్నారు.

## ఐక్యరాజ్యసమితి శాశ్వత ప్రతినిధిగా అరిందమ్ బాగ్చి

న్యూఢిల్లీ, అక్టోబర్ 16 : భారత విదేశాంగ శాఖ ప్రతినిధి అరిందమ్ బాగ్చిని జెనీవాలోని ఐక్యరాజ్య సమితి, ఇతర అంతర్జాతీయ సంస్థలకు భారత దేశపు కొత్త శాశ్వత ప్రతినిధిగా కేంద్రం నియమించింది. ఇండియన్ ఫారిన్ సర్వీస్ (ఐఎఫ్ఎస్) 1995 బ్యాచ్‌కు చెందిన అరిందమ్ బాగ్చినియామకంపై కేంద్ర విదేశాంగశాఖ సోమవారం ఒక ప్రకటనలో తెలిపింది. అరిందమ్ 2021లో భారత విదేశాంగ శాఖ అధికార ప్రతినిధిగా నియమితులయ్యారు. ఈ ఏడాది సెప్టెంబర్‌లో జి20 సదస్సుకు భారత్ ఆతిథ్యమివ్వడం, భాగస్వామ్య దేశాల్లో భారత్ పాత్ర మరింత ప్రాధాన్యం సంతరించుకోవడంతో ఆయనను యూఎన్ శాశ్వత ప్రతినిధిగా నియమించాలని కేంద్రం నిర్ణయించింది.

## బాండ్స్‌పై రాజ్యాంగ ధర్మాసనం విచారణ

(మొదటిపేజీ తరువాయి)

విచారణ జరుపుతుందని ముందుగా తేదీలు ఖరారు అయ్యాయి. అయితే వీటిని ఇప్పుడు ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం ఆ తేదీలలోనే విచారిస్తుందని సోమవారం సుప్రీంకోర్టు తెలిపింది. 2024 లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఎలక్టోరల్ బాండ్స్ జారీ ప్రక్రియకు ముందే వీటి చెల్లుబాటు పిటిషన్లపై విచారణ పూర్తి కావల్సి ఉందని ఎన్నికల సంస్కరణల ప్రజాస్వామిక సంస్థ (ఎడిఆర్) తరపున సీనియర్ లాయరు ప్రశాంత్ భూషణ్ తెలిపారు. దీనిని తాము పరిగణనలోకి తీసుకుంటున్నట్లు ఈ నెల 10న త్రిసభ్య ధర్మాసనం తెలిపింది.

## రాబోయేది డబుల్ ఇంజన్ సర్కారే

కోరుట్ల, అక్టోబర్ 16 (మనం న్యూస్): రాబోయే అసెంబ్లీ ఎన్నికలతో పాటు వచ్చే ఏడాది నిర్వహించనున్న పార్లమెంటు ఎన్నికల్లో ఇటు రాష్ట్రంలో, అటు దేశంలో బిజెపి ఘన విజయం సాధించి డబుల్ ఇంజన్ సర్కార్ ఆవిర్భవించడం ఖాయమని నిజామాబాద్ ఎంపి ధర్మపురి అర్వింద్ ఆశాభావం వ్యక్తం చేశారు. భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ స్థాయి నియోజకవర్గ సమావేశం కోరుట్ల పట్టణంలోని ఖడ్గం సంగయ్య ఫంక్షన్ హాల్‌లో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అర్వింద్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అమలు చేస్తోన్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి రాబోయే ఎన్నికల్లో డబుల్ ఇంజన్ సర్కారు తీసుకురావడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని బిఆర్ఎస్ ప్రభుత్వ నిరంకుశ పాలన పట్ల ప్రజలు విసిగి ఉన్నారని, కాంగ్రెస్ పార్టీ ప్రజల విశ్వాసాన్ని ఏనాడో కోల్పోయిందన్నారు. దేశ సమగ్రాభివృద్ధి, ప్రజలందరికీ సంక్షేమ ఫలాలు అందించడంతో పాటు భారతావనిని ప్రపంచ పటంలో అగ్రభాగాన నిలుపుతోన్న నరేంద్ర మోడీ నాయకత్వం పట్ల ప్రజలు అభిమానంతో ఉన్నారన్నారు. రాష్ట్రంతో పాటు దేశ ప్రజలందరి ఆశీర్వాదంతో ఇటు రాష్ట్రంతో పాటు అటు కేంద్రంలో బిజెపి ప్రభుత్వాలు ఏర్పడనున్నాయని అర్వింద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు మోరపెల్లి సత్యనారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాంబారి ప్రభాకర్, సురభి నవీన్ కుమార్ , ఇబ్రహీంపట్నం మాజీ జడ్పిటిసి సునీత, జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి బాబు, ఛీట చిట్నెని రఘు, పట్టణ మండల అధ్యక్షులు దాసరి రాజశేఖర్, పంచరీ విజయ్, జిల్లా అధికార ప్రతినిది ఇందూరి తిరుమల వాసు, కార్యదర్శి పిసరి నర్సయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు సుధవేణి మహేష్, పట్టణ ప్రధానకార్యదర్శులు మోలుమూరి రాజమురళి, పోతుగంటి శ్రీనివాస్, కౌన్సిలర్ మాడవేణి నరేష్, సర్పంచ్ తుక్కారం గౌడ్, సీనియర్ నాయకులు, బింగి వెంకటేష్, మాజీ పట్టణ చిరు మల్ల ధనుజయ్, ఆకుల రంజిత్, సోరుపాక రమేష్ బీజేవైఎం పట్టణ అధ్యక్షులు కలాల సాయి చంద్, వివిధ మండలాల అధ్యక్షులు ఎంపిటీసీలు సర్పంచ్‌లు బూత్ అధ్యక్షులు శక్తికేంద్ర ఇంచార్జిలు వివిధ మోర్చాల ఇన్చార్జీలు పాల్గొన్నారు.

# ఎన్నికలు రాంగనే ఆగం కావొద్దు..

(మొదటిపేజీ తరువాయి)

ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు హామీ ఇచ్చారు. జనగామ జిల్లా కేంద్రంలోని మెడికల్ కళాశాల ప్రాంగణంలో జనగామ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, జిల్లా పరిషత్ చైర్మెన్ పాగాల సంపత్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటుచేసిన ప్రజా ఆశీర్వాద సభకు ముఖ్యతిథిగా సీఎం హాజర య్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకప్పుడు సిద్దిపేట నుండి వరంగల్ ప్రాంతానికి వెలుతుంటే బచ్చన్నపేటలో ఆగి చూస్తే కన్నీలు పెట్టుకునే పరిస్తితి ఆరోజు నీటి కరువుతో ప్రాం త ప్రజలు యువకులు వలసలు పోయి పచ్చి కరువును అనుభవి స్తున్నారు. వారానికి ఒక సారి స్నానం చేసే పరిస్తితి అది చూసి కన్నీల్లు పెట్టుకున్నాను. ప్రస్తుతం దేవాదుల ద్వారా బచ్చన్నపేట చెరువు నిండు కుండలా మారి కరువు పారిపోయింది. వరంగల్ నుండి హైద్రాబాద్ ప్రాంతం వరుకు రెండు గ్రోత్ సెంటర్లుగా జనగామ, భువనగిరిని చేసుకుందాం అని అన్నారు. దయచేసి ఎలక్షన్లలో ఆగమాగం కావద్దు మీ చేతిలో ఉండే భలమైన ఆయుదం ఓటు దాని ద్వారా మన తలరాతను మనం మార్చుకోవచ్చని అని అన్నారు. గతంలో నా భూమి నీడు నీ భూమి ఎవరి భూమి ఎవరి పేరుమీదో చేసే వ్యవస్తను మార్చి ధరణి అనే విప్లవాన్ని తెచ్చి రైతుల భూములను ఆరైతులు సంతకం చేసి వేలిముద్ర వేస్తేనే మార్చుకునే అటువంటి వ్యస్తను తెచ్చి ధరణి విప్లవం తెచ్చానని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడ కరువు వచ్చినా జనగామకు మాత్రం కరువు రానివ్వనని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గులాభి జెండా ఎగరగానే నలగొండ జిల్లాకు వెళ్లి దేవాదులకు కొబ్బరికాయకొట్టి మోసం చేసే పరిస్థితి తెచ్చారు. నదిలో నీళ్ల పోయే పరిస్తితి ఉన్నా మన దేవాదుల పైపులో నీల్లు లేకుండా ఉండేవి అని అప్పటి ప్రభుత్వాలను విమర్శించారు. ఆ పరిస్తితిని గమనించి సమ్మక్క బ్యారేజిని కట్టుకుని 360 రోజులు నీటి నిలువ ఉండే విదంగా తెలంగాణ ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకున్నాం అని అన్నారు. రాష్ట్రం వచ్చాడు కరెంటు లేదు, నీల్లు లేవు, ఆర్థిక పరిస్తితి సరైన రీతీలో లేదు, మూడు నెలలు



మెదడుకు పదును పెట్టి అన్ని సర్దుకునే విధంగా వనరులను సమకూర్చుకున్నాం అని అన్నారు. గత ప్రభుత్వ పాలనలో కరెంటు లేక మోటర్లు కాలిపోయి ట్రాన్స్ఫార్మర్లు కాలిపోతే తలా ఇన్ని పైసలు పోగుచేసుకుని భాగుచేయించుకునే పరిస్తితి అయినా ట్రాన్స్ఫార్మర్ వచ్చేవరకు ఉన్న పొలంలో సగం ఎండిపోయే పరిస్తితి ఉండేదని, అదే తెలంగాణ వచ్చాక 24 గంటల నాణ్యమైన, కరెంటును, సంవద్ధిగా నీటి వనరులను తెచ్చుకుని దేశానికి సరిపడా పంటను పండించుకోగలుగుతున్నామని అన్నారు. ప్రస్తుతం ఏ గ్రామానికి పోయినా ఎక్కడ చూసినా వడ్ల రాసుల కుప్పలతో నిండుగా లక్ష్మి దేవిలా కనబడుతుందని ఇదంతా అమ్మవారి దయతో చేసుకోగలుగుతున్నామని అన్నారు. ఇప్పుడిప్పుడే మొదం తెలివికి వస్తున్న సమయంలో కొత్త వాల్లు వచ్చి ఏదో చేస్తం అని చెపుతున్నారని అది నమ్మకుండా ఆలోచించి ఆగంకాకుండా నిర్ణయం తీసుకోవాలని అన్నారు. నేనుకూడా కాపోన్ని కాబట్టి రైతుల భాద

# కారు భేఖారైంది..

(మొదటిపేజీ తరువాయి)

తక్షణమే క్షమాపణ చెప్పాలన్నారు. కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గం జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో సోమవారం జరిగిన బిజెపి ప్రజా గర్జన సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల తీరుపై రాజ్‌నాథ్‌సింగ్ నిప్పులు చెరిగారు. స్వాతంత్ర్య వచ్చిన నాటి నుంచి దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ యావత్ భారతావనిని దోచుకోవడానికే పరిమితమైందని, వారి పాలనలో పేదరికం పెరుగుతూ వస్తూ, అవినీతి, అక్రమాలు రాజ్యమేలాయని విమర్శించారు. యాభై ఏళ్లకు పైగా దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ ఎన్నడూ చేపట్టని అభివృద్ధి, సంక్షేమాన్ని ఇప్పుడు చేస్తామని ముందుకు వస్తోందన్నారు. గత పదేళ్లుగా తెలంగాణను పాలిస్తోన్న కెసిఆర్ ఇప్పుడు మరోసారి ఈ ప్రాంత ప్రజలను వంచించేందుకు సిద్ధమయ్యారని విమర్శించారు. కెసిఆర్ కుటుంబ అవినీతి పాలన వల్ల తెలంగాణ సర్వం ఆగమైందని పేర్కొన్నారు. ఈ కుటుంబ అవినీతిపై రాష్ట్రంలోనే కాకుండా దేశవ్యాప్తంగా చర్చ జరుగుతుందన్నారు .తెలంగాణ ప్రజలు తమ రాష్ట్రం దేశంలోనే మొదటి స్థానంలో ఉండాలని కోరుకుంటే, కెసిఆర్ కుటుంబ పాలన వల్ల రాష్ట్రం అధోగతి పాలైందని తీవ్రంగా దుయ్యబడ్డారు. అవినీతితో సంపాదించిన లక్షలాది కోట్ల రూపాయలను వెదజల్లి ఎన్నికల్లో గెలిచేందుకు బిఆర్ఎస్ కుట్రలు చేస్తోందని రాజ్‌నాథ్‌సింగ్ వ్యాఖ్యానించారు. హుజురాబాద్ నియోజకవర్గంలో గత రెండేళ్ల క్రితం జరిగిన ఉప ఎన్నిక సందర్భంగా వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టిన బిఆర్ఎస్‌కు ఇక్కడి ప్రజలు తగిన రీతిలో బుద్ధి చెప్పి బిజెపి నాయకులు ఈటల రాజేందర్‌కు మద్ధతుగా నిలిచారని పేర్కొన్నారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చే ముందు హామీ ఇచ్చిన మేరకు దళితులకు మూడు ఎకరాలు ఎంతమందికి ఇచ్చారని, రాష్ట్రంలోని ఎంత మంది దళిత కుటుంబాలకు దళిత బంధు ఇచ్చారని ఆయన ప్రశ్నించారు. బిజెపి ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను నిలబెట్టుకుందని ఇచ్చిన మాటకు కట్టుబడి అయోధ్యలో రామ మందిరం నిర్మాణం చేపడుతున్నామని, వచ్చే సంవత్సరం జనవరి 24న శ్రీరామ దర్శనం కూడా దేశ ప్రజలకు కల్పించబోతున్నామని పేర్కొన్నారు. జమ్మూ కాశ్మీర్‌లో 370 ఆర్టికల్‌ను రద్దుచేసి మాట నిలబెట్టుకున్న ఏకైక ప్రధాని నరేంద్ర మోడీ మాత్రమే అని కొనియాడారు. దేశవ్యాప్తంగా భూ స్వమిత్ర పథకం ద్వారా భూ రికార్డులను డిజిటలైజ్ చేసి పారదర్శకంగా సమాచారాన్ని అందించడమే కాకుండా ప్రజలు రుణ సౌకర్యం పొందేందుకు సదుపాయం కల్పించామన్నారు. భారత నారీ శక్తి చట్టాన్ని బిజెపి రూపొందించిందని దీనితో దేశంలోని 33శాతం సీట్లతో మహిళలకు మనోబలాన్ని నింపుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్న ధరణి పోర్టల్ ద్వారా లక్షలాది ఎకరాల భూమిని మాయం చేశారని రాజ్‌నాథ్ సింగ్ ఆరోపించారు. ఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా 5లక్షల రూపాయలు, ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద దేశవ్యాప్తంగా నాలుగు కోట్ల ఇళ్లను నిర్మించిన ఏకైక ప్రభుత్వం బిజెపి ప్రభుత్వం అని అన్నారు. మోడీ కృషి ఫలితంగా 2027 నాటికి మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారతదేశం మారుతుందని, ప్రపంచంలోనే అభివృద్ధి చెందిన దేశాల సరసన భారత్ చేరుతుందని రక్షణ శాఖ మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. రెండుసార్లు బిఆర్ఎస్ పార్టీకి అధికారం ఇచ్చి మోసపోయారని, ఒక్కసారి బిజెపికి అధికారం అందించి, అభివృద్ధి, సంక్షేమ ఫలాలను అనుభవించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి అధ్యక్షులు జి.కిషన్ రెడ్డి, బిజెపి ఎన్నికల కమిటీ చైర్మన్, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్, బిజెపి రాష్ట్ర నాయకులు గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, జమున రెడ్డి, మీసాల వీరయ్య, జిల్లా బిజెపి అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, నాయకులు రావు పద్మ, తుల ఉమ, ఆరేపల్లి మోహన్, ధర్మారావు, ఎర్రబెల్లి సంపత్ రావు, జీడి మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# పదేండ్లలో పూర్తి చేయనోడు.. ఆరు నెలల్లో పూర్తి చేస్తాడట

(మొదటిపేజీ తరువాయి)

బాధ్యత నాదే అని కేసీఆర్ అంటుంటే వైఫల్యం చెందామని ఒప్పుకున్నట్టే కదా అని కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యుడు పొన్నం ప్రభాకర్ గౌడ్ అన్నారు. హుస్నాబాద్ పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం ఆయన మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గానికి సంబంధించిన ఏలాంటి వరాలను సీఎం కేసీఆర్‌ను ఎమ్మెల్యే అడగకుండా ఉత్సవ విగ్రహంలా నిలుచున్నాడని ఆయన ఆగ్రహం వ్యక్తం చేసారు. హుస్నాబాద్ ఎమ్మెల్యేగా సతీశ్‌కుమార్ అన్‌ఫిట్ అన్నారు. ప్రజా ఆశీర్వాద సభ అట్టర్ ఫ్లాప్ అయ్యిందని దీనిని ప్రజా తిరస్కరణ సభ అని పిలిస్తే బాగుంటుందన్నారు. మీరేదో చేస్తారని రెండు సార్లు హుస్నాబాద్ ప్రజలు మిమ్మల్ని ఎమ్మెల్యేగా గెలిపిస్తే ఈ ప్రజల ఆకాంక్షల గురించి ఎందుకు నోరు తెరవలేదన్నారు. ఓట్లేసిన వారి డిమాండ్లను అడిగే దమ్ములేని మీకు మళ్ళీ ఎమ్మెల్యే పదవి అవసరమా మీరే చెప్పాలన్నారు. మీ ఇంటికే సీఎం కేసీఆర్ వచ్చిన హుస్నాబాద్ నియోజకవర్గంలో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందన్నారు. హుస్నాబాద్‌లోని సభలో ముఖ్యమంత్రి ప్రసంగంలో ఎలాంటి పస లేదన్నారు. ఎల్కతుర్తిలో బస్టాండ్‌ను నిర్మిస్తానని కేసీఆర్ ప్రకటించడం సిగ్గుచేటన్నారు. ఎమ్మెల్యే స్థాయిలో జరగాల్సిన పనులు కూడా ముఖ్యమంత్రి ప్రకటించడం విడ్డూరంగా ఉందన్నారు. హుస్నాబాద్ ప్రాంతానికి సంబంధించి గుండెకాయ అయినటువంటి గౌరవెల్లికి సంబంధించి గౌరవెల్లి పూర్తి చేసే బాధ్యత నాది అంటున్నడు. 2014 లో కుర్చీ వేసుకుని కడతా అన్న మీరే పది సంవత్సరాల తర్వాత కూడా గౌరవెల్లి పూర్తి చేసే బాధ్యత నాది అంటే ఈ ప్రాంత ప్రజలు మీకు ఏమి జవాబు చెప్పాలన్నారు. ఎల్లమ్మ చెరువును పెద్ద టూరిజం ప్రాజెక్టుగా చేసే అవకాశమున్న చేయకపోవడం దురదృష్టకరమన్నారు. సిద్దిపేటలోని కోమటి చెరువు పెద్దగా మార్చుకోగలిగినపుడు కనీసం దానిని నకలు కొట్టిన ఎల్లమ్మ చెరువు టూరిజం ప్రాజెక్టుగా మారేదన్నారు. బడుగు, బలహీన వర్గాలకు సంబంధించి స్ఫూర్తి ప్రధాత ఈ ప్రాంతంలో సర్దార్ సర్వాయి పాపన్నకు సంబంధించిన కోటలు ఉన్నాయని ఆయన తెలిపారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి తెలంగాణ బిడ్డను ఆ ప్రాంతాన్ని పర్యటించే విధంగా టూరిజం ప్రాంతంగా తీర్చిదిద్దాల్సింది అది చేయలేదన్నారు. శనిగరం ప్రాజెక్టుకు సంబంధించి కాలువల గురించి సీఎం మాట్లాడుతుంటే నవ్వు వస్తోందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో అన్యాయం జరిగిందనే తెలంగాణ కోసం పోరాటం చేసాం కదా అన్నారు. తెలంగాణ వచ్చాక కూడా గత పాలకుల పై విమర్శలు చేస్తున్నారంటే అది మీ అసమర్ధతనే అన్నారు. కొత్తకొండ వీరభద్రుడి స్వామి ఎంతో అభివృద్ధి చెందాల్సి ఉండేదన్నారు. హుస్నాబాద్ ఎల్లమ్మ తల్లి, పొట్లపల్లి శ్రీస్వయాంభూ రాజేశ్వరస్వామి, సింగరాయ జాతరను ఎంతో పెద్దగా జరగాల్సి ఉండేది కానీ వీటికి ప్రాధాన్యత ఇవ్వకుండా అభివృద్ధి చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆయన మండిపడ్డారు. రాష్ట్ర స్థాయిలో తీన్‌పత్తి ఆడిన విధంగా ఎక్కి దో..దోకి తీన్..తీన్‌కి చార్ అన్న విధంగా కాంగ్రెస్ పథకాలను కాపీ కొట్టడం తప్ప బీఆర్ఎస్ మేనిఫెస్టో ఏమి లేదన్నారు. మా గ్యారంటీలకు బ్రాండ్ అంబాసిడర్‌గా హరీశ్, కేటీఆర్‌లు అయ్యారని ఆయన విమర్శించారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఎందుకు ఇవ్వలేదో సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేసారు. కాంగ్రెస్ పార్టీ చెప్పింది గ్యారంటీల రూపంలో గ్యారంటీ కార్డును ఇంటి ఇంటికి అందజేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. గాలి మాటల కేసీఆర్ పొద్దటికో ఓ మాట మాపటికో ఓ మాట మాట్లాడే బీఆర్ఎస్ అమలు కానీ హామీలు ఇస్తూ ప్రజలను మోసం చేసేందుకు ప్రయత్నం చేస్తుందన్నారు. కాంగ్రెస్ హామీలను ఆదరించి ప్రజలందరూ కాంగ్రెస్‌కు ఓటేసి గెలిపించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో పిసిసి సభ్యులు కేడం లింగమూర్తి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చిత్తారి పద్మ, కౌన్సిలర్ భూక్య సరోజన, మహిళా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బోనగిరి రజిత, హుస్నాబాద్ మండల అధ్యక్షుడు బంక చందు, నాయకులు ఎం.డీ.హసన్, వెన్న రాజు, ఆయా మండలాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులున్నారు.



## బాసరను దర్శించుకున్న జస్టిస్ ఎన్వీ రమణ

బాసర, అక్టోబర్ 16 (మనం న్యూస్): ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారిని సుప్రీం కోర్టు మాజీ సిజెఐ జస్టిస్ ఎన్వీ రమణ సోమవారం దర్శించుకున్నారు. తన మనవరాలు నిత్యశ్రీకి అక్షరాభ్యాసం చేశారు. ఆలయానికి విచ్చేసిన జస్టిస్‌కు ఆలయ పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం సరస్వతి దేవికి కుంకుమార్చన, మహాహారతితోపాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తన మనవరాలు నిత్యశ్రీకి అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా ఆయనను ఆలయ ఈవో విజయరామారావు, ఛైర్మన్ శరత్ సన్మానించి తీర్థప్రసాదాలను అందజేశారు.

## కాంగ్రెస్‌లో ఉండి అవమానానికి గురయ్యా

(మొదటిపేజీ తరువాయి)

తెలిపారు. జనగామ ప్రాంతంలో 80 వేల పాల ఉత్పత్తి జరుగుతుందని, వారికి ఉపాధి కల్పించే ఆలోచన చేయాలని కోరారు. బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

తెలుసు కాబట్టి అధికారులకు ఉండే అధికారాన్ని తీసి రైతుల చేతిలో పెట్టిన విప్లవం తెచ్చి రైతుల భూములను ముట్టే హక్కు ఎవరికి లేకుండా చేశానని అన్నారు. కౌలు రైతులను ఎగేసేందుకు ప్రతిపక్ష పార్టీలు ఏవేవో చేసున్నారని అన్నారు. నా ప్రానం పోయినా సరే భీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నంత వరకు దరణిని రద్దుచేసే ప్రసక్తి లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్రావు, మంత్రి సత్యవతి రాథోడ్, జనగామ ఎమ్మెల్యే అభ్యర్ధి పల్ల రాజేశ్వర్ రెడ్డి ఎమ్మెల్యేలు ముత్తిరెడ్డి, రాజయ్య, జెడ్పిచైర్మెన్ పాగాల సంపత్ రెడ్డి కౌన్సిలర్లు, మున్సిపల్ చైర్మెన్ జమున, ఎంపిపిలు క్రిష్ణా రెడ్డి, కలింగరాజు, నాయకులు పెద్ది రాజారెడ్డి, బండ యాదగిరి రెడ్డి, పిఎసిఎస్ చైర్మెన్ నిమ్మతి మహెందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభలో పొన్నాల చేరిక..**

45 సంవత్సరాల కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘ ప్రయాణం చేసిన పొన్నాల లక్ష్మయ్యను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావ్ బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. జనగామకు 11 సంవత్సరాలుగా జనగామకు సేవ చేసిన పొన్నాలకు కాంగ్రెస్ పార్టీలో పరాభవం జరగడంతో నిర్ణయం మార్చుకుని పార్టీకి రాజీనామా చేశారు. శనివారం పొన్నాల ఇంటికి కేటీఆర్ వెళ్లి పార్టీలోకి ఆహ్వానించగా సోమవారం జనగామలో జరిగిన బీఆర్ఎస్ సభలో కేసీఆర్ చేత గులాబీ కండువా కప్పుకుని గులాబీ గూటిలో చేరారు. తనతో పాటు తన అనుచరులు అభిమానులు గులాబీ గూటికి

## బీఆర్ఎస్ విశ్వాసం కోల్పోయింది

(మొదటిపేజీ తరువాయి)

జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని ఈటల వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలని రాజ్‌నాథ్‌సింగ్, సుష్మా స్వరాజ్‌లు ఆనాడు కోరారని హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ పేర్కొన్నారు. తెలంగాణకు అనుకూలంగా 2007లోనే బీజేపీ తీర్మానం చేసిందని తెలిపారు. తెలంగాణ కోసం పార్లమెంటులో గర్జించిన వ్యక్తి సుష్మా స్వరాజ్ అని కొనియాడారు. ఈ క్రమంలోనే 2014లో తెలంగాణ బిల్లును పాస్ చేయించిన ఘనత తమ పార్టీదే అని ఈటల స్పష్టం చేశారు. కరీంనగర్ జిల్లా జమ్మికుంటలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌తో కలిసి పాల్గొన్న ఈటల ఈ మేరకు మాట్లాడారు. ఈ సందర్భంగా కమలాపురం ఓటర్లు తనను 25 వేల ఓట్ల మెజారిటీతో గెలిపించారని ఈటల రాజేందర్ గుర్తు చేసుకున్నారు. ఎలాంటి రాజకీయ నేపథ్యం లేని తనను ఎమ్మెల్యేగా గెలిపించారని తెలిపారు. పైసలు, దావత్‌లు లేకుండానే అనేకసార్లు ఎన్నికల్లో గెలిచానన్న ఆయన.. తాను మంత్రిగా ఉన్నప్పుడు హుజూరాబాద్ నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులు చేశానని స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే హాస్టల్‌లో విద్యార్థుల కష్టాలు తాను అనుభవించానన్నారు. అవన్నీ తనకు తెలుసని.. అందుకే తాను మంత్రి అయ్యాక హాస్టళ్లకు సన్నబియ్యం ఇచ్చానని ఈటల గుర్తు చేశారు. వైద్య శాఖ మంత్రిని అయ్యాక ఆస్పత్రుల్లో వసతులు పెంచానని చెప్పారు. నేను వారికి మద్దతివ్వడం కేసీఆర్‌కు నచ్చలేదు..: హైదరాబాద్‌లో మున్సిపల్ కార్మికులు సమ్మె చేస్తే కేసీఆర్‌కు నచ్చలేదని ఈటల అన్నారు. సమ్మె చేసిన 1,700 మందిని ఉద్యోగాల నుంచి కేసీఆర్ తొలగించారని.. ఉద్యమాల గడ్డగా పేరున్న ఇందిరా పార్కులో ధర్నాలు నిషేధించారని ధ్వజమెత్తారు. వీఆర్ఏలకు తాను మద్దతివ్వడం కేసీఆర్‌కు నచ్చలేదన్న ఈటల.. హుజూరాబాద్‌లో తనను ఓడించేందుకు కేసీఆర్ అనేక కుట్రలు చేశారని ఆరోపించారు. ప్రజల గుండెల్లో స్థానం ఉన్న వ్యక్తిని ఎవరైనా ఓడించగలరా అని ఈటల వ్యాఖ్యానించారు. 2021లో హుజూరాబాద్ ప్రజలు గెలిచారని పేర్కొన్నారు. 6 నెలలకో జాబ్ క్యాలెండర్..: ఎన్నికలొస్తేనే కేసీఆర్‌కు ప్రజలు గుర్తొస్తారని ఈటల విమర్శించారు. దళితబంధు, బీసీ బంధు పేర్లు చెప్పి అన్నీ బంద్ చేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ విశ్వాసం కోల్పోయిందని తెలిపారు. గెలుపు కోసం కేసీఆర్ డబ్బు, మద్యాన్ని నమ్ముకున్నారన్నారు. అందరి కోసం ఆలోచించే పార్టీ భారతీయ జనతా పార్టీ అని.. అధికారంలోకి వస్తే ప్రతి 6 నెలలకు ఓ జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని వెల్లడించారు.

## కేసీఆర్‌ను తిడితే ఓట్లు రావు

(మొదటిపేజీ తరువాయి)

రోజుల్లో నియోజకవర్గ స్థాయిలోనూ కార్యాలయాలను నిర్మిస్తామని తెలిపారు. 50 ఏళ్లలో కాంగ్రెస్ వాళ్లు చేయని అభివృద్ధిని.. ముఖ్యమంత్రి కేసీఆర్ 9 సంవత్సరాలతో చేసి చూపించారని కేటీఆర్ పేర్కొన్నారు. రైతు బంధు, రైతు బీమా, కల్యాణ లక్ష్మి, ఆసరా పింఛన్ వంటి కార్యక్రమాలను రూపొందించింది సీఎం మాత్రమేనని గుర్తు చేశారు. ఈ పథకాలను హస్తం పార్టీ, బీజేపీలు కాపీ కొడుతున్నాయని ఆరోపించారు. కేసీఆర్?ను తిడితే ఓట్లు రావని.. ఇది ప్రతిపక్షాలు గుర్తు పెట్టుకోవాలని కేటీఆర్ హితవు పలికారు. రాష్ట్రంలో రెండు సార్లు రుణమాఫీ చేశామని కేటీఆర్ గుర్తు చేశారు. కేసీఆర్ మాటిస్తే చేస్తారని.. మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి పథకాన్ని అమలు చేస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణలో ఉన్న 93 లక్షల తెల్లకార్డులు ఉన్న ప్రతి కుటుంబానికి కేసీఆర్ బీమా అందిస్తామన్నారు. ప్రతి రేషన్ కార్డుపై సన్నబియ్యం అందించడంతో పాటు.. ప్రతి ఆడబిడ్డకు రూ.400లకే సిలిండర్ అందజేయనున్నట్లు చెప్పారు. రానున్న ఎన్నికల్లో గ్యాస్ బండకు దండం పెట్టి.. బీజేపీకి డిపాజిట్లు గల్లంతు చేయాలని మహిళలకు కేటీఆర్ సూచించారు. తెలంగాణలో సౌభాగ్య లక్ష్మీ పేరుతో మహిళలకు భరోసా,కేసీఆర్ ఆరోగ్యరక్ష అమలు చేస్తామని కేటీఆర్ తెలిపారు. ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన మేనిఫెస్టో ఆత్మగౌరవానికి ప్రతీకని చెప్పారు. రానున్న 45 రోజులు.. మీరు మాకోసం పని చేస్తే.. వచ్చే 5 ఏళ్లు మీకోసం పనిచేస్తామని పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కేసీఆర్ మూడోసారి హ్యాట్రిక్ సీఎం అయ్యేందుకు అందరూ కష్టపడాలని కేటీఆర్ కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీ కేశవరావు, మంత్రి గంగుల కమలాకర్, తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ అస్తిత్వానికి చిహ్నంగా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాలు నిలుస్తాయి. ఈ కార్యాలయం కార్యకర్తలకు భరోసా కల్పించే విధంగా కార్యక్రమాలు చేయాలని జిల్లా పార్టీ నాయకత్వానికి సూచిస్తున్నా. 50 ఏళ్లలో కాంగ్రెస్ పార్టీ చేయని అనేక సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి కేసీఆర్.. 9 ఏళ్లలో చేసి చూపించారు. రైతు బంధు, రైతు బీమా, కల్యాణ లక్ష్మి, ఆసరా పింఛన్ వంటి కార్యక్రమాలు రూపొందించి, బీఆర్ఎస్ దేశానికే దిక్సూచిగా నిలిచింది. రానున్న 45 రోజులు.. మీరు మాకోసం పని చేస్తే.. వచ్చే 5 ఏళ్లు మీకోసం పనిచేస్తామని అన్నారు.

## పాత వాగ్దానాలు మరిచి మళ్లీ కొత్త వాగ్దానాలా



చిన్నకోడూరు, అక్టోబర్ 16, (మనం న్యూస్): గత ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను మరిచి రాబోయే ఎన్నికలకు కొత్త వాగ్దానాలను ప్రకటించడం హాస్యాస్పదమని రెడ్డి జాగృతి యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు యాల్ల లింగా రెడ్డి అన్నారు. రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని ఐదేళ్లు గడిచినా బిఆర్ఎస్ ఆ మాటను నిలబెట్టుకోలేకపోయిందని విమర్శించారు. ఉపాధ్యాయ అర్హతల పరీక్షలో ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు జనరల్ కేటగిరీతో సమానంగా మార్కులను కేటాయించడంతో వేలాది మంది నష్టపోయారన్నారు. పోలీస్ నియామక పరీక్షల్లో కూడా ప్రిలిమ్స్‌లో అర్హత మార్కులు తగ్గించకపోవడంతో చాలా మంది యువత మెయిన్స్ పరీక్షలు రాయలేకపోయారన్నారు. మేనిఫెస్టోలో అగ్రవర్ణాలకు సంబంధించి కార్పొరేషన్ అంశం లేకపోవడం శోచనీయమన్నారు. వివిధ పార్టీలలో ఉన్న ఎంపిలు, ఎమ్మెల్యేలు ఇతరత్రా లీడర్లు రెడ్డి కార్పొరేషన్‌పై మాట్లాడకపోవడం సిగ్గుచేటన్నారు.

## రైతులను మోసం చేసిన బిఆర్ఎస్



చిన్నకోడూరు, అక్టోబర్ 16, (మనం న్యూస్): దేశానికి బువ్వ పెట్టే రైతులను బిఆర్ఎస్ పార్టీ మోసం చేసిందని బీజేవైయం మండల నాయకులు ఏనుగుల సాయికిరణ్ విమర్శించారు. రైతులందరికీ రుణమాఫీ చేస్తామని నమ్మించి రైతుల ఉసురు పోసుకుందన్నారు. పూర్తి స్థాయిలో రుణమాఫీ కాకపోవడంతో అన్నదాతలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేని బిఆర్ఎస్ నాయకులు ఓట్లు ఎలా అడుగుతారని, గ్రామాలలో తిరిగి ఓట్లు అడిగే నైతిక హక్కు గులాబీ పార్టీ నాయకులకు లేదన్నారు. రాష్ట్రంలో ఉద్యోగాలు లేక నిరుద్యోగులు ఇబ్బందులు పడుతున్నారని, నోటిఫికేషన్‌ల పేరుతో కాలయాపన చేసి నిరుద్యోగులను సైతం రాష్ట్ర ప్రభుత్వం మోసం చేసిందన్నారు. నోటిఫికేషన్‌లు తప్ప ఉద్యోగాలు ఇచ్చిన దాఖలాలు ఎక్కడా లేవని, రాబోయే ఎన్నికల్లో రైతులు, నిరుద్యోగులు, మహిళలు యావత్ ప్రజానీకం బిఆర్ఎస్ పార్టీకి బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో అనిల్, నాగరాజు ఉన్నారు.

## బ్రహ్మచారిణి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు



మిరుదొడ్డి, అక్టోబర్ 16, (మనం న్యూస్) : అక్బర్‌పేట భూంపల్లి మండల పరిధిలోని మోతె గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని అమ్మవారు బ్రహ్మచారిణి అవతారంతో సోమవారం రెండవ రోజు భక్తులకు దర్శనమిచ్చింది. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో గల శ్రీ సరస్వతి మాత దుర్గాభవాని మాతగా పూజలందుకోవడం జరుగుతుందన్నారు. బాసర సరస్వతి వలె మోతె గ్రామంలో అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి ఉదయం, సాయంకాలం వేళలో జరిగే పూజా కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నర్సింహారెడ్డి, బాల్‌రెడ్డి, మోతె గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రీడల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరచాలి

- జోనల్ మీట్-9లో జిల్లా అడిషనల్ కలెక్టర్ గరిమా అగ్రవాల్



మిరుదొడ్డి, అక్టోబర్ 16, (మనం న్యూస్): విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ అన్నారు. సోమవారం జోనల్‌మీట్ 9లో భాగంగా మిరుదొడ్డి మండల పరిధిలోని అల్వాల సాంఘిక గురుకుల పాఠశాలలో నిర్వహించిన ముగింపు సమావేశానికి ఆమె హాజరయ్యారు.ఈ సందర్భంగా హాజరైన 1020 మంది విద్యార్థుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన జట్లకు బహుమతులను అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే విద్యార్థులు క్రమశిక్షణ అలవర్చుకోవాలన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల సంయుక్త కార్యదర్శి అనంతలక్ష్మి, ఆర్సిఓ నిర్మల, ఆయా పాఠశాలల ప్రిన్సిపల్‌లు ధనలక్ష్మి, సుజాత, వేదాంతచారి, కల్పన, లక్ష్మాంజలి, ప్రియదర్శిని, ఉషా కిరణ్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రంలో గులాబీ జెండా ఎగరడం ఖాయం

- ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌ను 50వేల మెజార్టీతో గెలిపించాలి
- అర్వపల్లి యోగానంద లక్ష్మీనర్సింహస్వామి దేవాస్థనంలో
- ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి, ఎమ్మెల్యే
- తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధి తన లక్ష్యం
- ఎన్నికల ప్రచార రథాలను ప్రారంభించిన మంత్రి, ఎమ్మెల్యే





జాజిరెడ్డిగూడెం, అక్టోబర్ 16, (మనం న్యూస్): రాష్ట్రంలో మూడోవ సారి గులాబీ జెండా ఎగరడం ఖాయమని రాష్ట విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, తుంగుర్తి ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిశోర్‌కుమార్



అన్నారు. తుంగతుర్తి నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థిగా మూడవసారి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా బీఫామ్ అందుకున్న రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, తుంగతుర్తి శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిశోర్‌కుమార్‌లు అర్వపల్లిలోని శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా తుంగతుర్తి నియోజకవర్గ టీఆర్ఎస్ పార్టీ శ్రేణులు అర్వపల్లికి పెద్ద ఎత్తున తరలివచ్చి మంత్రి, ఎమ్మెల్యేలకు ఘన స్వాగతం పలికారు. జాజిరెడ్డిగూడెం జడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్ ఆధ్వర్యంలో భారీ గజమాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గంలో హత్యలు దాడులు ప్రతి దాడులతో దద్దరిల్లిదని నియోజకవర్గ వ్యాప్తంగారక్తపు మరకలు కనిపించేవని కానీ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ అనంతరం ముఖ్యమంత్రి కేసీఆర్ సారధ్యంలో తుంగతుర్తి నియోజకవర్గం అన్ని రంగాలల్లో వేల కోట్ల రూపాయల అభివృద్ధి నిధులతో ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ ఆధ్వర్యంలో అభివృద్ధి జరిగిందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన మేనిఫోస్టులో రైతుబంధు, సౌభాగ్యలక్ష్మి, రూ. 400 గ్యాస్ సిలిండర్ లాంటి అనేక సంక్షేమ పథకాలను ప్రకటించారని వీటన్నిటిని రానున్న ఎన్నికల్లో గెలుపొంది అధికారంలోకి రాగానే అమలు చేయనున్నట్లు తెలిపారు. తుంగతుర్తి నియోజకర్గంలో రానున్న ఎన్నికల అనంతరం పారిశ్రామిక అభివృద్ధి చేస్తాం యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. నాడు రక్తం పారిన నెలల్లో నేడు పారుతున్న గోదావరి జలాలు పారుతున్నాయన్నారు. దేవాలయంలో మంత్రి ఎమ్మెల్యే బీఫాములను దేవుని పాదాల వద్ద ఉంచి పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, జిల్లా పరిషత్ ఛైర్మన్ గుజ్జ దీపికాయుగేందర్‌రావు, అయిల్ ఫెడరేషన్ ఛైర్మన్ కంచార్ల రామకృష్ణారెడ్డి, ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్, జడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, మొరిశెట్టి ఉపేందర్, దేవాలయ ఛైర్మన్ చిల్లంచర్ల విద్యాసాగర్, సర్పంచ్ బైరబోయిన సునిత రామలింగయ్య, ఎంపీటీసీ కనుకు పద్మశ్రీనివాస్, వివిధ గ్రామాల ఎంపీపీలు, జడ్పీటీసీలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఒక్కటి తక్కువైంది

- రెండు రెడీ.... మిగిలింది ఒక్కటే
- దుబ్బాకలో తగ్గేదేలే
- పందానికి సై అంటున్న పార్టీలు
- వజ్రాయుధంతో సిద్ధంగా ఉన్న ఓటర్లు

దుబ్బాక/దుబ్బాక టౌన్, అక్టోబర్ 16, (మనం న్యూస్): ఒక్కటి తక్కువైంది... అవును...! దుబ్బాక నియోజకవర్గ అసెంబ్లీ ఎన్నికల బరిలో దిగేందుకు ఒకే ఒక్క పార్టీ తక్కువైంది. ప్రధాన పార్టీలుగా ఉన్న బీజేపి, బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలలో బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం దుబ్బాక అసెంబ్లీ అభ్యర్థిగా మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డిని ఖరారు చేసింది. అయితే భారతీయ జనతా పార్టీ ఇంత వరకు అభ్యర్థుల జాబితాను ప్రకటించకపోయినప్పటికీ ఇప్పటికే దుబ్బాక సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న మాధవనేని రఘునందన్‌రావుకే దుబ్బాక సీటు కేటాయిస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇదిలా ఉండగా ఇక మిగిలిన కాంగ్రెస్ పార్టీలో ముగ్గురు ఆశావహులు దుబ్బాక నుండి కాంగ్రెస్ తరుపున బరిలో నిలిచేందుకు సిద్ధంగా ఉండడంతో దుబ్బాక కాంగ్రెస్ సీటు ఎవరికి కేటాయిస్తారోనని ఇప్పుడు ప్రస్తుతం దుబ్బాక నియోజకవర్గ వ్యాప్తంగా అందరి మదిలో మెదులుతున్న ప్రశ్న. ఎంతో కాలంగా కాంగ్రెస్ పార్టీలో ఉంటూ అధిష్టానం పిలుపు మేరకు ప్రతి కార్యక్రమాన్ని చురుకుగా నిర్వహించుకుంటూ వచ్చిన చెరుకు శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర, జాతీయ స్థాయి నేతలతో ఉన్న అనుబంధంతోపాటు టిపిసిసి సభ్యులుగా ఉన్న పన్యాల శ్రవణ్‌కుమార్‌రెడ్డి, మరో వైపు కొంత కాలం క్రితమే కాంగ్రెస్ పార్టీలో చేరి బిసి బహుజన ఆడబిడ్డగా నియోజకవర్గంలో చొచ్చుకుపోయిన కత్తి కార్తీకలు కాంగ్రెస్ పార్టీ తరుపున దుబ్బాక బరిలో నిలిచేందుకు తమకు తోచిన విధంగా పార్టీ అధిష్టానంతోపాటు ముఖ్య నాయకులతో పావులు కదుపుతున్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా ఒకప్పుడు టీఆర్ఎస్‌కు కంచుకోటగా ఉన్న దుబ్బాక నియోజకవర్గాన్ని తిరిగి చేజిక్కించుకునేందుకు బిఆర్ఎస్ పార్టీ, అనివార్య కారణాల వల్ల జరిగిన మధ్యంతర ఎన్నికల ద్వారా అధికారంలోకి వచ్చిన బీజేపి మరోసారి దుబ్బాకపై పాగా వేసేందుకు ప్రయత్నాలు చేస్తుండగా, ఎలాగైనా సరే లేటుగా వచ్చినా లేటెస్ట్‌గా వస్తామంటూ బిఆర్ఎస్, బీజేపిలను ఓడించి హస్తగతం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గంలో తగ్గేదేలే. అన్నట్టుగా తమ కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. ఇప్పటికే బిఆర్ఎస్, బిజేపి పార్టీల అభ్యర్థులు ఖరారు కావడంతో దుబ్బాక బిఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి నియోజకవర్గంలోని ఆయా మండలాల్లో వివిధ పార్టీల నుండి బిఆర్ఎస్‌లోకి చేరికలు జరిపి పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా, కార్యకర్తల్లో పార్టీ గెలుపుపై ఆశలు నింపే ప్రయత్నాలు చేస్తుండగా సిట్టింగ్ ఎమ్మెల్యే బీజేపి అభ్యర్థి రఘునందన్‌రావు ఏకంగా ప్రచార రథాన్నే సిద్ధం చేసుకొని నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి రోజు ఏదో ఒక మండలం నుండి భారీగా బీజేపిలోకి వలసలు పెరిగేలా ప్రణాళికలు సిద్ధం చేస్తూ నిత్యం పార్టీ కండువాలు కప్పుతూ బీజేపి పార్టీని దుబ్బాక నియోజకవర్గంలో బిఆర్ఎస్‌కు చాపకింద నీరులా మారుస్తూ బిజీ బిజీగా గడుపుతున్నారు. ఈవిధంగా బీజేపి, బిఆర్ఎస్ పార్టీలు రెండూ ఎన్నికలకు రెడిగా ఉన్నప్పటికీ అభ్యర్థి ఖరారు కాకపోవడంతో కాంగ్రెస్ పార్టీ మాత్రం కాసింత వెనుకబడిందనే చెప్పుకోవచ్చు. మొన్నటి వరకు చెరుకు శ్రీనివాస్‌రెడ్డి, పన్యాల శ్రవణ్‌కుమార్‌రెడ్డి, కత్తి కార్తీక గౌడ్‌లు ఎవరికి వారుగా ప్రజల్లోకి వెళ్లినప్పటికీ ఇటీవలి కాలంలో ముగ్గురిలో ఎవరు కూడా ప్రజాక్షేత్రంలో కనిస్తుండకపోయినప్పటికీ ఎవరికి వారుగా అంతర్గతంగా తమతమ వర్గాలతో ప్రజల్లో చొచ్చుకుపోయే ప్రయత్న చేస్తూనే ఉన్నట్లు సమాచారం. కాగా కాంగ్రెస్ దుబ్బాక అధిష్టానం సీటు ఎవరికి కేటాయిస్తుందేమోననే ప్రశ్న పార్టీ టికెట్ ఆశిస్తున్న ఆశావహులను సైతం నిత్యం నిద్రపట్టకుండా చేస్తుందనే చెప్పుకోవచ్చు.

### పందానికి సై....

రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండగా, దుబ్బాక నియోజకవర్గంలో మాత్రం కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపి పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యేగా ఉండడంతో ఈసారి పోరుకు ఇరు పార్టీలు సై అంటున్నాయి. ఉప ఎన్నికల అనంతరం దుబ్బాక నియోజకవర్గంలో జరిగిన ఏ అభివృద్ధి కార్యక్రమమైనా ముందుగా ఉలిక్కిపడి అటెన్షన్‌తో ఉండేది పోలీస్ శాఖ. మరి ఆ రేంజ్‌లో అటు బిఆర్ఎస్ కార్యకర్తలు, ఇటు బీజేపి కార్యకర్తలు ఒకరిని మించి ఒకరు నినాదాలు చేసుకుంటూ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న సంఘటనలు ఎన్నో ఉండగా కొన్నిసార్లు పరిస్థితులు ఒకరినొకరు కొట్టుకునే స్థాయికి కూడా వెళ్లగా ఇరు పార్టీల ముఖ్య నాయకులు వారించడంతో పాటు పోలీసుల ఊరడింపుతో బిఆర్ఎస్, బీజేపి కార్యకర్తలు సద్దుమనిగిన సందర్భాలెన్నో ఉన్నాయి. అయితే ఇప్పుడు నేరుగా సాధారణ ఎన్నికల్లో సమరానికి దుంకుతున్న పందెంకోళ్ల వలె మీరెంత అంటే మీరెంత అన్నట్టుగా బరిలో నిలుస్తున్నారు. ఇది వరకే ఎంపి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే రఘునందన్‌రావులు నియోజకవర్గంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్యంగా ఎమ్మెల్యే రఘునందన్‌రావు యువతకు డ్రైవింగ్ లైసెన్స్‌లు ఉచితంగా అందించే ప్రక్రియకు శ్రీకారం చుట్టడంతో రెండు మూడు రోజుల వ్యవధిలోనే ఎంపి ప్రభాకర్‌రెడ్డి సైతం డ్రైవింగ్ లైసెన్స్‌లు ఉచితంగా అందించడంతోపాటు హెల్మెట్‌లను కూడా అందిస్తామంటూ ఒక అడుగు ముందుకేసి యువతను ఆకట్టుకునే ప్రయత్నం చేశారు. కాగా ఇరు పార్టీలకు వేల సంఖ్యలో డ్రైవింగ్ లైసెన్స్‌ల కోసం నియోజకవర్గ వ్యాప్తంగా దరఖాస్తులు రాగా ఎవరికి కేటాయించిన సమయాల్లో వారు వారి వారి అభ్యర్థులకు లెర్నింగ్ లైసెన్స్‌ల జారీ ప్రక్రియను దాదాపుగా పూర్తి చేశారనే చెప్పుకోవచ్చు. అంతేకాకుండా నియోజకవర్గ వ్యాప్తంగా పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఎంపి ప్రభాకర్‌రెడ్డి స్వయంగా పాల్గొనడం, మరికొన్ని అభివృద్ధి కార్యక్రమాల్లో ఎమ్మెల్యే స్వయంగా పాల్గొనడంతో ఇద్దరు కలిసి చేపట్టిన అభివృద్ధి పనులు కొన్ని మాత్రమే అని చెప్పుకోవచ్చు. కానీ సందర్భమేదైనా ఒకరిపై ఒకరు ప్రత్యారోపణలు, దూషణలు చేసుకుంటూ మేమంటే మేము అభివృద్ధి చేశామంటూ ప్రజల్లోకి చొచ్చుకువెళ్లే ప్రయత్నం విపరీతంగానే చేశారని చెప్పుకోవచ్చు. అంతేకాకుండా వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు స్వయంగా మంత్రి హరీష్‌రావు సైతం హాజరై దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధికి తాను అండగా ఉంటానని అటు కార్యకర్తలకు, ఇటు ప్రజలకు భరోసానిచ్చే ప్రయత్నం చేశారు. అయితే ఎమ్మెల్యే రఘునందన్‌రావు మాత్రం బిఆర్ఎస్ పార్టీతోపాటు మంత్రి హరీష్‌రావును పత్రికాముఖంగా ఎన్నోసార్లు ప్రశ్నిస్తూ తనదైన మార్కును చూపించే ప్రయత్నమూ చేశారు.

### వజ్రాయుధంతో సిద్ధంగా ఉన్న ఓటర్లు

దుబ్బాక నియోజకవర్గ ఓటర్ల తీర్పు ఇతర నియోజకవర్గాల ప్రజలకు అంతుచిక్కని అంశంగా ప్రతి ఎన్నికల్లోనూ నిలుస్తుందనే చెప్పుకోవచ్చు. ఎందుకంటే దుబ్బాక నియోజకవర్గ ప్రజలు ఏ వ్యక్తికీ వరుసగా రెండుసార్లకంటే అధికంగా గెలిపించి అధికారాన్ని ఇచ్చిన దాఖలాలు చాలా తక్కువనే చెప్పుకోవచ్చు. ప్రతి ఎన్నికకు దుబ్బాక నియోజకవర్గ ఓటరు నాడి ఏవిధంగా ఉంటుందనే విషయంపై ఎన్నో పార్టీలు, ఎన్నో కంపెనీలు వివిధ సర్వేలు చేసినప్పటికీ అక్కడక్కడా ఒకటి రెండు కంపెనీలు చేసిన సర్వేలు మాత్రమే ఓటరు నాడిని గెలిపించిన పార్టీకి చేరువగా తీసుకువస్తాయి తప్పితే అది కూడా ఖచ్చితమైన ఫలితాన్ని ఇవ్వలేవు. రాష్ట్ర వ్యాప్తంగా రాజకీయంగా తలపండిన ఎంతో మంది రాజకీయ విశ్లేషకులు ఏయే ప్రాంతాల్లో ఏ పార్టీ గెలుస్తుందనే అంశంపై ఊహించి చెప్పగలరేమో కానీ దుబ్బాక ఓటరు నాడి మాత్రం రాజకీయ విశ్లేషలకులకు సైతం ఎప్పటికీ ఊహకందని అంశమే. ఎన్నికల ఫలితాల్లో చివరి రౌండ్ వరకు ఏ పార్టీకి అధికారం కట్టబెడుతారో కూడా ఊహించలేము. మరి ఈసారి ఓటరునాడి ఏవిధంగా ఉంటుందో తెలియాలంటే ముందుగా కాంగ్రెస్ పార్టీ తమ అభ్యర్థిని ప్రకటిస్తే ముచ్చటగా మూడు పార్టీలు ప్రచారం సాగిస్తే ఎవరిని గెలిపించాలో దుబ్బాక ఓటరు తమ చేతిలో ఉన్న వజ్రాయుధంతో అచ్చుగుద్ది అధికారం అప్పజెప్పే వరకు వేచి చూడాల్సిందే.

## పోలింగ్ బూత్‌లను పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్



మిరుదొడ్డి, అక్టోబర్ 16, (మనం న్యూస్): నవంబర్ 30న జరిగే శాసన సభ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ అన్నారు. సోమవారం మిరుదొడ్డి మండలంలోని పోలింగ్ బూత్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓటు నేది వజ్రాయుధంలాంటిదని, కావున ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. ఆమె వెంట ఎంపిడిఓ రాజిరెడ్డి, ఎంఆర్ఓ గోవర్ధన్, పంచాయతీ కార్యదర్శి ఫయిూమ్‌తోపాటు తదితరులు ఉన్నారు.

## బిఆర్ఎస్‌లో కరువైన సముచిత స్థానం

- ఎమ్మెల్యే సమక్షంలో బీజేపిలో చేరిన శేరి బిక్షపతి



మిరుదొడ్డి, అక్టోబర్ 16, (మనం న్యూస్): అక్బర్‌పేట భూంపల్లి మండల పరిధిలోని రుద్రారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు శేరి బిక్షపతి తమ పార్టీలో తనకు సముచిత స్థానం కల్పించడం లేదంటూ దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు సమక్షంలో సోమవారం రోజున బీజేపి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధి ఎమ్మెల్యే రఘునందన్‌రావుతోనే సాధ్యమవుతుందనే ఉద్దేశంతో తాను బీజేపిలో చేరడం జరుగుతుందన్నారు. జరగబోయే ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యే రఘునందన్‌రావును గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపి జిల్లా నాయకులు మల్లన్నగారి బిక్షపతి, రుద్రారం గ్రామ బీజేపి నాయకులు ఉన్నారు.

## బిఆర్ఎస్ హయాంలోనే తెలంగాణ అభివృద్ధి

- దుబ్బాక బిఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి



మిరుదొడ్డి, అక్టోబర్ 16, (మనం న్యూస్): జరగబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి తనను గెలిపించాలని మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం మిరుదొడ్డి మండల పరిధిలోని అల్వాల గ్రామంలో సుమారు పది మంది వివిధ పార్టీల నాయకులు కో ఆప్షన్ సభ్యులు హైమద్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎంపి ప్రభాకర్‌రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. గత ప్రభుత్వాల్లో జరగని అభివృద్ధి ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ రాష్ట్రం ఎంతగానో అభివృద్ధి చెందిందన్నారు. దుబ్బాక నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించాలంటే తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రతిపక్ష పార్టీల నాయకులు ప్రజలను మభ్యపెట్టేందుకు ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారని మండిపడ్డారు. కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీ చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు తెలియజేసి కారుగుర్తుకు ఓటేయాలని కోరారు. చేరిన వారిలో మామిడి ప్రసాద్, మామిడి బిక్షపతి, కర్ణాకర్, రాజు, రావణ్, నరేష్‌తోపాటు తదితరులు ఉన్నారు.

# మా పార్టీ బిఆర్ఎస్... మా లీడర్ హరీష్

చిన్నకోడూరు, అక్టోబర్ 16, (మనం న్యూస్): మా పార్టీ బిఆర్ఎస్, మా లీడర్ హరీష్‌రావు అని చిన్నకోడూరు రెడ్డి సంఘ సభ్యులు అన్నారు. రాబోయే ఎన్నికలలో గంపగుత్తగా రెడ్డి సంఘ సభ్యుల ఓట్లన్నీ బిఆర్ఎస్ అభ్యర్థి హరీష్‌రావుకే వేస్తామని ఏకగ్రీవ తీర్మాణం చేశారు. తీర్మాన పత్రాన్ని సిద్దిపేట క్యాంప్ ఆఫీస్‌లో మంత్రి హరీష్‌రావుకు అందజేశారు. ఈ సందర్భంగా రెడ్డి జనసేవ సంఘ సభ్యులు మాట్లాడుతూ అభివృద్ధి చేసే నాయకుడి వెంటే మేముంటామని, వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో లక్ష 50 వేల మెజార్టీ ఓట్లలో తాము కూడా భాగస్వాములవుతామన్నారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ రైతుల కోసం పాటుపడే నాయకుడు సీఎం కేసీఆర్ అని, రైతుబంధు ప్రతి సంవత్సరం పెంచుతూ మొత్తంగా రూ. 16 వేలకు రైతుబంధు సహాయాన్ని అందిస్తామన్నారు.



అగ్రవర్ణ పేద పిల్లల కోసం గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేస్తామన్నారు. అనంతరం మండల కేంద్రానికి చెందిన బీజేపి నాయకులు గూడ మహేందర్‌రెడ్డి, గూడ మాధవరెడ్డి, మణికాంత్‌రెడ్డిలతో సహా 50 మంది బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోకు ఆకర్షితులై గులాబీ కండువా కప్పుకున్నారు.



### శంకరాయకుంటలో...

మండల పరిధి ఓబులాపూర్ మధిర గ్రామం శంకరాయకుంటకు చెందిన గ్రామస్తులు రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మా ఓట్లన్నీ హరీష్‌రావుకే అంటూ ఏకగ్రీవ తీర్మానం చేసి తీర్మాన పత్రాన్ని ఎంపిపి మాణిక్యరెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు కాముని శ్రీనివాస్‌లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఛైర్మన్ కనకరాజు, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు ఉమేష్‌చంద్ర, నాయకులు మల్లేశం తదితరులు ఉన్నారు..

# కార్మిక వ్యతిరేక ప్రభుత్వాలను ఓడించాలి

- సిఐటియు రాష్ట్ర కార్యదర్శి బి మధు





వెంకటాపురం నుగూరు, అక్టోబర్ 16, మనం న్యూస్ : నిత్యం కార్మిక సమస్యలపై నిర్లక్ష్యంగా వ్యవహారిస్తున్న ప్రభుత్వంపై మరో పోరాటానికి కార్మికులు సిద్ధం కావాలని, రానున్న ఎన్నికల్లో ప్రజా వ్యతిరేక పాలనను ఓడించాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి బి మధు పిలుపునిచ్చారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో సిఐటియు మండల జనరల్ బాడీ సమావేశం కట్ల నర్సింహా చారి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అధితిగా మధు హాజరై మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో కార్మికులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని, ఈ సమస్యల పరిష్కారానికి పాలక ప్రభుత్వాలు ఏ మాత్రం చొరవ చూపకపోగా, సమస్యల పరిష్కారానికి సమ్మెలోకి వెళ్తే సమ్మె చేసే కార్మికులతో, యూనియన్లతో చర్చలు జరిపే ప్రసక్తే లేదని అడ్డగోలుగా రాష్ట్ర ప్రభుత్వ మంత్రులు మాట్లాడుతున్నారని అన్నారు. అటువంటి బిఆర్ఎస్ ప్రభుత్వ మెడలు వంచి ఈ కాలంలో జరిగిన అంగన్వాడీ, ఆశా, గ్రామ పంచాయతీ, ఐకేపీ, విఓఎ, గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె లలో మంత్రులు స్వయంగా సిఐటియు నాయకులతో చర్చలు జరిపారని, కొన్ని ఒప్పందాలు అయ్యాయని తెలిపారు. ఆ హామీలను తుంగలో తొక్కి మళ్ళీ సమ్మె కాలపు వేతనాలు ఇస్తామని చెప్పి ఇవ్వలేదని అన్నారు. అప్రజాస్వామిక పద్దతుల్లో వ్యవహరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వాన్ని రాబోయే ఎన్నికల్లో చిత్తు చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. కార్మిక చట్టాల్లో అనేక మార్పులు తెచ్చి, నాలుగు లేబర్ కోడ్ లను కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిందని, ఈ లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా స్వతంత్రం గాను, ఇతర కార్మిక సంఘాల తోను అనేక పోరాటాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్మిక రంగాలలో పని చేస్తున్న కార్మికుల్లో అత్యధిక మంది మహిళా కార్మికులే ఉన్నారని అన్నారు. ఈ మహిళా కార్మికులకు చట్టబద్దంగా అమలు కావాల్సిన చట్టాలు అమలు కావడం లేదని అన్నారు. రోజు రోజుకు పని భారాన్ని పెంచుతూ, పని గంటలను ప్రభుత్వాలు పెంచుతూ శ్రమ దోపిడీకి గురవుతున్నారని అన్నారు. రాబోయే రోజుల్లో ఈ సమస్యలపై ఎన్నికల్లో ఓట్లు అడగడానికి వచ్చే పార్టీలను, అభ్యర్థులను నిలదీసి, కార్మికుల సమస్యలపై వైఖరేమిటి చెప్పాలని డిమాండ్ చేయాలని అన్నారు. ఈ సభలో సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు కె బ్రహ్మాచారి, సిఐటియు జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్, జిల్లా కమిటీ సభ్యులు ప్రేమకుమారి, సుధాకర్, ఉషా, విజయలక్ష్మి, రంజిత్, జనగాం శ్రీను, మండల నాయకులు వెంకట రమణ, సుశాంతల, భిక్షపతి, సడాలు, సారిబాబు తదితరులు పాల్గొన్నారు.

## బి-ఫామ్ తీసుకున్న ఎమ్మెల్యే చల్లా



వరంగల్, అక్టోబర్ 16, మనం ప్రతినిధి : పరకాల నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థిగా పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ని ప్రకటించిన బిఆర్ఎస్ పార్టీ అధినేత సిఎం కేసీఆర్ సోమవారం హైదరాబాద్‌లో బి-ఫామ్ అందచేశారు. కేసీఆర్ చేతులమీదుగా బి-ఫామ్ అందుకున్న అనంతరం చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకంతో మూడోసారి పరకాల నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థిగా ప్రకటించి బి-ఫామ్ అందచేసిన సిఎం కేసీఆర్‌కి, సహకరించిన పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కి హదయపూర్వక కతజ్ఞతలు తెలిపారు. పరకాల నియోజకవర్గంలో బిఆర్ఎస్.పార్టీకి ప్రజలందరూ బ్రహ్మారథం పట్టేందుకు సిద్దంగా ఉన్నారని తెలిపారు.

## టీయుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా కార్యవర్గ సభ్యుడిగా రాసమల్ల రాజు



రఘునాథపల్లి, అక్టోబర్ 16, మనం న్యూస్ : తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టియుడబ్ల్యూజే- ఐజేయు) జనగామ జిల్లా కార్యవర్గ సభ్యులుగా రఘునాథపల్లి మండల ఆంధ్రప్రభ రిపోర్టర్ రాసమల్ల రాజు నియమితులయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఐజేయు ఆధ్వర్యంలో జర్నలిస్టుల హక్కుల సాధన కొరకు జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కొరకు కషి చేస్తానని అన్నారు. కేంద్ర, రాష్ట్ర, జిల్లా కమిటీల పిలుపు మేరకు స్పందించి జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కార్యక్రమాలు విజయవంతం చేస్తానని అన్నారు. తనవంతుగా యూనియన్ పటిష్టతకు కషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా తన నియామకానికి సంహరించిన యూనియన్ రాష్ట్ర, ఐజేయు జిల్లా అధ్యక్షుడు ఇర్రి మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి సురిగెల బిక్షపతి, కోశాధికారి ఓరుగంటి సంతోష్ కుమార్, రఘునాథపల్లి మండల జర్నలిస్టులకు కతజ్ఞతలు తెలిపారు.

# స్టేషన్ ఘన్‌పూర్‌లో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తాం

- కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర



స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 16, మనం న్యూస్ : అనునిత్యం పేద ప్రజల కష్ట సుఖాలలో పాల్గొంటు నియోజకవర్గానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటూ గ్రామ గ్రామాన కార్యకర్తలను కాపాడుకుంటూ బిఆర్ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కార్యకర్తల అండతో బిఆర్ఎస్ ఓడించి కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేస్తామని కాంగ్రెస్ పార్టీ స్టేషన్ ఘన్పూర్ అభ్యర్థి సింగపురం ఇందిర తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం స్టేషన్ ఘన్‌పూర్ టికెట్‌ను సింగపురం ఇందిర కు అందించిన తర్వాత విలేకరులతో ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలో పార్టీ ప్రతిష్టంగా ఉన్నదని ఎటువంటి గ్రూపు తగాదాలు లేవని తప్పకుండా ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలు ఓట్లు వేయడానికి సిద్ధంగా ఉన్నారని కాంగ్రెస్ పార్టీ గతంలో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ఈ రాష్ట్ర ప్రజల మన్ననలు పొందినదని తెలంగాణ రాష్ట్రాన్ని అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీకి, సోనియా గాంధీకి దక్కినదని 10 సంవత్సరాలు చంద్రశేఖర రావు కుటుంబాన్ని ఏలుకుంటూ అనేకమంది అమరవీరుల కుటుంబాలలో కన్నీటిని నింపాడని ఈసారి తప్పకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని ప్రజల కష్టాలు తీరుతాయని అనుకున్న వాగ్దానాలను నెరవేరుస్తుందని ఆమె అన్నారు. బిఆర్ఎస్ అని చెప్పుకుంటున్న నాయకులకు, భారతీయ జనతా పార్టీ నాయకులకు నియోజకవర్గ ప్రజలు ఈసారి తప్పకుండా తగిన బుద్ధి చెబుతారని కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపిస్తారని ఆమె అన్నారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉన్నదని సోనియా, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ తప్పకుండా ఈ రాష్ట్రంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొని ప్రజలకు వివరిస్తారని వారు తెలిపారు. నియోజకవర్గ ప్రజలు నన్ను ఆశీర్వదించి అసెంబ్లీకి పంపాలని తప్పకుండా మీలో ఒక మహిళ, ఆడబిడ్డగా ఉంటానని తప్పకుండా మీ అందరి కష్టసుఖాలలో పాలుపంచుకొని అభివద్ధిలో నియోజకవర్గాన్ని ముందు భాగాన నిలుపుతానని ఆమె అన్నారు

## అన్నపూర్ణ దేవి అలంకరణలో అమ్మవారు



చెన్నారావుపేట, అక్టోబర్ 16, మనం న్యూస్ : అన్నపూర్ణ దేవి అలంకరణలో దుర్గాదేవి అమ్మవారు దర్శనమిచ్చారు. చెన్నారావుపేట మండల కేంద్రంలోని శ్రీ సిద్దేశ్వర ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన దుర్గాదేవి అమ్మవారిని ఆలయ అర్చకులు బిక్షమాశాస్త్రి, సాయి శాస్త్రి అన్నపూర్ణ దేవి అలంకరణలో ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన కీమా నాయక్



చెన్నారావుపేట, అక్టోబర్ 16, మనం న్యూస్ : చెన్నారావుపేట మండలంలోని బోడా మాణిక్యం తండా 3వ వార్డు సభ్యుడు చింతావత్ రాంధన్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు కీమా నాయక్ ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరాడు. కాంగ్రెస్‌లో చేరిన కీమా నాయక్‌కి కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కీమా నాయక్ మాట్లాడుతూ కేసీఆర్ రాష్ట్రాన్ని దోచుకుంటు అప్పుల పాలు చేశాడని ఆయన ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని ఆయన అన్నారు. కేసీఆర్ ప్రకటించిన మేనిఫెస్టోలో కొత్త ధనం ఏమి లేదని అవన్నీ అమలుకు నోచుకోనివని అన్నారు. ఎన్నికల్లో ఓడిపోతామనే భయం అధికార ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డికి పట్టుకుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు భూక్య మోహన్ నాయక్, బూత్ కన్వీనర్ వెంకట్ నాయక్, బాస్కర్, భూక్య పూలు నాయక్, వాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో భారీ చేరికలు

- పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన దొంతి
- రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే



చెన్నారావుపేట, అక్టోబర్ 16, మనం న్యూస్ : చెన్నారావుపేట మండలం అక్కల్ చెడ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీ మాజీ శాసనసభ్యుడు దొంతి మాధవరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. పార్టీ కండువా కప్పి పార్టీలోకి స్వాగతించిన దొంతి. అనంతరం ఆయన మాట్లాడుతూ నవంబర్ 30 న జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో విజయం సాధిస్తుందని దానికి కారణం బిఆర్ఎస్ పార్టీ చేసినటువంటి వంచన ప్రజలను మోసగించిన విధానమేనని ఎన్నికల ముందు హామీల్లో ఏ ఒక్కటి నెరవేర్చకపోవడంతో ప్రజలు ఇక బిఆర్ఎస్ పార్టీని నమ్మే ఆలోచనలు లేరని కాంగ్రెస్ పార్టీ గెలుపు నల్లేరుపై నడకే అన్నారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం ఉంటుందని ఇకముందు పార్టీలో భారీ చేరికలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో తక్కల్లపల్లి రవీందర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు తాళ్లపెల్లి నర్సయ్య, నన్నే బోయిన రమేష్, లక్క రాజు, రుపిక శ్రావణ్, వీరభద్రయ్య, కుండే రవి, చెవ్వ సంపత్, జైపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చేసిన అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

- మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి





నర్మెట్ట, అక్టోబర్ 16, మనం న్యూస్ : గతంలో చేసిన అభివద్ధి పనులను చూసి ఆశీర్వదించండి అని మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని కేఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో మండల ముఖ్య కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం గ్రామ శాఖ అధ్యక్షుడు కనిపోయిన రామకష్ణ అధ్యక్షతన సమావేశం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు పళ్ళ రాజేశ్వర్ రెడ్డి స్థానికేతరుడు నేను స్థానికున్ని ప్రజల ప్రజల మనోభావాలను గెలిచిన వ్యక్తిని అన్నారు. 2014 ముందు కేసీఆర్ యొక్క ఆస్తి ఒక లక్ష రూపాయలు మాత్రమే ముఖ్యమంత్రి అయిన తర్వాత లక్షల కోట్లు సంపాదించుకున్నాడని అన్నాడు. తెలంగాణ ప్రాంత భూములను కబ్జాలు చేసి కోట్ల రూపాయలు సంపాదించుకొని కుటుంబ పాలన చేస్తున్నారని విమర్శించాడు. 2014 ముందు ఎక్సైజ్ ఆదాయం 9 కోట్లు ఉండగా 2023 లో 45 వేల కోట్ల ఆదాయం సమకూర్చుండని అన్నాడు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని అన్నారు. నీళ్ల నిధులు నియామకాలు నీళ్ల నిధులు నియామకాలు ఇస్తామని పలికిన సీఎం ఎలాంటివి కూడా ఇంతవరకు ఇవ్వలేదన్నారు. నర్మెట లోని గిరిజన ఆశ్రమ పాఠశాలను ఇంటర్మీడియట్ డిగ్రీ వరకు అప్డేట్ చేస్తానని కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అన్నారు. అదేవిధంగా నర్మెటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డిగ్రీ కళాశాలగా చేస్తామని అన్నారు. కాంగ్రెస్ గెలిచి అనంతరం ప్రతి ఒక్కరికి నాలుగు వేల రూపాయలు పెన్షన్ అందజేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం అయామ్‌లోనే గ్రామాలు అభివద్ధి చెందాయని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శిలు గంగం నరసింహారెడ్డి, భూక్య జయరాం, మాజీ జెడ్పిటిసి గారి మోహన్ రెడ్డి, కొమురవెల్లి మాజీ చైర్మన్ గొల్లపల్లి కుమారస్వామి, నాయకులు పరిధిలో యాదయ్య, బండి అశోక్, బాల్ సింగ్, పరశురాములు, రవీందర్ రెడ్డి, వల్లభ శ్రీనివాస్, ప్రజ్ఞాపురం శ్రీధర్, గొట్టే వెంకటయ్య, ఆయా గ్రామాల అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో ఆయా పార్టీల కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.

## బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా బి-ఫామ్ తీసుకున్న ఆరూరి



వర్ధన్నపేట, అక్టోబర్ 16, మనం న్యూస్ : వర్ధన్నపేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా బిఆర్ఎస్ అధినేత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు చేతుల మీదుగా బి-ఫామ్‌ను సోమవారం శాసనసభ్యులు అరూరి రమేష్ అందుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరూరి రమేష్ మాట్లాడుతూ నాపై విశ్వాసం ఉంచి మళ్ళీ ఐదు సంవత్సరముల శాసనసభ్యునిగా కొనసాగుటకు అవకాశం ఇచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కి, రాష్ట్రమంత్రి వర్కింగ్ కమిటీ చైర్మన్ తారక రామారావుకి కతజ్ఞతలు తెలిపారు.

## ప్రజాస్వామ్యంలో విలువైనది ఓటు హక్కు మాత్రమే




చిల్పూర్, అక్టోబర్ 16, మనం న్యూస్: ప్రజాస్వామ్యంలో విలువైనది ఓటు హక్కు మాత్రమేనని, అలాంటి ఓటు హక్కును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్, జిల్లా పౌర సమారశాఖ అధికారుల ఆదేశానుసారంగా వేలేరు మండలంలోని మద్దెల గూడెంలో గ్రామపంచాయతీ కార్యాలయావరణంలో సోమవారం ఓటు హక్కు అవగాహన సదస్సును నిర్వహించారు. అవగాహన కార్యక్రమంలో భాగంగా ఓటు హక్కుపై ప్రజలను చైతన్యం పరిచే విధంగా పాటలు, ఆటలు, మాటలతో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ సాంస్కృతి సారధి కళాకారులు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో విలువైనది ఓటు హక్కు మాత్రమేనని అలాంటి ఓటును ప్రతి ఒక్కరు సభ్యులు చేసుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో వినమల్ల సాంబయ్య, గడిపే బాలయ్య, తిప్పర్తి శ్రీనివాసులు, భావనలపల్లి చిరంజీవి, ముక్కెర సంపత్ కుమార్, ఎడవల్లి విజయ, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి




నర్సంపేట, అక్టోబర్ 16, మనం న్యూస్ : నర్సంపేట నియోజకవర్గ నూతన బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే నియోజవర్గంలోని అన్ని గ్రామాల్లో అభివద్ధి చేయడం జరిగింది మరొకసారి నిజాయితీగా పని చేసిన నాకు అవకాశం ఇవ్వండి నాస్వంత ఆర్థిక ప్రయోజనాల కోసం ఏమి ఆశించకుండా పనులు చేశాను నర్సంపేట నియోజకవర్గ ప్రజలు రేవూరిని రెండు సార్లు గెలిపించినా ఆత్మగౌరవాన్ని తాకట్టు పెడుతున్నారు ప్రతిసారీ రెండు పార్టీల నాయకులు ఒక్కటవుతున్నారు చీకటి కలయికలు కలుస్తున్నారు. పార్టీలు వేరైనా వారి ఇద్దరు నాయకులు ఒక్కటే. నేను గత ఎన్నికల్లో గెలిచిన 2014 ఎన్నికల్లో ఓడినా కూడ నిత్యం ప్రజల్లోనే ఉన్నాను. వారు కేవలం ఎన్నికల సమయంలోనే వస్తున్మారు కరోనా కాలంలో కూడా ఏ ఒక్క నాయకుడు కూడా నియోజకవర్గానికి రాలేదు. బీజేపీ, కాంగ్రెస్ నాయకులు వాళ్ల కార్యకర్తలు చనిపోయినా కూడ రాని వారు ఇవ్వాళ వచ్చి మాటలు మాట్లాడుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడ లేని పథకాలు నియోజకవర్గానికి తీసుకురావడం జరిగింది. నియోజవర్గంలో ఇప్పుడు జరుగుతున్న అభివద్ధి కొనసాగాలి అంటే నాకు మళ్లీ ఒకసారి అవకాశం ఇవ్వండి రాజకీయలకు అతీతంగా పాలన చేశాను. రాజకీయ కక్షలు కూడ జరగకుండా చూశాము. కేసిఆర్ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అన్ని నెరవేర్చినాము. నియోజకవర్గంలో 450 ఎకరాల భూమిని దళితులకు పెంచిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానికే దక్కుతుంది. కేసీఆర్ అందరికీ ఆమోదయోగ్యమైన మేనిఫెస్టో రూపొందించారు. రానున్న రోజుల్లో నర్సంపేట నియోజకవర్గంకు ప్రత్యేక మేనిఫెస్టో ప్రవేశపెడతామన్నారు.

## దుర్గామాత ఆలయంలో అన్నదాన కార్యక్రమాలు

- దాతలను మర్చిపోలేరు... విగ్రహ కమిటీ సభ్యులు

స్టేషన్ ఘన్పూర్, అక్టోబర్ 16, మనం న్యూస్ : స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ కేంద్రంలో దుర్గామాత నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మండపం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాల్ని స్థానిక పాలకుర్తి రజిత శ్రీనివాస్, పాలకుర్తి సునీత కష్ణమూర్తి సోమవారం భక్తులకు అందజేశారు. అదేవిధంగా అమ్మవారికి చీరల దాత గన్ను సునీత శ్రీనివాస్, అయిత సరిత ప్రభాకర్ అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు గడ్డం కష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి గన్ను ఉమాశంకర్, కోశాధికారి గన్ను కార్తీక్ మాట్లాడుతూ అమ్మవారి వద్ద నవరాత్రుల సందర్భంగా ప్రతిరోజు అన్న ప్రసన్న కార్యక్రమాలు ఉంటాయని ప్రతి సంవత్సరం జరిగే ఈ కార్యక్రమానికి గ్రామములో పలువురు ప్రతిరోజు వచ్చి అన్న ప్రసన్న కార్యక్రమంలో పాల్గొంటారని నాలుగు సంవత్సరాలుగా ఈ కార్యక్రమాన్ని నడిపిస్తున్నామని తెలిపారు. నవరాత్రి ఉత్సవాల కార్యక్రమం అయిపోయిన తర్వాత కార్యక్రమాలు ముగుస్తాయని పెద్ద ఎత్తున ఘనపూర్, శివునిపల్లి పట్టణ ప్రజలే కాకుండా వివిధ గ్రామాల నుండి ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారిని దర్శించుకుంటారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు సురేందర్, బంగ్లా శ్రీనివాస్, తరుణ్, వంశీ, రంజిత్, ప్రముఖ వ్యాపారస్తులు తిరుమల పాలు శ్రీనివాస్ లతోపాటు పలువురు భక్తులు పాల్గొన్నారు.

# డాక్టర్ బత్తుల వెంకటయ్యను పరామర్శించిన రాజస్థాన్ ప్రొఫెసర్ గోవర్ధన్



వరంగల్ టౌన్, అక్టోబర్ 16, మనం న్యూస్ : నగరంలోని శివనగర్ కు చెందిన ఆర్ఎంపి డాక్టర్ బత్తుల వెంకటయ్య ను నేషనల్ ఆయుర్వేద యూనివర్సిటీ ప్రొఫెసర్ రాజస్థాన్ లోని జైపూర్ ఆయుర్వేదకళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ డాక్టర్ కనుకుంట్ల గోవర్ధన్ సోమవారం పరామర్శించారు. ఆర్ఎంపి డాక్టర్ బత్తుల వెంకటయ్య గత కొద్దిరోజుల నుండి నిమోనియా వ్యాధితో బాధపడుతూ సంరక్ష సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు గతంలో వెంకటయ్య వరంగల్ ఆయుర్వేద ఆసుపత్రిలో ఫార్మసిస్ట్ గా విధులు నిర్వహించి రిటైర్డ్ అయ్యారు. బత్తుల వెంకటయ్య చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న డాక్టర్ కనుకుంట్ల గోవర్ధన్ ఆసుపత్రి చేరుకొని ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని సంరక్ష ఆసుపత్రి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ పోలా నటరాజ్, ఇతర డాక్టర్లతో మాట్లాడి వెంకటయ్య ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. డాక్టర్ గోవర్ధన్ వరంగల్ నగరంలోని గోవిందరాజుల గుట్ట ప్రాంతానికి చెందిన వాస్తవ్యులు. ఆర్ఎంపి వెంకటయ్యను పరామర్శించిన వారిలో డాక్టర్ పోల నటరాజ్, డాక్టర్ తిరుపతిరెడ్డి తదితరులు ఉన్నారు.

## భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే నరేందర్



వరంగల్ టౌన్, అక్టోబర్ 16, మనం న్యూస్ : వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ బి-ఫాం అందుకున్న సందర్భంగా సోమవారం భద్రకాళి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే వెంట పలువురుబిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

## నరేందర్ గెలుపుకై కదిలిన గులాబీ దండు

- నరేందర్ కు మద్దతుగా భారీ బైక్ ర్యాలీ
- భారీగా తలివచ్చిన ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు



వరంగల్, అక్టోబర్ 16, మనం ప్రతినిధి : ఓరుగల్లు తూర్పున నరేందర్ గెలుపుని కాంక్షిస్తూ టిఆర్ఎస్ శ్రేణులు ప్రజలు ముఖ్య నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి బి-ఫామ్ అందుకున్న సందర్భంగా ఎమ్మెల్యే నరేందర్‌కు భద్రకాళి దేవాలయం వద్ద ఘనస్వాగతం పలికి పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. జయె నరేందర్, కారు గుర్తుకే మన ఓటు అంటూ నాయకులు, బిఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు పెద్ద ఎత్తున నినాదాలు ఇస్తూ భద్రకాళి నుండి మొదలైన ర్యాలీ ఎంజియం, పోచంమైదాన్, కాశిబుగ్గ, కలెక్టరేట్ మీదుగా జోరుగా బైక్ ర్యాలీ కొన సాగింది. గులాబీ దళపతి కేసీఆర్ ఆశీర్వాదంతో బి-ఫామ్ అందుకుని ఓరుగల్లు తూర్పు ప్రజల ఆశీర్వాదం పొందుతూ ప్రజలతో మమేకంగా కారుపై నుండి ప్రజలకు అభివాదం చేస్తూ ఎమ్మెల్యే నరేందర్ ర్యాలీలో ముందుకు కదిలారు.

## బోధన్ బిఆర్ఎస్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ

- కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న బోధన్ చైర్‌పర్సన్ పద్మా శరత్ రెడ్డి దంపతులు



బోధన్, అక్టోబర్ 16, (మనం న్యూస్): బోధన్‌లో బిఆర్ఎస్ పార్టీకి గట్టి ఎదురు దెబ్బ తగిలింది. బోధన్ చైర్ పర్సన్ పద్మశరత్ రెడ్డి 10 మంది కౌన్సిలర్లు,కొంతమంది సర్పంచులతో కలిసి సోమవారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చేతుల మీదుగా కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు.గత పక్షం రోజులుగా జోరందుకున్న అనేక ఊహాగానాలకు తెరదించుతూ చైర్పర్సన్ దంపతులు కౌన్సిలర్లు, సర్పంచ్‌లతో కలిసి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. బిఆర్ఎస్ పార్టీ కోసం అహర్నిశలు కష్టపడ్డామని, చివరికి తమ ఉనికే ప్రశ్నార్థకంగా మారిందని పార్టీ కోసం తాము పడిన కష్టానికి దక్కిన ఫలితం ఛీత్కారాలు, అవమానాలేనని చైర్పర్సన్ దంపతులు చేరిక అనంతరం మీడియాతో తమ అభిప్రాయం వెళ్లబుచ్చారు. ఇక బిఆర్ఎస్ పార్టీలో ఇమడలేమని నిర్ణయానికి వచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్న వారిలో కౌన్సిలర్లు శరత్ రెడ్డి, మీర్ నజీర్ అలీ, అబ్దుల్లా, పిట్ల సత్యనారాయణ, శ్రీకాంత్ గౌడ్, ఇమ్రాన్, జావీద్, రవిచంద్ర సర్పంచ్ లు, అనుచరులు ఉన్నారు.

## బిఆర్ఎస్‌లో 250 కుటుంబాలు చేరిక



తొర్రూరు, అక్టోబర్ 16, (మనం న్యూస్): పాలకుర్తి నియోజకవర్గం తొర్రూరు మండలం వెలికట్టే గ్రామనికి చెందిన బిఆర్ఎస్ నాయకులు సుమారు 250 మంది పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి ఝాన్సీ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హమ్యా నాయక్, మండల అధ్యక్షులు సంతోష్ కుమార్, కార్యనిర్వాహన అధ్యక్షులు మేకల కుమార్, సీనియర్ నాయకులు నిరంజన్ రెడ్డి, సీనియర్ నాయకులు వెంగళరావు, ఖీఖీ సెల్ మండల అధ్యక్షులు జటోతు రవి నాయక్ మహిళా కాంగ్రెస్ శాఖ బ్లాక్ అధ్యక్షులు ఉష, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు ప్రశాంతి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఎంపీటీసీ గా పోటీ చేసిన అభ్యర్థి మలోతు సునీత రాజేందర్ ,వార్డు సభ్యులు భాస్కర్ రాజు, పబ్బుల రాము,దికొండ సరిత,వెంకట సాయిలు, కుమార్, సంజివ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో బీజేపీదే అధికారం

- కేసీఆర్ కుటుంబ పాలనకు చరమగీతం పాడాలి
- కేంద్ర ఐటీ శాఖ సహాయమంత్రి రాజీవ్ చంద్రశేఖర్

హుజూర్‌నగర్, అక్టోబర్ 16, (మనం న్యూస్): తెలంగాణరాష్ట్రంలో బీజేపీ దే అధికారమని సీఎం కేసీఆర్ కుటుంబ పాలనకు చరమగీతం పాడాలని కేంద్ర స్కిల్ డెవలప్‌మెంట్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఐటీ శాఖ సహాయ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ అన్నారు. పట్టణంలోని జీవీపీ ఫంక్షన్ హాల్‌లో సోమవారం నిర్వహించిన బీజేపీ నియోజకవర్గ స్థాయి బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్రా ఇంచార్జ్‌ల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల కుటుంబ పాలనకు చరమగీతం పాడాలని సీఎం కేసీఆర్ ప్రకటించిన ఎన్నిక మానిఫ్యాస్ట్ మోసపురిత హామీలతో కూడి ఉందన్నారు. రైతులను, దళితులను, మహిళలను, నిరుద్యోగులను మోసం చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించాలన్నారు. తెలంగాణ ఉద్యమం వదులుకుని రాష్ట్రం సాధించుకునే వరకు బీజేపీ పాత్ర ఎంతో ఉందన్నారు. నవంబర్ 30న జరగనున్న ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల విజయానికి పార్టీ కార్యకర్తలు శాయశక్తుల పనిచేసి విజయం చేకుర్చాలన్నారు.ఈ కార్యక్రమంలో సూర్యపేట జిల్లా బీజేపీ అధ్యక్షులు బొబ్బా భాగ్యరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వర్‌రావు, రాష్ట్ర అధికార ప్రతినిధి పోరెడ్డి కిషోర్‌రెడ్డి, రాష్ట్ర ఎగ్జిక్యూటీవ్ మెంబర్ గట్టు శ్రీకాంత్‌రెడ్డి, బాల వెంకటేశ్వర్లు, మధుకర్, యశ్వంత్, పత్తిపాటి విజయ్, వేముల శేఖర్‌రెడ్డి, జిల్లా, మండల పార్టీ శక్తి కేంద్ర ఇంచార్జులు, బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.



## పుష్ప సినిమా తరహాలో గంజాయి రవాణాకు పాల్పడుతున్న ముఠా అరెస్ట్

- భారీ మొత్తంలో గంజాయి స్వాదీనం

వరంగల్, అక్టోబర్ 16, (మనం న్యూస్): అంధ్రప్రదేశ్ నుండి మహారాష్ట్రకు గంజాయి అక్రమ రవాణా పాల్పడుతున్న ఐదుగురు సభ్యుల ముఠాలోని ఇద్దరిని టాస్క్ ఫోర్స్ ఎల్కతుర్తి పోలీసులు సంయుక్తంగా కలిసి అరెస్ట్ చేశారు. అరెస్ట్ చేసిన ముఠా సభ్యుల నుండి పోలీసులు 75 లక్షల విలువగల మూడు వందల కిలోల గంజాయిని పోలీసులు స్వాదినం చేసుకున్నారు. పోలీసులు అరెస్ట్ చేసిన వారిలో కోలి రాజా వర్మ తండ్రి జగదీష్, వయస్సు 23 సంవత్సరాలు, నివాసము పూన్, కార్గావ్ జిల్లా, మధ్యప్రదేశ్ రాష్ట్రం, పార్టిల్ నామ్‌దేవ్ తండ్రి సాయబ్రావ్, వయస్సు 51 సంవత్సరాలు, కులం దేవ్రే, నివాసము అకుల్‌దేడ, జల్‌గావ్ జిల్లా మహారాష్ట్రకు చెందిన వారు కాగా రాహుల్ సబులే, శుభం గోతీరామ్ సబులే, శేషుమార్ ప్రస్తుతం పరారిలో వున్నారు. ఈ అరెస్ట్ కు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా వివరాలను వెల్లడిస్తూ గంజాయిలో అక్రమ రవాణాకు పాల్పడుతున్న ముఠా సులభంగా డబ్బు సంపాదించాలనే ఆలోచనతో ప్రస్తుతం పరారిలో వున్న నిందితుల సూచనల మేరకు పోలీసులకు గంజాయితో పట్టుబడిన నిందితులు ఇద్దరు ఆంధ్ర-ఒడిశా సరిహద్దు ప్రాంతంలో మూడు వందల కిలోల గంజాయిని కొనుగోలు చేసి దానిని రెండు కిలోల ప్యాకెట్ల రూపం తయారు చేసి పోలీసులకు చిక్కకుండా గంజాయిని రవాణా చేసేందుకు గంజాయి ప్యాకెట్లను గంజాయి రవాణా కు వినియోగిస్తున్న డిసిఎం వ్యాన్ పై ఏర్పాటు చేసిన షెడ్‌పై ఎవరికీ అనుమానం రాకుండా గంజాయి ప్యాకెట్ల ను ఇంటి పై కప్పు మీద పెంకులు అమర్చినట్లుగా గంజాయి ప్యాకెట్లను అమర్చి వాటి మీద తాడిపత్రితో మూసి వేసి నిందితులు గంజాయిని మహారాష్ట్రకు తరలిస్తున్న క్రమంలో టాస్క్ ఫోర్స్ పోలీసులకు సమాచారం రావడంతో అప్రమత్తమైన పోలీసులు సోమవారం ఉదయం తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పెంచికలపేట వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ వద్ద టాస్క్ ఫోర్స్, స్థానిక ఎల్కతుర్తి పోలీసులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో గంజాయి రవాణా చేస్తున్న సదరు డిసిఎం వ్యాన్ పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీలో వ్యాన్ రిజిస్ట్రేషన్ పత్రాల్లోని వాహనం తయారీ నంబర్ కు వాహనం ఇంజన్ పై వున్న నంబర్‌కు తేడా గుర్తించిన పోలీసులు డిసిఎం వాహనము ను క్షుణ్ణంగా తనిఖీ చేయగా పోలీసులను సైతం ఆశ్చర్యానికి గురిచేస్తూ నిందితులు గంజాయి ప్యాకెట్లను వ్యాన్ షెడ్ పైన రహస్యంగా అమర్చడం గమనించిన పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకోని విచారించగా నిందితులు గంజాయి రవాణాకు పాల్పడుతున్నట్లుగా అంగీకరించారు. గంజాయి స్మగ్లర్ల ను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన టాస్క్ ఫోర్స్ ఏసిపి మధుసూదన్, కాజీపేట ఏసిపి పి. డేవిడ్ రాజ్, టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ పెండ్యాలా దేవేందర్, ఎల్కతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ సంజీవ్, ఎల్కతుర్తి ఎస్ఐ రాజ్ కుమార్, టాస్క్ ఫోర్స్ ఎస్ఐ శరత్ కుమార్, ఏఏఓ సల్మాన్ పాషా, టాస్క్ ఫోర్స్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ అశోక్, స్వర్ణలత, కానిస్టేబుళ్ళు సత్యనారాయణ, దయసాగర్, కిరణ్, కరుణాకర్, సాంబరాజు, గౌతం, సతీష్ కుమార్, నాగరాజు, శ్రావణ కుమార్ ఎల్కతుర్తి పోలీస్ స్టేషన్ సిబ్బందిని కమిషనర్ ఆఫ్ పోలీస్ వరంగల్ అభినందించారు.





## ప్రజల దీవెన, కార్యకర్తల సహకారంతో మూడవసారి అధికారంలోకి వస్తాం

- కెసిఆర్ హ్యాట్రిక్ ముఖ్యమంత్రి అవడం ఖాయం
- శాసన సభాపతి పోచారం శ్రీనివాసరెడ్డి

కామారెడ్డి, అక్టోబర్ 16 (మనం న్యూస్): ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాలకు అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళ లాంటివని శాసన సభాపతి పోచారం శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం బాన్సువాడ లోని ఆయన నివాసంలో జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ ఘన విజయం సాధించి కెసిఆర్ హ్యాట్రిక్ సిఎం అవడం ఖాయమన్నారు. సమాజంలో 85 శాతం ఉన్న పేదలకు సంక్షేమ పథకాలు అవసరం ఉన్నాయని, సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశంలో నెంబర్ వన్‌లో ఉందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ గత ఎన్నికల మేనిఫెస్టోను వంద శాతం అమలు చేసారని తెలిపారు. ప్రస్తుత పథకాలు అమలు చేస్తూనే నూతన ప్రభుత్వంలో కొత్త పథకాలు ప్రారంభిస్తామన్నారు. ప్రజలకు కనీస అవసరాలు కల్పించడం ప్రభుత్వాల బాధ్యత అని, అభివృద్ధితో పాటుగా పేదల సంక్షేమం ముఖ్యమన్నారు.తెలంగాణ రాష్ట్రం వచ్చాక దుర్భిక్షం పోయి సుభిక్షం అయిందన్నారు. తెలంగాణ రాకముందు తెలుగుదేశం,కాంగ్రెస్ పార్టీల ప్రభుత్వాల హయాంలో సంక్షేమ రంగానికి చాలీచాలని నిధులుకేటాయించరని, కేసీఆర్ పరిపాలనలో తెలంగాణ రాష్ట్ర సంపదను పెంచి ఆ సంపదను ప్రజలకు పంచడం జరుగుతుందన్నారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం సంక్షేమ రంగంలో దేశంలో నెంబర్ వన్ అయిందన్నారు. చెప్పిందే చేయడం కేసీఆర్ కు అలవాటని, 2018 మేనిఫెస్టోలో చెప్పిన అంశాలను వంద శాతం అమలు చేశారని గుర్తుచేశారు. కరోనా వంటి మహమ్మారి కాలంలో ప్రపంచం అంతా అల్లకల్లోలం అయినా మన తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలు ఆగలేదన్నారు. సమర్థవంతమైన నాయకత్వం ఉంటే ఇలాంటి విజయవంతమైన ఫలితాలే వస్తాయని శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు అలివికానీ హామీలను ఇస్తున్నారని, ప్రజలు వారి మాయలో పడకుండా జాగ్రత్తగా ఆలోచించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలు అధికారంలో ఉన్న రాష్ట్రాలలో ఇలాంటి సంక్షేమ పథకాలు ఎందుకు అమలు చేయడం లేదని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కల అని, బిజెపిని అసలు పోటీలోకే తీసుకోవడం లేదని వ్యాఖ్యానించారు. కెసిఆర్ ప్రకటించిన మెనిఫెస్టోతో అన్ని వర్గాల ప్రజలకు సముచిత న్యాయం జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్, బిజెపి లకు మెజారిటీ స్థానాల్లో అభ్యర్థులు లేరని, డిపాజిట్లు కూడా రావన్నారు. ఈ సమావేశంలో రైతుబంధు జిల్లా అధ్యక్షుడు డి.అంజిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, వైస్ చైర్మన్ జుబేర్, పిఎసిఎస్ చైర్మన్ ఎర్వల కృష్ణారెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు గోపాల్ రెడ్డి, గురు వినయ్, విఠల్ రెడ్డి, జిన్నా రఘు,నరసింహా చారి తదితరులు పాల్గొన్నారు.



## వికలాంగుల పోస్టల్ బ్యాలెట్ రాష్ట్రస్థాయి అవగాహన సదస్సు



పరకాల, అక్టోబర్ 16, మనం న్యూస్ : రాష్ట్ర రాజధాని హైదరాబాద్ బేగంపేటలోని టూరిజం ప్లాజాలో జరిగిన తెలంగాణ సార్వత్రిక ఎన్నికలు-వికలాంగుల పోస్టల్ బ్యాలెట్ రాష్ట్రస్థాయి అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సదస్సుకు హన్మకొండ జిల్లా పరకాల నియోజకవర్గం నుండి ఎన్‌పిఆర్‌డి ఇండియా హనుమకొండ జిల్లా అధ్యక్షులు సూదమల్ల ప్రశాంత్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, నియోజకవర్గ ఇన్చార్జ్ లాసాని నర్సింగరావు, ఆరు మండలాల ఎన్‌పిఆర్‌డి అధ్యక్షులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ లాసాని నర్సింగరావు సభకు అధ్యక్షత వహించి, మాట్లాడుతూ రాష్ట్రంలో ఈసారి పోస్టల్ ఓట్లు నమోదు కావడంతోపాటు అభ్యర్థుల గెలుపోటముల్లో ఇవి కీలకపాత్ర పోషించనున్నాయి. ఎన్నడూ లేని విధంగా ఈసారి దాదాపుగా 13 లక్షల మందిని పోస్టల్ బ్యాలెట్ ఓట్లకు గుర్తించారు. దివ్యాంగులు, 80 ఏళ్ల పైబడిన వారికి పోస్టల్ బ్యాలెట్ కు అవకాశం కల్పించడమే దీనికి ప్రధాన కారణం. రాష్ట్రంలో దివ్యాంగులు 5.06 లక్షల మంది. గతంలో కేవలం ఎన్నికల విధుల్లో ఉన్నవారికి సర్వీసు ఓటర్లకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం ఉండేది కానీ కరోనా నాటి నుంచి దివ్యాంగులు, 80 ఏళ్ల పైబడిన వారికి ఈ అవకాశం కల్పించారు. దీంతో పోస్టల్ ఓట్లు ఉపయోగించుకునే వారి సంఖ్య గణనీయంగా పెరిగింది. లక్షల్లో ఓట్లు ఉండడంతో అభ్యర్థుల గెలుపోటముల్లో పోస్టల్ బ్యాలెట్ ఓట్లు ముఖ్యపాత్ర పోషించే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ఈ రాష్ట్రస్థాయి సదస్సులో హనుమకొండ జిల్లా ఎన్‌పిఆర్‌డి యిండియా (దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక) పరకాల మండల అధ్యక్షులు బొల్లారం సంజీవ, నడికూడ మండల అధ్యక్షులు గూడ కొమురయ్య, ఆత్మకూరు మండల అధ్యక్షులు బిక్షపతి, దామెర మండల అధ్యక్షుడు నరసయ్య, గీసుకొండ అధ్యక్షులు సంగీత్ తదితరులు పాల్గొన్నారు.

## బాలాత్రిపురసుందరీ అలంకరణలో దుర్గమ్మ దర్శనం

ఎల్బీనగర్, అక్టోబర్ 16, (మనం న్యూస్): వనస్థలిపురం ప్రశాంత్ నగర్‌లో కనకదుర్గమ్మ దేవాలయం 15వ వార్షికోత్స వ, దసరా శరన్నవ రాత్రి ఉత్సవాలు, రెండవ రోజుకు చేరుకు న్నాయి. సోమవారం (రెండో రోజు) అమ్మవారు బాలాత్రిపుర సుందరీ అలంకారంలో భక్తులకు దర్శన మిస్తున్నారు. బాలాత్రి పురసుందరీ అలంకారంలో అమ్మవారిని దర్శించు కోవడం వల న ఆరోగ్యం, సకల మంత్రసిద్ధి, తేజస్సు, జ్ఞానం పొందుతా రు. ఈ కార్యక్రమంలో దేవాలయం చైర్మన్ సంరెడ్డి భుజంగా రెడ్డి, పిన్నిం టి పద్మారెడ్డి, రామ స్వామి కృష్ణా రెడ్డి, గం డెం శ్రీరామ చంద్ర మూర్తి, జనోద్ కుమార్ అగర్వాల్, ఉయ్యూరు నిర్మలా చౌదరి, కొండ వీ రేశలింగం, బూడిద యుగంధర్ రెడ్డి,విజయ అగర్వాల్, రగడ రాం మోహన్ రావు, బూడిద జగన్మోహన రెడ్డి, ఎదుల్ల భాస్కర్ రెడ్డి, కంది కొండకి రణ్ కుమార్, సిద్ధిపేట విమల, కన్నెకంటి వాణి, చాగంటి గౌరమ్మ, లగ్గాని సుధా గోపాల్ రెడ్డి, వల్లభనేని బాలాజీనాథ్, రాజశేఖర్ రెడ్డి, వెంకటే శ్వర్లు, కరుణాకర్ రెడ్డి, నర్సింహ రెడ్డి, సత్యానా రాయణ రెడ్డి, ఏడుదొర్ల శ్రీనివాస రెడ్డి, మునుకుంట్ల రాంరెడ్డి పాల్గొన్నారు.



## నేడు బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం



ఎల్బీనగర్, అక్టోబర్ 16, (మనం న్యూస్): ఆర్కే పురం డివి జన్ బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయ కుల, కార్యకర్తల విస్తృత స్వర్ణ కంచి నుంచి ర్యాలీ ఉంటుంది కావున మీ రందరూ స్వర్ణకంచి గ్రీన్ హిల్స్ కాల నీ కమాన్ దగ్గరికి 10 గంటలకు రా గలరని మనవి సమావేశం మంగళ వారం గ్రీన్ హిల్స్ కాలనీలోనీ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఉదయం 10 గంటలకు ఉం టుందని మహేశ్వరం నియోజకవర్గం బిఆర్ఎస్ ప్రధాన కార్య దర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ తెలిపారు. ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి,మహేశ్వరం నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థినీ సబితా ఇంద్రా రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతున్నట్లు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో అనుచరించవలసిన వ్యూహాల పైన దిశా నిర్దేశం చేస్తారు అని తెలిపారు. స్వర్ణ కంచి షాపింగ్ మాల్ నుండి ర్యాలీగా పార్టీ కార్యాలయం వరకు ఉంటుందని తెలిపారు. నాయకులు కార్యకర్తలు, ఉద్యమకారులు, మహిళా మణులు హాజరుకావాలని కోరారు.

## సబిత ఇంద్రారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం

- మాజీ అధ్యక్షుడు శ్యామ్ గుప్తా



ఎల్బీనగర్, అక్టోబర్ 16, (మనం న్యూస్): విద్యాశాఖ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని సబితా ఇంద్రారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని ఆర్కే పురం డివిజన్ బిఆర్ఎస్ మాజీ యూత్ వింగ్ అధ్యక్షుడు శ్యాంసుందర్ గుప్తా అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ విడుదల చేసిన మేనిఫెస్టో సందర్భంగా ఎన్టీఆర్ నగర్ చౌరస్తాలో పెద్ద ఎత్తున కార్యకర్తలతో కలిసి బాణసంచ కాల్చి మిఠాయిలు పంచి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా శ్యాంసుందర్ గుప్తా మాట్లాడుతూ మేనిఫెస్టో అన్ని వర్గాల వారికి ఎంతో లబ్ధి చేకూర్చే విధంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా మైనార్టీ నాయకులు ఎస్ కే మహమూద్, సోమేశ్వర రావు, యుగేందర్ శర్మ,ఎం డి రహీం,సంతోష్, దీపక్, కపిల్, ఇస్మాయిల్, నయీం, నన్ను, యూసఫ్, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాదిగ రాజకీయ పోరాట సమితి

- ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులుగా జేరిపోతుల విల్సన్ మాదిగ



కాజీపేట, అక్టోబర్ 16, మనం న్యూస్: కాజిపేట్ మండలం అయోధ్యపురం గ్రామానికి చెందిన జేరిపోతుల విల్సన్ మాదిగను రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దళితరత్న బొక్కల వెంకటస్వామి మాదిగ సూచన మేరకు ఎమ్మార్పీఎస్ ఎంపిఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీల ముద్దుబిడ్డ ఎన్ రమేష్ కుమార్ మాదిగ ఆదేశం మేరకు హనుమకొండ జిల్లా అధ్యక్షులుగా నియామక పత్రం జారీ చేశారని నూతన అధ్యక్షుడిగా నియమితమైన విల్సన్ మాదిగ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఈ కీలకమైన జిల్లా బాధ్యతలు అప్పగించిన బిఎన్. రమేష్ కుమార్ మాదిగకి, జాతీయ రాష్ట్ర జిల్లా నాయకులకు అభివందనములు తెలుపుతూ ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ చట్టబద్దతే అంతిమ లక్ష్యంగా ముందుకు సాగుతానని, ప్రజలను చైతన్యవంతం చేస్తూ గ్రామస్థాయి నుండి మొదలుకొని జిల్లా స్థాయి వరకు కమిటీలను నిర్మాణం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రామంచ సారంగపాణి మాదిగ, రాష్ట్ర ఉపాధ్యక్షులు గద్దల కుమార్ మాదిగ, వరంగల్ జిల్లా అధ్యక్షులు గుర్రపు శ్యామ్, వరంగల్ జిల్లా మీడియా కన్వీనర్ దాసరపు సారన్న మాదిగ, హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మామునూరు భాస్కర్ మాదిగ, వరంగల్ జిల్లా అధికార ప్రతినిధి తక్కలపల్లి రాజు మాదిగ, జిల్లా ఉపాధ్యక్షులు జేరిపోతుల కరుణాకర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

6 మనం
Follow : @Manamnews
మంగళవారం | హైదరాబాద్
17 | 10 | 2023
www.manamnews.com
epaper.manamnews.com
నల్గొండ

# మంత్రి నియంతృత్వ పాలనకు చరమగీతం

- బహుజన బిడ్డలను ఓటు బ్యాంకే తప్ప రాజ్యాధికారం దక్కదు
- నియోజకవర్గంలో అభివృద్ధి సంక్షేమం పేరా వందల కోట్ల అవినీతి
- జగదీష్‌రెడ్డి తీరుపై సొంత పార్టీలోనే తిరుగబడుతున్నారు: వట్టె జానయ్య
- వేలాది మందితో భారీ ఊరేగింపు వట్టె జిందాబాద్ అంటు మిన్నంటిన నినాదలు
- పోలీసులు వ్యవహరించిన తీరుపై విరుచుకుపడ్డ జానయ్య సతీమణి రేణుక
- రాష్ట్రంలో నీలి విప్లవం రాబోతుంది : బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రవీణ్‌కూమార్





సూర్యాపేట అక్టోబర్ 16 మనం ప్రతినిధిః ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్య యాదవ్ గత 50 రోజులకు పైగా అజ్ఞాతం వీడి సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రానికి వేలాదిమంది బహుజన సమాజ్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల నడుమ.... బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కూమార్‌తో కలిసి స్థానిక ఎస్వీ కళాశాల నుండి పాత బస్టాండ్, పిఎస్ఆర్ సెంటర్, నల్లలాబావి, శంకర్ విలాస్ డప్పుదరువులు, కోలాటా నృత్యాలు, ఊరేగింపుగా విద్యానగర్‌లోని పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ప్రధాన కూడళ్లలో వట్టె జానయ్య మాట్లాడుతూ...... పేట నియోజకవర్గంలో మంత్రి జగదీష్‌రెడ్డి నియంతృత్వ పాలనను కొనసాగిస్తున్నారని, దీనికి చరమగీతం పాడే సమయం అసన్నమైందని, మంత్రికి బహుజన బిడ్డలను ఓటు బ్యాంకు రూపంలోనే తప్ప పదవుల విషయంలో మాత్రం చిన్న చూపు చూస్తున్నారని ఆవేదనవ్యక్తం చేశారు. గత 9 సంవత్సరాలనుండి జగదీష్‌రెడ్డి గెలుపుకోసం అహర్నిశలు కృషి చేశానని అన్నారు. ఎన్నో సార్లు మంత్రి వైఖరితో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, తాను మంత్రి దృష్టికి తీసుకువచ్చిన పెడచెవిన పెట్టాడని, సామాన్య ప్రజలు తమ గోడును చెప్పుకుందామంటే అవకాశమే లభించదని, ఎంతో మంది మంత్రి క్యాంపు కార్యాలయం నుండి బాధపడుతూ వెళ్లిన సందర్భాలు ఎన్నో ఉన్నాయని అన్నారు. ఇంత జరుగుతున్న మంత్రి తీరు మార్చుకోకుండా కొంతమందినే చూట్టు తిప్పుకోవడంతో సామాన్య ప్రజలు కార్యకర్తలు సొంత పార్టీలోనే చాలామంది ఉద్యమనాయకులు విమర్శిస్తున్నారు... ఇదేంతీరని ప్రశ్నిస్తే తనను ఇబ్బందులకు గురి చేశాడని, అప్పటి నుండే తనపై కక్ష సాధింపు చర్యలకు దిగి ఒక్క రోజులోనే 72 భూ కుంభకోణం కేసులను పెట్టించి పైశాచిక ఆనందాన్ని పొందాడని, గత 50 రోజులకు పైగా నా ప్రత్యర్థులతో ప్రాణహాని ఉందని అజ్ఞాతంలోకి వెళ్లానే తప్ప కేసులకు బయపడి కాదని తెలిపారు. నాపై హత్య ప్రయత్నం చేసిన వ్యక్తులను పక్కన పెట్టుకుని కేసులు నమోదు చేపిస్తున్నాడని, ఇదంతా సూర్యాపేట నియోజకవర్గ ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. తనను ఎవరిదైన భూమి కబ్జా చేసినట్లు నిరుపిస్తే దేనికైనా సిద్ధమని సవాలు విసిరారు. ఇప్పటికే గులాబి పార్టీలో అలజడి మొదలైందని, ఎ ఒక్క వర్గం కూడా గెలిపించుకునేందుకు సిద్ధంగా లేరన్నారు. ఎన్ని నిర్బంధాలకు గురి చేసిన నియోజకవర్గ బడుగుబలహీన వర్గాల ప్రజల కోసం నిరంతరం కొట్లాడుతానని పేర్కొన్నారు.

**బహుజన బిడ్డగా జానయ్య మీ ముందుకొచ్చాడు ఆశీర్వదించండిః ఆర్ఎస్ ప్రవీణ్**

సూర్యాపేట నియోజకవర్గంలో ఉన్న బడుగు బలహీన వర్గాల అభివృద్ధికొసం బిఎస్పీ పార్టీ నుండి వట్టె జానయ్య యాదవ్ బరిలోకి దిగుతున్నారని బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కూమార్ అన్నారు. రాష్ట్రంలో 52 శాతానికిపైగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బిసి మైనార్టీలను ఓట్లు వేయించుకుని పదవులతో అగ్రకులాలు అందలం ఎక్కుతున్నాయని, రాష్ట్రంలో బిఎస్పీ పార్టీతో నీలి విప్లవం రాబోతుందని, బహుజనులు రాజ్యాధికారం దక్కించుకుని తమ వర్గాలను అభివృద్ధి చేసుకునేందుకు నడుం బిగించిన సయమయం ఆసన్నమైందని తెలిపారు. పేట నియోజకవర్గంలో కోట్లరూపాయాల అభివృద్ధి జరిగిందని గొప్పలు చెప్పుకునే మంత్రి అభివృద్ధి పేరుతో వందల కోట్లను వెనేకేసుకుంది నిజంకాదా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఎక్కడాలేని విధంగా కేవలం సూర్యాపేట నియోజకవర్గంలో పెద్ద ఎత్తున సంక్షేమం అభివృద్ధి పేరా దోచుకుంటున్నారని ఆరోపించారు. ఇలాంటి ప్రభుత్వాన్ని నియంలా వ్యవహరించే మంత్రి జగదీష్‌రెడ్డిని ఇంటికి సాగనంపాలంటే బిఎస్పీ అభ్యర్థిగా బిసి బిడ్డ వట్టె జానయ్య యాదవ్‌ను గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైన ఉందని గుర్తు చేశారు.

**పోలీసులు వ్యవహరించిన తీరుపై ఆగ్రహించిన వట్టె రేణుక**

వట్టె జానయ్యపై అక్రమ కేసుల పర్వంలో సూర్యాపేట పోలీసులు వ్యవహరించిన తీరుపై 13 వ వార్డు కౌన్సిలర్, వట్టె జానయ్య సతిమణి వట్టె రేణుక విరుచుకుపడ్డారు. గత 50 రోజులుగా తనను, తన కుటుంబాన్ని పోలీసులు అధికారి పార్టీకి తొత్తులుగా మారి తీవ్ర నిర్బంధానికి గురి చేశారని ఆవేదనను వ్యక్తం చేశారు. తమ ప్రాంత పరిధిలోని కొందరు పోలీసు అధికారులు తన భర్తతో పాటే నిన్నుకూడా జైల్లో పెడతామని బెదిరింపులకు దిగిన విషయాన్ని గుర్తు చేశారు.

## సిఎం పాల్గొనే సభాస్థలిని పరిశీలించిన మంత్రి ఎమ్మెల్యే



తిరుమలగిరి అక్టోబర్ 16 మనం న్యూస్ః ఈ నెల 29న పట్టణంలో జరిగే సిఎం కేసిఆర్ బహిరంగ సభ స్థలిని సోమవారం మంత్రి గుంట్లకండ్ల జగదీష్‌రెడ్డి, స్థానిక శాసన సభ్యుడు గాదరి కిషోర్ కూమార్‌లు సభప్రాం గానాన్ని పరిశీలించారు. వారి వెంట పట్టణ అధ్యక్షుడు రఘునందన్‌రెడ్డి, శోభన్‌భాబు, తదితరులు పాల్గోన్నారు.

## దుర్గామాత విగ్రహం ఏర్పాటు



తిరుమలగిరి అక్టోబర్ 16 మనం న్యూస్ః దేవి నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా పట్టణంలోని తెలంగాణ చౌరస్తా సమీపంలో దుర్గామాత విగ్రహానికి బ్రహ్మనోత్తములచే ప్రత్యేక పూజలను ఆదివారం రాత్రి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు ఇమ్మడి సోమనర్సయ్య, పాలేపు చంద్రశేఖర్, ఆంజనేయులు, ఉపేందర్, ఈశ్వరయ్య, సత్తనారాయణ, సుధాకర్, నరేష్, దీన్‌దయాళ్, రామలు గౌడ్, వీరేష్, జమ్మిలాల్, తదితరలుపాల్గోనారు.

## శ్రీ గాయత్రిదేవి అలంకరణలో అమ్మవారు



హుజూర్‌నగర్, అక్టోబర్16, మనం న్యూస్ః దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని కనకదుర్గ దేవాలంయలో సోమవారం అమ్మవారిని శ్రీ గాయత్రి దేవిగా అలంకరించి అమ్మవారికి పంచామృతాలతో అభిషేకా లు, ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు పూజలు చేశారు. ప్రధాన అర్చకులు నరగిరి నాథుని రంగబట్టాచార్యలు ఆధ్వ ర్యంలో నిర్వహించిన పూజల్లో ఆలయ కమిటీ అధ్యక్షులు బాచిమంచి కొండయ్య, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

సరస్వతి దేవాలయంలో... పట్టణంలోని టీచర్స్ కాలనీలో వేంచేసి ఉన్న జ్ఞానసరస్వతి దేవాలయంలో అమ్మవారిని శ్రీ గాయత్రి దేవిగా అలంకరించి అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పొట్టుముత్తు సోమలక్ష్మీ దయనంద్, భక్తులు పాల్గొన్నారు.

## అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించాలి



సూర్యాపేట అక్టోబర్ 16 మనం ప్రతినిధిః అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విధులు నిర్వహిస్తు ప్రణాళికను రూపొందించుకుని రైతులకు సరైన మౌళిక వసతులను కల్పించాలని కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ సూచించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో వానకాలం వరి ధాన్యం సేకరణపై అధనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి, తహసిల్దార్‌లు, ఎంపిడిఓలు, ఎఓలు, ఎఈఓలు, మెప్మా, డిఆర్‌డి ఏ, సహాకార శాఖ అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... 2023-24 వానకాలం పండించిన ధాన్యం కొనుగోలు చేసేందుకు జిల్లా వ్యాప్తంగా మొత్తం 296 విక్రయకేంద్రాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఐకెపిలు 183, పిఎసిఎస్‌లు 113 ద్వారా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలో 4,15,559 మెట్రిక్ టన్నుల వరిధాన్యం రైతులు పండించినట్లు అంచన వేశారని, ఈ మొత్తం కొనుగోలు చేసేందుకు అధికారులు తగిన ఏర్పాట్లను సిద్ధం చేయాలన్నారు. నేటి నుండి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని, ప్రారంభోత్సవ కేంద్రాల వద్ద ఏలాంటి బ్యానర్లు, ఫోటోలు పెట్టకూడదని సూచించారు. పౌరసరఫరాల శాఖ, సహకార శాఖ, మార్కెటింగ్, తూనికలు కొలతలు, వ్యవసాయ శాఖ అధికారులతో వానకాలం వరి ధాన్యం కొనుగోళ్లపై సమర్ధవంగా విధులు నిర్వహించాలన్నారు. ధాన్యం కొనుగోలుకు 1,03,88,975 గన్ని బ్యాగులు అవసరం కాగా 61 లక్షల గన్ని బ్యాగులు సిద్ధంగా ఉన్నాయని, మిగిలిన 42 లక్షల గన్ని బ్యాగులు రావాల్సి ఉందని పేర్కొన్నారు. రైతులు తాము పండించిన పంటను తప్పకుండా నాణ్యత ప్రమాణాలను పాటించేవిధంగా వ్యవసాయ శాఖ అధికారులు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

## సహజ కాన్పులపై అవగాహన



తిరుమలగిరి అక్టోబర్ 16 మనం న్యూస్ః గర్భిణిస్త్రీలు సహజ కాన్పుల కోసం ప్రభుత్వ ఆసుపత్రులలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మల్లెల వందన మాట్లాడుతూ... ప్రతి రోజు గర్భిణి స్త్రీలు ఉదయం సాయంత్రం వేళ వ్యాయామం చేయాడం వల్ల సహజ కాన్పులు అవుతాయని క్రమం తప్పకుండా ఆసుపత్రులలో పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ బిచ్చు నాయక్, రామచంద్రు, స్వరూప, విజయ్, రమాదేవి, ఆశకార్యకర్తలు తదితరులు పాల్గోనారు.

## ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో దాడులు

- 800కేజీల బెల్లం పట్టివేత
- ఇద్దరు వ్యక్తులు అరెస్టు - ఆటో సీజ్



హుజూర్‌నగర్, అక్టోబర్ 16,మనం న్యూస్ః నియోజకవర్గ పరిధిలోని నేరేడుచర్ల పట్టణానికి చెందిన నాగమళ్ళ అనీల్, షేక్. మౌలానాలకు చెందిన ఆటోలో సారా బెల్లంను తండాలకు తరలిస్తుండగా సోమవారం ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి పట్టుకున్నారు. ఎక్సైజ్ అధికారులు సదరు వ్యక్తులను విచారణ చేయగా 35కాటన్ల బెల్లంను ఆటోలో తరలిస్తున్నామని సదరు వ్యక్తులు ఒప్పుకోగా వాటితో పాటు గోడాన్‌లో దాచిన 45కాటన్ల బెల్లంను స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసి ఆటోను సీజ్ చేసినట్లు తెలిపారు. ఈ దాడులలో ఎక్సైజ్ సీఐ నాగార్జున్‌రెడ్డి, ఎస్ఐలు వెంకన్న, జగన్‌మోహన్‌రెడ్డి, సిబ్బంది నాగరాజు, నాగయ్య, ప్రవీణ్‌రెడ్డి, రఫీ, నాగరాజు, ధనుంజయ్, నరేష్, నాగమణిలు ఉన్నారు.

## హుజూర్‌నగర్‌లో బీఆర్‌ఎస్‌కు భారీ షాక్



- మున్సిపల్ చైర్మన్ సహా పలువురు కౌన్సిలర్లు కాంగ్రెస్‌లో చేరిక
- నియోజకవర్గ వ్యాప్తంగా మరికొంతమంది ప్రజాప్రతినిధులు కాంగ్రెస్‌లో చేరేందుకు రంగం సిద్దం

హుజూర్‌నగర్, అక్టోబర్ 16, మనం న్యూస్ : హుజూర్‌నగర్ నియోజకవర్గంలో పలువురు బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు ముఖ్య నాయకులు బీఆర్ఎస్‌ను వీడి ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్నారు. సోమవారం హుజూర్‌నగర్ మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చనరవి, కౌన్సిలర్లు వీర్లపాటి గాయత్రిభాస్కర్, అమరబోయిన సతీష్, గుంజా భవాని, తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు యడ్ల విజ య్‌లు వారి అనుచరులతో కలిసి ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. గత కొన్ని నెలలుగా స్థానిక ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధమ వుతున్న తరుణంలో ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మాశెట్టి అనంతరాములు, పట్టణ రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ నాయకులు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తన్నీరు మల్లిఖార్జున్ లు మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చనరవి ఇంటికి వెళ్ళి సాధరంగా పార్టీలోకి ఆహ్వానించి పార్టీలో చేరిన వారందరికి కండువ కప్పారు. ఈ సందర్భంగా ఎంపీ ఉత్తమ్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.... నియోజకవర్గంలో అధికార పార్టీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అనుసరిస్తున్న నియంతృత్వ వైఖరి, అవినీతి అక్రమాలతో ప్రజలు విసిగిపోయారన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో గెలుస్తుందని అన్ని మండలాలలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు కాంగ్రెస్ లో చేరేందుకు సిద్దమవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు తన్నీరు మల్లిఖార్జున్, కౌన్సిలర్లు కోతి సంపత్‌రెడ్డి, కస్తాల శ్రావన్ కుమార్, వెలిదండ సరితవీరారెడ్డి, వేముల వరలక్ష్మి నాగరాజు, కారెంగుల విజయలక్ష్మి వెంకటేశ్వర్లు, బొల్లెద్దు ధనమ్మజైలు, డీసీసీబీ డైరెక్టర్ దొంగరి వెంకటేశ్వర్లు, ఈడ్పుగంటి సుబ్బారావు, ఆదెర్ల శ్రీనివాస్‌రెడ్డి, వేముల నాగరాజు, సులోచనశేఖర్, కోలపూడి యోహాన్, మేళ్ళచెర్వు ముక్కంటి, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పొలిశెట్టి లక్ష్మీనర్సింహరావు, గజ్జి ప్రభాకర్, గెల్లి అప్పారావు, కాంగ్రెస్ ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

**మేళ్ళచెర్వు/చింతలపాలెం....**

చింతలపాలెం మండలం శోభనాద్రిగూడెం సర్పంచ్ దేశినేని రామారావు హైమావతి, రామాపురం మాజీ సర్పంచ్ చింతమల్ల సైదులు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామ చేసి వారి అనుచరులతో కలిసి సోమవారం ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ముఖ్యనాయకులు నరాల కొండారెడ్డి, నందిరెడ్డి ఇంద్రారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, హుస్సేన్‌లు పాల్గొన్నారు.

## బాలికలు జండర్ అవగాహన



ఆత్మకూర్ ఎస్ అక్టోబర్ 16 మనం న్యూస్ః మండల కేంద్రంలో ఎంవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాలికల పట్ల సమాజ ం చూస్తున్న వివక్ష, అసమానతలు నిర్మూలించేందుకు సోమవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కో ఆర్డీనేటర్ భాస్కర్ మాట్లాడుతూ.... బాలికల పట్ల చిన్న చూపు చూస్తున్న సమాజం పట్ల ప్రభుత్వం మార్పులు తీసుకు రావాలని కోరారు. ఈ అవగాహనలో ఆ ఫౌండేషన్ ఇంచార్జ్ లలిత, సైదులు, అలివేలు, జయలలిత తదితరులు పాల్గోన్నారు.

## బిఆర్‌ఎస్ పార్టీలో చేరికలు



తిరుమలగిరి అక్టోబర్ 16 మనం న్యూస్ః మండల పరిధిలోని మాలిపురం గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యలయంలో సోమవారం స్థానిక శాసన సభ్యులు గాదరి కిషోర్‌కూమార్ ఆధ్వర్యంలో బిఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా గాదరి కిషోర్‌కూమార్ గులాబి కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. చేరినవారిలో మూల వెంకన్న, జెట్టి వెంకన్న, వెంకటేశ్వర్లు, వీరన్న, మధుసుధన్‌రెడ్డి, సోమయ్య, మల్లయ్య, చంద్రయ్యలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు రఘునందన్‌రెడ్డి, సురేందర్‌బాబు, డానియల్, పలువురు కౌన్సిలర్‌లు పాల్గోన్నారు.

## తెలంగాణ అభివృద్ధి చెందాలంటే బిజెపి రావాలి: కేంద్ర మంత్రి



సూర్యాపేట టౌన్ అక్టోబర్ 16 మనం న్యూస్ః తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే బిజెపి అధికారంలోకి రావాలని ఐటి, స్కిల్ డెవెలప్‌మెంట్, ఎలక్ట్రానిక్ శాఖ కేంద్ర మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన నియోజకవర్గ పోలింగ్ బూత్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, శక్తి కేంద్రాల ఇంచార్జులు, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్రావుతో కలిసి పాల్గోన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తెలంగాణలో ఎంతో మంది ఆత్మ బలిధానాలతో ఏర్పాటైన రాష్ట్రంలో నేటికి అభివృద్ధి శూన్యమని పేర్కొన్నారు. దేశంలో, రాష్ట్రంలో ఉన్న కుటుంబ పాలనను తరిమి కొట్టాలంటే బిజెపితోనే సాధ్యమన్నారు. ప్రతి గ్రామానికి కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధుల తోనే అభివృద్ధి పనులను చేపట్టిందని, రైతులకు సబ్సిడీ ఎరువులు అందిస్తున్నది ప్రధాని మోడి ప్రభుత్వమేనని, ప్రపంచాన్ని శాసించిన కరోన మహమ్మారిని ఉచిత వ్యాక్సిన్‌తో అడ్డుకున్నామని, ఆయూష్మాన్ భారత్‌ను రాష్ట్రంలో ఆపి పేదలకు ఆ ఫథకం అందకుండా చేశారని, 9 ఏండ్లలో పేదలు, అభివృద్ధి చెందినదంటే నరేంద్ర మోడీ విధానాలతోనే అని పేర్కోన్నారు. నీళ్లు, నియామకాలు, నిధుల కోసం ఏర్పాటైన రాష్ట్రంలో నిరుద్యోగుల ఆశలు ఆవిరై ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

## ప్రజా ఆశీర్వాద ర్యాలీకి తరలివెళ్లిన బిఆర్‌ఎస్ శ్రేణులు



నడిగుడెం అక్టోబర్ 16 మనం న్యూస్ః బిఆర్ ఎస్ అధినేత ముఖ్యమంత్రి కేసిఆర్ చేతుల మీదుగా భీఫామ్ అందుకున్న స్థానిక ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ మొదటి సారిగా కోదాడకు విచ్చేస్తున్న సందర్భంగా సోమవారం మండల కేంద్రం నుండి ఎంపిపి యాతాకుల జ్యోతి ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనస్వాతం పలికేందుకు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. కోదాడ ముఖద్వారం అయిన మునగాల మండలం మాధవరం వద్ద ఆశీర్వాద ర్యాలీ ప్రారంభమవుతుందని అనంతరం కోదాడలో ప్రజా ఆశీర్వాద ర్యాలీ జరుగుతుందని పేర్కోన్నారు. దీనికి వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు స్థానిక నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలోరావాలని పిలుపునిచ్చారు. తరలివెళ్లిన వారిలో దేవబత్తిని సురేష్, ప్రసాద్, నర్సయ, రాజేష్, నర్సిరెడ్డి, శ్రీనివాస్, రమేష్, చంద్రయ్య, వెంకట్‌రెడ్డి, వీరస్వామి, నాగేందర్‌రెడ్డి, ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

# టూరిస్టు నాయకులను నమ్మి మోసపోవద్దు

- కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలి
- వేములవాడ ఎమ్మెల్యే అభ్యర్థి ఆది శ్రీనివాస్



వేములవాడ, అక్టోబర్ 16, (మనం న్యూస్): కేవలం అధికారం కోసమే ప్రజల వద్దకు వచ్చే టూరిస్టు నాయకులను నమ్మి మోసపోవద్దని వేములవాడ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి,పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆది శ్రీనివాస్ అన్నారు.ఎన్నికల్లో గెలిచిన ఓడిన ప్రజల కష్టసుఖల్లో పాలుపంచుకునే మంచి నాయకుడి గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా సోమవారం పట్టణంలోని హరిమల గార్డెన్స్ లో ముఖ్య కార్యకర్తలు, నాయకుల సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడతూ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తనకు మరోసారి ఎమ్మెల్యేగా పోటి చేసేందుకు అవకాశం ఇచ్చినందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.నవంబర్ 30 న జరిగే ఎన్నికలో తనను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.తెలంగాణ సమస్యలు ఎక్కడక్కడే ఉండగానే తెరాసను బిఅర్ఎస్‌గా మార్చడం రాజకీయమేనని మండిపడ్డారు. నిధులు,నియామకాలు, నీళ్ళు కోసం తెలంగాణ తెచ్చుకున్నామన్నారు. దళితులకు మూడు ఎకరాలు ఇవ్వలేదన్నారు. దళిత బందు, బిసి బందు, కేజీ టు పిజి ఇవ్వలేదని గుర్తు చేశారు.రైతు రుణమాఫీ కూడా చేయలేదని, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఆన్యాయం జరిగిన పట్టించుకోలేదన్నారు. డబుల్ బెడ్ రూంల పేరిట ప్రజలను మోసం చేశారని, ఎవరికి డబుల్ బెడ్ రూం ఇవ్వలేదని మండిపడ్డారు.కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటుందన్నారు.కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలు పూర్తిగా పేద ప్రజల కోసమేనని, పార్టీ ఇచ్చిన అన్ని హామీలు నెరవేర్చుతామని భరోసా ఇచ్చారు. కేసీఆర్ ప్రకటించిన బిఅర్ఎస్ మెనిఫెక్టో పూర్తిగా కాంగ్రెస్ పార్టీది కాపి కొట్టాడని పేర్కొన్నారు. 10 ఏళ్లలో బిఅర్ఎస్ పార్టీ ఎందుకు సిలిండర్ 1200 చొప్పున వసూలు చేశారని ప్రశ్నించారు. అడ్డదారుల్లో అధికారంలోకి రావడానికి మాత్రమే మేనిఫెస్టో విడుదల చేసారని, గతంలో కేసీఆర్ మెనిఫెక్టోలో పెట్టిన పథకాలు ఎందుకు నెరవేర్చలేదన్నారు. నిరుద్యోగ భృతి ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు. ఇప్పటికైనా ప్రజలు ఒక్క సారి ఆలోచన చేయాలని కోరారు. వేములవాడలో మూడు నెలల ముందు వచ్చిన వ్యక్తి కావాలా,20 ఏళ్లుగా గెలిచిన ఓడిన మీ మధ్యలో ఉంటూ ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకున్న వ్యక్తి కావాలా ప్రజలారా ఆలోచన చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్పొరేట్ శక్తులను నమ్మి ప్రజలు మోసపోవద్దన్నారు. తమ కార్పొరేట్ దవాఖానలు 20 ఏళ్ల క్రితం పెడితే ఇన్నాళ్లు వేములవాడ నియోజక వర్గ ప్రజలు కనబడలేదా అని ప్రశ్నించారు. ఇప్పటికే పరాయి దేశ వ్యక్తి పాలన వలన ఏళ్లుగా తీవ్రంగా నష్టపోయామని, మళ్లీ అవకాశము కోసం వలస వచ్చే నాయకుడి నమ్మితే వాళ్ళు అవసరం తీరాక వెళ్లిపోతారని తెలిపారు. వేములవాడ నియోజక వర్గంలో అనేక మైన సమస్యల వలయంలో చిక్కుకుందని, రాజన్న ఆలయం అభివృద్ధి ఎందుకు చేయలేదన్నారు. కేవలం రంగుల రంగుల బ్రోచర్ల కే పరిమితం అయిందని, ముంపు గ్రామాల ప్రజల కోసం డబుల్ బెడ్ రూం కోసం 5 లక్షల 4 వేయులు ఇస్తానని మోసం చేశారని పేర్కొన్నారు. మేడిపల్లి, భీమారం మండలం నుండి వేములవాడ నియోజక వర్గంకి దారి లేదన్నారు. ఎన్నికల వేళ ఎన్నికల కోసం మాత్రమే తాత్కాలిక జీవో చూపిస్తూ మోసం చేయడానికి వస్తున్నారని తెలిపారు. మంత్రి కెటిఆర్ ఎన్నికల వేళా ఎక్కడికి వెళ్తే అక్కడే కోనసీమగా మరుస్తా అని చెప్పడం అలవాటుగా మారిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో రాగానే రాజన్న ఆలయంను పర్యాటక కేంద్రంగా మారుస్తామన్నరు. వెనకబడిన వేములవాడను ముందుకు తీసుక పోవడానికి ఒక్క సారి అవకాశము ఇవ్వాలని వేడుకున్నారు. అది శ్రీనివాస్ అనే వ్యక్తికి 14 ఏళ్ల నుండి అధికారం లేదని, అధికారంలోలేని అది శ్రీనివాస్ పక్కన ఉన్న వ్యక్తులు అందరూ ఎమ్మెల్యేలు అవుతారని తప్పుడు ప్రచారం మానుకోవాలన్నారు. అధికార పార్టీ అభ్యర్థి డబ్బుల కోసం లొంగ వద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ ఓటు వేసి టూరిస్టు నాయకులకు గట్టిగా బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పట్టణ అర్బన్, రూరర్, చందుర్తి అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, వకులాభరణం శ్రీనివాస్, పిల్లి కనకయ్య, చింతపండు రామస్వామి, జెడ్పిటిసి నాగం కుమార్, కాయతి నాగరాజు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, అజీమ్, నాయకులు సంఘ స్వామి యాదవ్, చిలుక రమేష్ కూరగాయల కొమురయ్య, తూమ్మ మధు, కనికరపు రాకేష్, కొలకాని రాజు, మూల కిషోర్, గుర్రం తిరుపతి, సుగురి సుధాకర్, పిట్టల గంగాధర్, నాగుల రాము, నేరెళ్ల శ్రీధర్, లింగంపల్లి కిరణ్, నీలం గురవయ్య, వస్తాదు కృష్ణ, ఖమ్మం గణేష్, ఉన్నారు.

## మానసికంగా, శారీరకంగా క్రీడలు ఎంతగానో దోహదపడతాయి

- పాలకుర్తి జడ్పిటిసి కందుల సంధ్యారాణి



గోదావరిఖని, అక్టోబర్ 16, (మనం న్యూస్) : యువతకు క్రీడలు మానసికంగా,శారీరికంగా ఎంతగానో దోహదపడతాయని పాలకుర్తి జడ్పిటిసి కందుల సంధ్యారాణి అన్నారు. ఆదివారం రామారావ్ పల్లి గ్రామంలో ప్రీమీయర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలకు సంధ్యారాణిముఖ్య అతిధులుగా హాజరై పోటీలను ప్రారంభించినారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.యువత ఎలాంటి చెడు అలవాట్లకి అలవాటు కాకుండా ఉండడానికి క్రీడలు ఎంతగానో దోహద పడుతాయని, యువతని ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో గ్రామంలో క్రికెట్ పోటీలని నిర్వహించడం సంతోషకరమని అన్నారు .గ్రామంలో క్రీడలపై ఆసక్తి ఉన్న క్రీడాకారులని ప్రోత్సహించడానికి తమ వంతు సహాయ సహకారాలు ఎప్పటికి అందజేస్తామన్నారు. అనంతరం గెలిచిన జట్లకు బహుమతులు అందజేశారు.కందుల యువసేన అద్యక్షులు ఊర వెంకటేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రావుల చిన్నయ్య, తిప్పని కుమార్, నరేష్, సదానందం, సామ్రాట్, సత్యనారాయణ, మనోజ్, శ్రావణ్, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వాహనదారునికి జైలు శిక్ష



గోదావరిఖని, అక్టోబర్ 16 (మనం న్యూస్) రామగుండం ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికిన గాజుల అశోక్ కి సోమవారం సెకండ్ అడిషనల్ మేజిస్ట్రేట్ జైలు శిక్ష విధించారు.డ్రంక్ అండ్ డ్రైవ్‌లో రెండోసారి దొరకడం,అధిక మోతాదులో మద్యం సేవించి ఉండ డం వలన సెకండ్ అడిషనల్ మెజిస్ట్రేట్ గోదావరిఖని దుర్గా వెంకటేష్. అశోక్‌కి మూడు రోజుల జైలు శిక్ష విధించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్ మాట్లాడారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నియమాలు పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.

## కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కష్టమే

- బీఆర్ఎస్, కాంగ్రెస్‌కు ఇక గడ్డుకాలమే
- పెద్దపల్లిలో త్వరలో పెను ప్రకంపనలు
- మాజీ ఎమ్మెల్యే గోనే ప్రకాష్‌రావు సంచలన వాఖ్యలు



పెద్దపల్లి, అక్టోబర్ 16, (మనం ప్రతినిధి) : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కష్టమేనని, గెలిచిన వారు గెలిచినట్టు ప్రగతిభవన్ ముందు వాలిపోతారని మాజీ ఎమ్మెల్యే, ఆర్టీసీ మాజీ చైర్మన్ గోనే ప్రకాశ్ రావు సంచలన వాఖ్యాలు చేశారు. స్థానిక ఆర్కే గార్డెన్‌లో సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మరో రెండు మూడు రోజులలో పెద్దపల్లి నియోజకవర్గంలో పెను మార్పులు జరుగబోతున్నాయని, పలువురు బీఆర్ ఎస్, ప్రతి పక్ష పార్టీలకు చెందిన ప్రజాబలం కలిగిన ప్రజాప్రతినిధులు, నేతలు ఒక జాతీయ పార్టీలో చేరనున్నట్లు తెలిపారు. అదే జరిగితే బీసీ సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థినీ జాతీయ పార్టీ బరిలోకి దించే అవకాశం ఉందని, ఇదే కనుక జరిగితే బీఆర్ ఎస్, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు చిత్తు చిత్తుగా ఓడిపోతారని ధీమా వ్యక్తం చేశారు. 55మంది అభ్యర్థులను ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ అందులో కేవలం 12మంది బీసీలకు టికెట్ కేటాయించి మరోమారు బీసీలను మోసం చేసిందని మడ్డిపడ్డారు. పెద్దపల్లి జిల్లాలోని మూడు నియోజకవర్గంలో ఒక్కడి కూడా బీసీకి టికెట్ కేటాయించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్కశాతం ఓట్లున్న వారికి రామగుండం టికెట్ కేటాయించడం దారుణమన్నారు. సామాజిక న్యాయాన్ని కాంగ్రెస్‌పార్టీ విస్మరించిందని, రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీ వచ్చిన ప్రయెజనం లేదని, ఆపార్టీ గెలవడం కష్టమని అన్నారు. బీసీ అభ్యర్థికి టికెట్ ఇచ్చిన పార్టీకి గెలుపు తథ్యమని జోష్యం చెప్పారు. పెద్దపల్లి నియోజకవర్గంలో కచ్చితంగా బీసీ సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థిని గెలిపించేందుకు శాయశక్తులా పనిచేస్తామని మాజీ ఎమ్మెల్యే గోనే ప్రకాష్‌రావు స్పష్టం చేశారు.

## ఈనెల 19న రాహుల్‌గాంధీ పెద్దపల్లికి రాక

- పెద్దపల్లి బహిరంగ సభాస్థలిని పరిశీలించిన ఏఐసీసీ అగ్ర నేతలు



పెద్దపల్లి, అక్టోబర్ 16, (మనం ప్రతినిధి): అక్టోబర్ 19న పెద్దపల్లి జిల్లాకు కాంగ్రెస్ పార్టీ ఆగ్ర నేత రాహుల్‌గాంధీ రానున్నారు. జిల్లాలో రాహుల్‌గాంధీ ఎన్నికల పర్యటన నేపథ్యంలో సోమవారం ఏఐసీసీ సెక్రటరీ రోహిత్ చౌదరి, సుషాంత్ మిశ్రా, వేం నరేందర్‌రెడ్డి, రూట్ మ్యాప్ పరిశీలనకు పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానాన్ని పరిశీలించారు. పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు మక్కాన్‌సింగ్ రాజ్ ఠాకూర్, చింతకుంట విజయరమణారావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పూల మాలతో సన్మానించారు.

## మక్కాన్ సింగ్‌ను అధిక మెజారిటీతో గెలిపించాలి

- డిసిసి అధికార ప్రతినిధి సుతారి లక్ష్మణ్ బాబు




గోదావరిఖని, అక్టోబర్ 16, (మనం న్యూస్): రామగుండం నియోజకవర్గంలోని ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్ ఠాకూర్‌ను అధిక మేజారిటితో గెలిపించాలని డిసిసి అధికార ప్రతినిధి సుతారి లక్ష్మణ్ బాబు కోరారు. సోమవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన మొదటి దఫా లిస్ట్‌లో మక్కాన్ సింగ్ పేరు ఉండడం చాలా సంతోషంగా ఉందని,కాంగ్రెస్ పార్టీలో సామాన్య కార్యకర్తలకు గుర్తింపు ఉంటుందని మరొకసారి రుజువైందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ తల్లి సోనియా గాంధీ సామాన్య ప్రజానీకానికి అభివృద్ధి ఫలాలు అందాలన్నటువంటి ఒక మంచి ఆలోచనతో ఇచ్చిన హామీలను ఒక కార్డు రూపంలో గ్యారెంటీ కార్డును పొందుపరచడం ఒక అద్భుతమని తెలిపారు. కేవలం 500 రూపాయలకే వంట గ్యాస్, ఇంటి స్థల నిర్మాణానికి 5 లక్షల రూపాయలు, ప్రతి ఇంటికి 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు, మహాలక్ష్మి పథకం కింద పెళ్లయిన ప్రతిగృహినికి 25 వందల రూపాయలు, 2లక్షల రూపాయలు రుణమాఫీ,విద్యార్థులకు 5 లక్షల రూపాయలు విద్యా భరోసా కార్డు, చేయూత పింఛన్లు 4వేల రూపాయలు,పది లక్షల రూపాయల ఆరోగ్య శ్రీ బీమా, కౌలు రైతులకు 15 వేల రూపాయలు, వ్యవసాయ కూలీలకు 12 వేల రూపాయలు, వరి పంటకు 5 వందల రూపాయలు బోనస్ అందజేస్తామని తెలిపారు. రానున్న ఎన్నికలలో రామగుండం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాజ్ ఠాకూర్‌ను అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఊట్ల కిరణ్, మంథని మల్లేష్, నమిల్లా ఎల్లేష్, రాజ్ కుమార్, చంద్రమోహన్, సతీష్ పాల్గొన్నారు.

## బిజెపికి బిగ్ షాక్

- పలువురు నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరిక



హుజురాబాద్, అక్టోబర్ 16, (మనం న్యూస్) : హుజురాబాద్‌లో బీజేపీకి షాక్ తగిలింది. బిజెపి నుంచి సుమారు 200 మంది నాయకులు కార్యకర్తలు సోమవారం సిటీ సెంటర్లో ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ భారీ బహిరంగ సభ రోజునే బిజెపి నాయకులు టిఆర్ఎస్‌లో చేరారు. బిఆర్ఎస్ లో చేరిన నాయకులు మాట్లాడుతూ గత 7 సార్లు హుజురాబాద్‌లో ఈటల రాజేందర్ గెలుపుకు కష్టపడినా కూడా తమకు తగిన గుర్తింపులేదని అన్నారు. విద్యార్థి దశనుంచే ఈటెల వెంట ఉన్నప్పటికీ తమను పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై తిరిగి బిఆర్ఎస్ పార్టీలో చేరామన్నారు. యువ నాయకుడు ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి ఎమ్మెల్సీగా పదవి బాధ్యతలు తీసుకున్నప్పటినుంచి నియోజకవర్గంలో చేసే వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే తమని బిఆర్ఎస్ పార్టీలో చేరడానికి కారణమయ్యాయని అన్నారు. యువకులు ఎదగాలంటే యువ నాయకుడు అవసరమని, కౌశిక్ రెడ్డి యువ నాయకుడు కాబట్టి యువకులందరికీ అవకాశాలు కల్పిస్తారని ఆకాంక్షిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ బిజెపి నుంచి బిఆర్ఎస్ లోకి యువకులు రావడం బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గంలో మరింత పటిష్టంగా మారి ఈసారి ఎన్నికల్లో ఎవరు ఊహించని విధంగా భారీ మెజారిటీతో గెలుపొందబోతుందని అన్నారు. అనంతరం బిజెపి నుంచి బిఆర్ఎస్ లో చేరిన నాయకులకు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బిజెపి నుంచి బిఆర్ఎస్‌లోకి చేరిన ముఖ్య నాయకులు జవ్వాజి కుమారస్వామి, యాద్గా అరవింద్, రాపర్తి అఖిల్, పొన్నాల అనిల్, ఎండి జానీ, విజయగిరి రాకేష్, కనుకుల రాజూ, గోనె రాజు, ప్రవీణ్ ,వీరస్వామి బ్రహ్మం, మహమ్మద్ పాషా, మహ్మద్ అసిఫ్ శ్రీకాంత్, బన్నీ, వంశీ, లతో పాటు 200 మంది ముఖ్య కార్యకర్తలు బిఆర్ఎస్ లో చేరారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్పర్సన్ కనుమల్ల విజయ,, కరీంనగర్ జిల్లా కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ పింగిలి రమేష్, జమ్మికుంట వైస్ చైర్మన్ దేశిని కోటి, మాజీ వైస్ ఎంపీపీ చుక్క రంజిత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రి జూనియర్ కళాశాలలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

- సాంప్రదాయాలకు అద్దంపట్టే గొప్ప పండుగ
- గాయత్రి విద్యానికేతన్ కరస్పాండెంట్ అల్లెంకి రజనీ శ్రీనివాస్



పెద్దపల్లి, అక్టోబర్ 16, (మనం ప్రతినిధి): మన తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు జరుపుకునే గొప్ప పండుగ అని, మన సంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టే గొప్ప పండుగ అని గాయత్రి విద్యానికేతన్ కరస్పాండెంట్ అల్లెంకి రజనీ శ్రీనివాస్ అన్నారు. సోమవారం గాయత్రి జూనియర్ కళాశాలలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జూనియర్ కళాశాల విద్యార్థినీలు సాంప్రదాయ దుస్తులు ధరించి, తీరొక్క పూవులతో బతుకమ్మను పేర్చి సంబరాలు అంబరాన్నంటాయి. విద్యార్థినీలు బతుకమ్మ ఆటపాటలు అందరినీ ఆలరించాయి. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా గాయత్రి విద్యానికేతన్ కరస్పాండెంట్ అల్లెంకి రజనీ శ్రీనివాస్ హాజరై విద్యార్థుల నుద్దేశించి మాట్లాడుతూ పండుగ మన ఆచార సాంప్రదాయాలలో భాగమని, రక రకాల పూలతో ఎంతో భక్తి శ్రద్ధలతో, మిత్రులతోను, బంధువులతోని, కుటుంబ సమేతంగా 9రోజులు మన తెలంగాణ ప్రాంతంలో అన్ని వర్గాల ప్రజలు జరుపుకునే గొప్ప పండుగ అని, మన సంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టే గొప్ప పండుగ బతుకమ్మ పండుగని తెలిపారు. గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన అనంతరం బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుందని, పూలుపత్రాలతో, బతుకమ్మను పేర్చి ఆడటం, చప్పట్ల ద్వారా, కోలాటాల ద్వారా, బతుకమ్మ చుట్టూ తిరుగుతూ మహిళలు గౌరమ్మను పూజించడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు. అనంతరం విద్యార్థినీ, విద్యార్థులకు బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థినీలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## బాలాత్రిపుర సుందరిగా దర్శనమిచ్చిన అమ్మవారు

- వైభవంగా శ్రీ సుదర్శన నరసింహ యాగం



ఇల్లందకుంట, అక్టోబర్ 16 (మనం న్యూస్): దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం రెండవ రోజున అమ్మవారు బాల త్రిపుర సుందరి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయంలో అర్చకులు శేషం సీతారామాచార్యులు, డింగరి హరికృష్ణాచార్యులు, శేషాచార్యుల ఆధ్వర్యంలో శ్రీ సుదర్శన నారసింహయాగాన్ని వైభవంగా నిర్వహించారు. అర్చకులు యజ్ఞ విశిష్టతను తెలుపుతూ సనాత ధర్మం ప్రకారం సుదర్శనం అంటే మంచి మార్గమని, జీవన ప్రారంభం నుండి చివరి వరకు కూడా సన్మార్గం ద్వారా చేసే క్రియల వల్ల జీవనానికి సార్థకత చేకూరుతుందని సన్మార్గంలో ప్రయాణిస్తున్నప్పుడు నారసింహం అనేటువంటి దివ్య శక్తి తోడైతే జీవన మార్గం అత్యద్భుతంగా ఉంటుందని తెలిపారు. యజ్ఞ ఫలం వలన సర్వ అభీష్టములు నెరవేర్చే గొప్ప మార్గం సుదర్శన నారసింహ యజ్ఞానికి కలదని సర్వగ్రహ దోషములు అప మృత్యు దోషములు తొలగి ఆయురారోగ్యాలు విద్యా ఉద్యోగ వ్యాపార అభివృద్ధి కళ్యాణ సంతాన సౌభాగ్యం సకల ఐశ్వర్యములు కలుగుతాయని భక్తులకు వివరించారు. యజ్ఞంలో పాల్గొనడం వలన శరీరం తేజోవంతమై సర్వ రోగాలు మాయమై ఏకాగ్రతతో ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లందకుంట మాజీ ఎంపిటిసి సభ్యులు కట్టంగూరి స్వరూప రామ్ స్వరం రెడ్డి దంపతులు, చింతల కౌశిక్ రావుల, విజయ్ బాబు, తరిగొప్పుల రమేష్, కిరణ్, నరేష్, రమేష్, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 27 వరకు బాణసంచా దుకాణాల దరఖాస్తుల గడువు

- పోలీస్ పోలీస్ కమిషనర్ ఎల్. సుబ్బరాయుడు



కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 16, (మనం న్యూస్) : దీపావళి పండుగ సందర్భంగా తాత్కాలిక బాణసంచా విక్రయ కేంద్రాల ఏర్పాటు కోసం వ్యాపారులు ఈనెల 27వ తేదీలోగా పోలీస్ కమిషనరేట్ ఆఫీస్ నందు దరఖాస్తు చేసుకోవాలని కరీంనగర్ పోలీస్ కమీషనర్ ఎల్ సుబ్బారాయుడు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పూర్తిస్థాయిలో నియమ నిబంధనలు మరియు రక్షణ చర్యలు చేపట్టిన వారికే అనుమతులు ఇవ్వడం జరుగుతుందన్నారు. బాణసంచా విక్రయాలు జరిపే వ్యాపారులు వివిధ ప్రభుత్వ శాఖల నిరభ్యంతర పత్రాలు పొందిన తర్వాతే దరఖాస్తులు సమర్పించాలని తెలిపారు. అనంతరం ఆ ప్రాంతంలోని భద్రత చర్యలు పరిశీలించి అనుమతులు ఇవ్వడం జరుగుతుందని అన్నారు.దరఖాస్తు చేసుకునే వ్యాపారులు దరఖాస్తు ఫారంతోపాటు ఆధార్ కార్డు, పదవ తరగతి మెమో, 500 రూపాయల చలాన్ ను జతచేస్తూ ఐదు సెట్స్‌ల జిరాక్స్‌లను పోలీస్ కమిషనరేట్ కార్యాలయం నందు అందజేయాలని సూచించారు. ఈనెల 27వ తేదీ తర్వాత అందజేసే దరఖాస్తులు స్వీకరించబడవని స్పష్టం చేశారు.నిర్దేశించిన ప్రాంతాల్లో కాకుండా ప్రజలు నివసించే ప్రాంతాలు, వివిధ దుకాణాల వద్ద మరియు ఇతర ప్రదేశాలలో చట్టాన్ని అతిక్రమించి బాణసంచా విక్రయాలకు పాల్పడితే ప్రజల రక్షణకు భంగం వాటిల్లే అవకాశం ఉన్నందున అట్టి వ్యాపారులపట్ల కఠినంగా వ్యవహరించడమే కాకుండా వారిని నేరస్థులుగా పరిగణించి వారిపై చట్ట ప్రకారం తగు కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు

## బీఎస్పీలో భారీ చేరికలు

- పార్టీ కండువాతో ఆహ్వానించిన దాసరి ఉష



పెద్దపల్లి, అక్టోబర్ 16, (మనం ప్రతినిధి): వివిధ పార్టీలకు చెందిన నాయకులు భారీగానే బహుజన్ సమాజ్ పార్టీ పెదపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి ఉష సమక్షంలో పెద్దపల్లిలోని స్వగృహం నందు సోమవారం మండలంలోని ఉప్పరపల్లి, గోపరపల్లి, లంబాడితండా, రేగడి మద్దికుంట, గ్రామాల నుండి పెద్ద ఎత్తున బీఎస్పీలో చేరారు. వారిని పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం దాసరి ఉష మాట్లాడుతూ బీఎస్పీ పార్టీని పెద్దపల్లి నియోజకవర్గంలో రోజు రోజుకు ఆదరణ పెరుగుతుందని అన్నారు. బీఎస్పీలో పెద్ద ఎత్తున పార్టీలో చేరుతున్నారని, రానున్న ఎన్నికల్లో బీఎస్పీ జెండా ఎగరవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈకా ర్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కాంపల్లి బాబు, ఓదెల మండల నాయకులు కళ్యాణ మహేష్, పిట్టల శివ, దొడ్డి అశోక్, బీరం రవి, గాజుల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



వీణవంక, అక్టోబర్ 16, (మనం న్యూస్): మండలంలోని దేశాయిపల్లి గ్రామానికి చెందిన పూదరి మధురమ్మ ఇటీవల మృతి చెం దగా సోమవారం బిజెపి నాయకులు మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి హుజురా బాద్ శాసనసభ్యులు ఈటల రాజేందర్ తరుపున రూ. 5000లు, గ్రామ సర్పంచ్ గాలేటి జ్యోతిసురేందర్‌రెడ్డి తరుపున రూ. 3000 లు వారికి ఆర్థిక సహాయం అందజేశారు.

# పకడ్బందీగా తనిఖీలు నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ కె.శశాంక



మహబూబాబాద్, అక్టోబర్ 16, (మనం ప్రతినిధి): చెక్ పోస్టుల లో పకడ్బందీగా తనిఖీలు నిర్వహించాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కె.శశాంక అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టర్ కె.శశాంక తనిఖీ లో భాగంగా జిల్లాలోని మహబూబాబాద్ నియోజకవర్గం పరిధిలోని గూడూరు-నర్సంపేట భూపతిపేట సరిహద్దు ప్రాంతం, కేసముద్రం-ఇనుగిర్తి కోరుకొండపల్లి సరిహద్దు ప్రాంతం నెల్లికుదురు-తొర్రూర్ జంక్షన్ సరిహద్దు ప్రాంతాలలో ఏర్పాటు చేసిన పలు చెక్ పోస్టు కేంద్రాలను ఎన్నికల ప్రత్యేక అధికారులతో కలిసి తనిఖీ చేశారు. వాహనాల రాకపోకలకు గమనించి గంటకు ఎన్ని వాహనాలు వెళుతున్నాయి అందులో ఫోర్ వీలర్లు,టూ వీలర్లు, ట్రాన్స్ పోర్ట్ వాహనాలకు సంబందించిన రిజిష్టర్ ను తనిఖీ చేశారు. ప్రతి ఒక్క వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని అధికారులకు, సిబ్బందికి సూచించారు. చెక్ పోస్ట్ ల వద్ద పకడ్బందీగా తనిఖీలు నిర్వహించాలని, స్టాటిక్ సర్వేయలెన్స్ అధికారులు ప్రతీ వాహనాన్ని వీడియోగ్రఫీతో తనిఖీ నిర్వహించాలని, వాహనాల తనిఖీ, జప్తు చేసినటువంటి నగదు,ఇతర సమాచారానికి సంబంధించిన రికార్డు సమాచారాన్ని, నిర్దిష్ట ఫార్మాట్ లలో సంబంధిత అధికారుల ద్వారా రోజువారీగా ఆర్వో కు పంపించాలని, ఆర్వో వాటిని పరిశీలించి భద్రపరచే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. జప్తు చేసిన వాటికి రశీదు ఇవ్వాలని అన్నారు. చెక్ పోస్టుల వద్ద విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి ఇబ్బందులు కలుగకుండా అధికారులు మౌలిక సదుపాయాలను సమకూర్చాలని అన్నారు. రాత్రి సమయాలల్లో పలు జాగ్రత్తలతో తనిఖీలు నిర్వహించాల్సిందిగా ఎన్నికల సిబ్బందికి సూచించారు. దసరా పండగ సెలవుల దృష్ట్యా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రతీ వాహనాన్ని తనిఖీ చేపట్టాలని, డబ్బు, మద్యం, రవాణాను అరికట్టాలని అధికారులకు, పోలీసు సిబ్బందికి సూచించారు. మండలంలోని ప్రభుత్వ, ప్రయివేటు గోడౌన్ లను తనిఖీ చేసి నివేదికలను పంపివ్వాలని, ఫంక్షన్ హాళ్ల యజమానుల యొక్క వివరాలు, ఫంక్షన్ హాళ్లలో ఏదైనా కార్యక్రమానికి సంబంధించి ముందస్తు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాల్సిందిగా అందుకు తగిన చర్యలు తీసుకోవాలని తహశీల్దార్లను ఆదేశించారు. పోలింగ్ కేంద్రాలలో అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు.ఈ తనిఖీలో కలెక్టర్ వెంట డి.ఎస్పీ టి.సత్యనారాయణ, ఎన్నికల ఆర్వో/ ఆర్డీఓ ఎల్. అలివేలు, ఎం.సి.సి నోడల్ అధికారిణి నర్మద, గూడూరు, కేసముద్రం, నెలికుదురు తహసీల్దార్లు అశోక్,సూర్యనారాయణ, రాజు స్టాటిక్ సర్వేలయన్స్ అధికారి శోభన్, చైతన్య పోలీస్ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నియమావళిని పాటించాలి

- జిల్లా ప్రింటింగ్ అండ్ పబ్లిషర్స్ జాగ్రత్తలు తీసుకోవాలి
- జిల్లా కలెక్టర్ కె.శశాంక



మహబూబాబాద్, అక్టోబర్ 16, (మనం ప్రతినిధి): ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో ఎన్నికల నియమామళికి అనుగుణంగా జిల్లాలోని ప్రింటింగ్ పబ్లిషర్లు ప్రత్యేక జాగ్రత్తలు పాటించి ముద్రణ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక అన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ కె.శశాంక అదనపు కలెక్టర్ ఎం. డేవిడ్ తో కలిసి జిల్లాలోని ప్రింట్ పబ్లికేషన్స్ యాజమాన్యంతో ఎన్నికల నియమావళిపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ప్రింటింగ్ అండ్ పబ్లికేషన్స్ యాజమాన్య ప్రతినిధులు ప్రతీ ఒక్కరు ఎన్నికల నియమావళిని పాటిస్తూ ఎన్నికలకు సంబంధించిన కరపత్రాలు, ముద్రణలో ప్రింటింగ్ చేసే ముందు ఖచ్చితంగా (మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ) జిల్లా పౌరసంబంధాల అధికారి ద్వారా అనుమతి తీసుకోవాలని ఎన్ని పత్రాలు ఎవరికోసం చేస్తున్నారు అన్నది తెలుసుకుంటూ కరపత్రాల ముద్రణ చేపట్టాలని అన్నారు. ఎన్నికల నియామావాలికి విరుద్ధంగా వ్యవహరిస్తే కఠినంగా వ్యవహరించాల్సి వస్తుందని, ప్రింటింగ్ చేసే వారి పూర్తి చేసిన వారి పూర్తి వివరాలతో కూడిన సమాచారం అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ఈ ప్రింటింగ్ యాజమాన్యం వారి యొక్క పలు సందేహాలకు సమాధానం చెప్పారు. ఎలక్షన్ కు సంబంధించిన ప్రచురణ అభ్యర్థి, రాజకీయ పార్టీ ఖర్చు క్రిందకు వస్తుంది కావున ఎన్ని ప్రతులు ప్రింట్ చేశారు ఎవరికి చేశారో వారి యొక్క వివరాలను ఉంచుకోవాలని అన్నారు. ఎన్నికల నియమావళిని పాటిస్తూ తగు జాగ్రత్తలు తీసుకుంటూ ప్రింటింగ్ చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎం.సి.సి.నోడల్ అధికారిణి నర్మద, ఎన్నికల వ్యయ నిర్వాహకులు డి.సీ.ఓ ఖుర్షీద్ మహబూబాబాద్, మరిపెడ, తొర్రూర్ మండలాల ప్రింటింగ్ ప్రథనిధులు పాల్గొన్నారు.

## ఇల్లందులో కాంగ్రెస్ గెలుపును ఎవ్వరూ అడ్డుకోలేరు

- ఇంటింటి ప్రచారం నిర్వహించిన భూక్య స్రవంతి



గార్ల, అక్టోబర్ 16, (మనం న్యూస్): కేంద్ర, రాష్ట్రాలలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడం ఖాయమని, ఇల్లందు నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలుపును ఎవ్వరూ అడ్డుకోలేరని కాంగ్రెస్ పార్టీ ఇల్లందు నియోజకవర్గ నాయకురాలు ఇల్లందు శ్రీ లక్ష్మి గ్యాస్ ఏజెన్సీ అధినేత్రి భూక్య స్రవంతి అన్నారు. గార్ల మండల పరిధిలోని మర్రిగూడెం గ్రామపంచాయతీలో సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ముందుగా శ్రీ వేట వెంకటేశ్వర స్వామి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం దుర్గాదేవిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అమలుచేసే ఆరు గ్యారంటీలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూప్రస్తుతం అధికారంలో ఉన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజాసంక్షేమాన్ని విస్మరించాయన్నారు. కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాలకు అండగా ఉంటుందని, కాంగ్రెస్ పార్టీ అధిష్టానం హామీ ఇచ్చిందంటే అమలుచేసి తీరుతుందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని రంగాలలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామన్నారు. ప్రజలు కాంగ్రెస్పార్టీని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బోడ మంగీలాల్, రాంజీ, మంజీ,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రజలు ఉన్నారు.

## బిఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టో చూసి

- కాంగ్రెస్, బిజెపి పార్టీలకు వణుకు
- ఎర్రబెల్లి దయాకర్ రావు గెలుపును ఎవరు ఆపలేరు
- ఊరూరా బిఆర్ఎస్ ప్రతినిధుల బృందం



తొర్రూరు, అక్టోబర్ 16, (మనం న్యూస్): మండలంలోని గోపాల గిరి చర్లపాలెం, చికటాయపాలెం, కంటాయ పాలెం గ్రామంలో ఎర్రబెల్లి దయాకర్ రావు గెలుపు కోసం బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల మీటింగ్ను గ్రామ శాఖల ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తొర్రూర్ బిఆర్ఎస్ అధ్యక్షులు సీతారాములు, ఎస్ ఎస్ రెడ్డి, కాకిరాల హరి ప్రసాద్ గారు. కిషోర్ రెడ్డి, జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు అనుమాండ్ల దేవేందర్ రెడ్డి, ప్రమోద్ మాట్లాడుతు పాలకుర్తి నియోజకవర్గంలో దయాకర్ రావు ని భారీ మెజార్టీ ఇవ్వాలని కోరారు. ఆయా గ్రామాల్లో కొన్ని కోట్ల రూపాయల తో అభివృద్ధి పనులు చేశారు, మళ్ళీ కెసిఆర్ సీఎం అయితే సంక్షేమ పథకాలు కొనసాగిస్తూ ఈ సంవత్సరం ఎన్నికల మేనిఫెస్టో పేర్కొన్నట్టు కూడా హామీలను నెరవేస్తారని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పార్టీ అధ్యక్షులు కిష్టయ్య అనంతరెడ్డి, యాకన్న భాస్కర్ ఎంపిటిసిలు కిరణ్ అలివేలు, దేవమ్మ సర్పంచులు శ్రీపాల్ రెడ్డి, సరోజన, నాగలక్ష్మి, శ్రీనివాస్, ఇన్చార్జులు అనిల్ రాయశెట్టి వెంకన్న నకరకంటూ రైతుబంధు అధ్యక్షులు పార్టీ ముఖ్య నాయకులు మహిళలు ఆయాకుల సంఘాల పెద్దలు బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు. సోషల్ మీడియా యూత్ నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

- పాలకుర్తిలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి
- కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డి



తొర్రూర్,, అక్టోబర్ 16, (మానం న్యూస్): ఆరు గ్యారెంటీ స్కీముల తో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి స్పష్టం చేశారు. ఝాన్సీ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని వెలికట్ట, నాంచారి మడూరు గ్రామాల్లో ఇంటింటికి కాంగ్రెస్ కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమానికి స్థానికుల నుంచి విశేష స్పందన లభించింది.ఎస్టీ సేల్ మండల అధ్యక్షుడు జాటోత్ రవి నాయక్ ఆధ్వర్యంలో వెలికట్ట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వడ్లకొండ వెంకట సాయిలు,బందు వెంకన్న,భోగ కమలాకర్, బంధు జంపన్న,సారన్న,బొచ్చు వెంకన్న లతో పాటు ఆయా పార్టీలకు చెందిన 300 మంది నాయకులు ఝాన్సీ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ లో చేరారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, దయాకర్ రావుకు చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. తెలంగాణలో చరిత్ర సృష్టించేందుకు కాంగ్రెస్ సిద్ధమైందని,రైతుల కోసం వరంగల్,యువత కోసం హైదరాబాద్, వృద్ధుల కోసం ఖమ్మంలో డిక్లరేషన్లు చేసిందని గుర్తుచేసారు. ఇప్పుడుకాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ స్కీములతో పార్టీపై ప్రజల్లో అచంచల విశ్వాసం ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ పిఎసిఎస్ చైర్మన్ కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ హామ్య నాయక్, మండల అధ్యక్షులు సుంచు సంతోష్,వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, మహిళా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు ఉష, మహిళా మండల అధ్యక్షురాలు ప్రశాంతి, మహిళా మండల నాయకురాలు మాలోతు సునీత రాజేందర్, నాయకులు ఇమ్మడి శ్రీనివాస్, శ్యామకూరి సోమయ్య, కొమ్ము శ్రీనివాస్, జితేందర్ రెడ్డి, భాస్కర్ రాజు, దీకొండ మధు గౌడ్, పబ్బాల రాము, వాంకుడోత్ లాక్యా నాయక్,కనుకుంట్ల కుమార్, వడ్లకొండ కుమార్, నరేందర్ రెడ్డి, .దీకొండ సరిత, కుమార్, సంజీవ, పాల్గొన్నారు.

## గడపగడపకు కాంగ్రెస్ పండుగ



తొర్రూరు, అక్టోబర్ 16, (మనం న్యూస్): పాలకుర్తి నియోజకవర్గం తొర్రూరు మండలం వెలికిట్ట గ్రామంలో గడపగడపకు కాంగ్రెస్ - పల్లె పల్లెకు ఝాన్సమ్మ కార్యక్రమంలో భాగంగా బతుకమ్మలతో, బోనాలతో ఘన స్వాగతం పలికారు. గ్రామంలో ఉన్న భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన సభలో ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ 9 సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో ఏ ఒక్క నిరుపేద కుటుంబానికి కూడా డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, మూడు ఎకరాల భూమి, ఒక్క నిరుద్యోగి కూడా ఉద్యోగం ఇవ్వకుండా ముందు వచ్చి కల్లపుల్లి మాటలు చెప్పి ఓట్లు దండుకునే కార్యక్రమాలు టిఆర్ఎస్ నాయకులు చేపడుతున్నారని విమర్శించారు. ప్రజలందరూ తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వండి. 9 సంవత్సరాలలో టిఆర్ఎస్ పార్టీ చేయని అభివృద్ధిని అయిదు సంవత్సరాలలో తాను ఎంఎల్ఏగా చేస్తానని పేర్కొన్నారు. ఎమ్మెల్యేగా తనను గెలిపిస్తే ఎమ్మెల్యే జీతాన్ని కూడా పాలకుర్తి నియోజకవర్గం ప్రజల అభివృద్ధి కోసమే ఉపయోగిస్తానని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతి కార్యకర్త భూస్థాయి నుండి ఒక సైనికుల లాగా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హమ్యా నాయక్, మండల అధ్యక్షులు సంతోష్ కుమార్, కార్యనిర్వాహన అధ్యక్షులు మేకల కుమార్, సీనియర్ నాయకులు నిరంజన్ రెడ్డి, సీనియర్ నాయకులు వెంగళరావు,ఖిఖీసెల్ మండల అధ్యక్షులు జటోతు రవి నాయక్ మహిళా కాంగ్రెస్ శాఖబ్లాక్ అధ్యక్షులు ఉష, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు ప్రశాంతి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఎంపీటీసీ గా పోటీ చేసిన అభ్యర్థి మలోతు సునీత రాజేందర్ ,వార్డు సభ్యులు భాస్కర్ రాజు,పబ్బుల రాము, దికొండ సరిత,వెంకట సాయిలు, కుమర్, సంజివ ప్రజలు పాల్గొన్నారు.

## విద్యా వ్యవస్థను విస్మరించిన పాలకులు

గార్ల, అక్టోబర్ 16, (మనం న్యూస్): కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా వ్యవస్థను పూర్తిగా విస్మరించాయని, ఈ నెల 17, 18, 19వ తేదీల్లో హన్మకొండ జిల్లా హాసన్ పర్తిలో జరగనున్న ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర స్థాయి విద్య, వైజ్ఞానిక, సైద్ధాంతిక, రాజకీయ శిక్షణ తరగతులను విద్యార్థి లోకం విజయవంతం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కేంద్రంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిజెపి, బిఆర్ఎస్ ప్రభుత్వాలు విద్యార్థుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరిస్తూ విద్యార్థి వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నాయన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విద్య కాషాయీకరణ, విద్య ప్రైవేటీకరణ చేస్తూ నూతన జాతీయ విద్యా విధానాన్ని(ఎన్ఇపి) తీసుకొచ్చి విద్యా వ్యవస్థ పట్ల నిరక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. విద్యాసంస్థల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, లెక్చరర్, అధ్యాపక పోస్టులను భర్తీ చేయాలన్నారు. ప్రభుత్వాలు ఆవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానా లపై ఈ నెల 17, 18, 19 తేదీల్లో మిత్ర ఎసి కన్వెషన్ హాల్ లో జరిగే రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతుల్లో చర్చించి భవిష్యత్ విద్యార్థి ఉద్యమ కార్యచ రణ రూపొందించడం జరుగుతుందని అన్నారు. ఈ శిక్షణ తరగతుల జ యప్రదానికి విద్యావంతులు, మేధావులు, ప్రజాస్వామ్యవాదులు, విద్యార్థులు కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు.

## బిఫామ్ అందుకున్న బానోతు శంకర్ నాయక్



మహబూబాబాద్, అక్టోబర్ 16, (మనం న్యూస్): మహబూబాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థిగా బాణోత్ శంకర్ నాయక్ ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా సోమవారం బిఫామ్ అందుకున్నారు. దీంతో మహబూబాబాద్ నియోజకవర్గం టిఆర్ఎస్ శ్రేణుల్లో హర్షాతిరేఖాలు వినిపిస్తున్నాయి. శంకర్ నాయక్ మూడోసారి బరిలో నిలిచేందుకు అవకాశం వచ్చిందని వర్షం వ్యక్తం చేశారు.

## బిజెపి జెండా ఎగరడం ఖాయం : కర్ర శ్రీనివాస్ రెడ్డి



పెద్దవంగర, అక్టోబర్ 16, (మనం న్యూస్): పాలకుర్తిలో బిజెపి జెండా ఎగరడం ఖాయమని బిజెపి పార్టీ జనగాం జిల్లా ప్రధాన కార్యదర్శి కర్ర శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని అవుతాపురం, ఉప్పరగూడెం, పెద్దవంగర, పోచంపల్లి, గంట్లకుంట్ల గ్రామాలలో గడపగడపకు బిజెపికార్యక్రమంలో పాల్గొన్న కర్ర శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పాలకుర్తిలో కారుకు పంచర్ అవడం ఖాయమన్నారు. బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలు ఒక్కటేనని, నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అభివృద్ధి చెందిందని, ప్రజలు గమనించి పాలకుర్తిలో బిజెపి పార్టీకే ఓటు వేసి గెలిపించాలని సూచించారు, ఈ కార్యక్రమంలో బిజెపి మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాము, మండల అధ్యక్షులు బొమ్మరబోయిన సుధాకర్, నాయకులు ఉడుత శ్యామ్, కోట కుమార్, కట్టోజ్ భాస్కర్, జాటోత్ శంకర్, జలగం ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి ఆరు గ్యారెంటీల ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు



పెద్దవంగర, అక్టోబర్ 16, (మనం న్యూస్): పెద్దవంగర మండలంలోని గంట్లకుంట గ్రామంలో గడపగడపకు 6 గ్యారంటీల ప్రచారంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ గౌరవ అధ్యక్షులు ఎండి ముక్తార్ పాష, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముత్తినేని సోమన్న సమక్షంలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను గడపగడపకు ఇంటింటికి ప్రచారం చేశారు, రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారాన్ని చేపట్టడం ఖాయమైందని, ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకే ఓటు వేసి గెలిపించాలన్నారు, అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలను ప్రజలకు నిర్విరామంగా అందిస్తారని హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎరుకల సమ్మయ్య గౌడ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చింతల వెంకన్న, కన్నె సతీష్, ప్రధాన కార్యదర్శి బండి లచ్చయ్య, బండి బుచ్చిరాములు, చెరుకు సత్యం, యూత్ అధ్యక్షులు కన్నే సంతోష్, యూత్ ఉపాధ్యక్షులు చింతల రాకేష్, చెరుకు రాజేష్, ప్రమోద్, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## గుడుంబా కాచినా, విక్రయించినా కఠిన చర్యలు



మరిపెడ, అక్టోబర్ 16, (మనం న్యూస్): ప్రభుత్వ నిషేధిత వ్యాపారాలైన గుడుంబా కాచిన, విక్రయించిన కఠిన చర్యలు తీసుకుంటామని మరిపెడ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజు వ్యాపారులను హెచ్చరించారు. సోమవారం మండలంలోని పురుషోత్తమాయగూడెం ,జర్పుల తండాలలో తొర్రూర్ ఎక్సైజ్ సిబ్బంది మరిపెడ పోలీసుల ఆధ్వర్యంలో సంయుక్తంగా గుడుంబా స్థావరాల పై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 1800 లీటర్ల బెల్లం పానకాన్ని ద్వంసం చేసి 60 లీటర్ల గుడుంబా 3 క్వింటాల నల్ల బెల్లం, 30 కేజీల పట్టికను స్వాధీన పరుచుకుని అందుకు బాధ్యులైన వారిపై కేసు లు నమోదు చేశారు. అనంతరం సిఐ మాట్లాడుతూ ప్రజలు చట్టానికి లోబడి తమ జీవితాలను ప్రశాంతంగా గడుపుకోవాలన్నారు. అక్రమ వ్యాపారాలు అయిన మద్యం, గుడుంబా, గంజాయి, రేషన్ బియ్యం, వ్యాపారాలు చేస్తే సహించేది లేదన్నారు. మీ ప్రాంతాలలో ఇలాంటి అక్రమ వ్యాపారాలు ఎవరు చేసినా ఎంతటి వారు చేసిన పోలీస్ స్టేషన్ కు తెలియజేయాలన్నారు. తెలియజేసిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. మీ ప్రాంతాలలో అపరిచిత వ్యక్తులు ఎవరైనా కనిపిస్తే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలన్నారు. ప్రతి గ్రామంలోనీ ప్రధానమైన సెంటర్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం అన్నారు. ఈ దాడుల్లో తొర్రూర్ ఎక్సైజ్ సిబ్బంది, మరిపెడ ఎస్సైలు పవన్ కుమార్, నిమ్మ తోట జీనాత్ కుమార్ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# పనుల పురోగతిపై నివేదికలు అందచేయాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక

భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 16, (మనంప్రతినిధి): పనుల పురోగతిపై నివేదికలు అందచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో ప్రజావాణి, ఇంజనీరింగ్ పనులు పురోగతి , ఐడిఓసి కార్యాలయంలో బయోమెట్రిక్ హాజరు, అంగన్వాడీ కేంద్రాల్లో రెయిన్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్స్ తదితర అంశాలపై అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి, తగు చర్యల నిమిత్తం ఆయా శాఖల అధికారులకు ఎండార్స్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని ఇంజనీరింగ్ శాఖల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు వారి వారి శాఖాపరంగా చేపట్టిన పనుల పురోగతిపై నివేదికలు అందచేయాలని చెప్పారు. గ్రౌండింగ్ చేసి జరుగుతున్న పనులపై మాత్రమే నివేదికలు అందచేయాలని, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్నందున నూతనంగా ఎలాంటి పనులు చేపట్టడానికి అనుమతి లేదని చెప్పారు. బయోమెట్రిక్ హాజరు తప్పని సరిగా వేయాలని చెప్పారు. కొన్ని శాఖల్లో బయోమెట్రిక్ హాజరుశాతం తక్కువగా నమోదు కావడం పట్ల ఆయా శాఖల అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేసి వివరణ తీసుకోవాలని కలెక్టరేట్ ఏఓకు సూచించారు. ప్రభుత్వ సిబ్బంది తప్పని సరిగా సమయపాలన పాటించాలని చెప్పారు. ప్రతి వారం బయోమెట్రిక్ హాజరుపై సమీక్షా సమావేశం నిర్వహిస్తామని ఆయా శాఖల అధికారులు తప్పనిసరిగా సిబ్బంది ద్వారా బయో మెట్రిక్ హాజరు వేసేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. వర్షపునీటి సంరక్షణకు జిల్లాలో 324 అంగన్వాడీ కేంద్రాల్లో చేపట్టిన ఇంకుడుగుంతల ప్రగతిని సమీక్షించారు. ప్రతి వర్షపు నీటి చుక్కను సద్వినియోగం చేసుకునేందుకు, భూ గర్భ జలాలను పెంచేందుకు చేపట్టిన జల సంరక్షణ చర్యల్లో భాగంగా ఇంకుడు నిర్మాణాలను పూర్తి చేయాలని చెప్పారు. భూమిలోకి ఇంకింప చేసేందుకు తద్వారా భూగర్భ జలాలు పెంపొందించడానికి ఈ చర్యలు సత్ఫలితాలను ఇస్తాయని చెప్పారు. పనుల పురోగతిని యంపిడిఓలను అడిగి తెలుసుకున్న కలెక్టర్ శుక్రవారం తనకు నివేదికలు అందచేయాలని సంబంధిత శాఖ అధికారికి సూచించారు. పూర్తి చేసిన పనులకు యంబిలో నమోదులు చేయాలని చెప్పారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు రాంబాబు, మధుసూదన్ రాజు, డిఆర్డీఓ రవీంద్రనాథ్, అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## తమ్మల్ల దివ్యప్రశాంతికి సావిత్రిభాయి ఫూలే అవార్డు



ఏన్కూరు, అక్టోబర్ 16, (మనం న్యూస్): మండల పరిధిలోని తిమ్మారావుపేట గ్రామంలోని ఓం ఆదిత్య గాయత్రి పాఠశాల ఉపాధ్యాయురాలు తమ్మల్ల దివ్యప్రశాంతి సావిత్రిబాయి పూలే అవార్డుకు ఎంపికయ్యారు. ఆదివారం ఖమ్మంలో జరిగిన కార్యక్రమంలో అతిధుల చేతుల మీదుగా ఆమెకు ఈ అవార్డు అందజేశారు. శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ 20వ వార్షికోత్సవ వేడుకలు, జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు కృషి చేస్తూ, సామాజిక దృక్పథం కలిగి ఉన్న ఉపాధ్యాయురాలు దివ్యప్రశాంతికి ఈ అవార్డు లభించింది. ఈ సందర్భంగా తమ్మల్ల దివ్య ప్రశాంతి మాట్లాడుతూ భారత మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి భాయి పూలే అవార్డు అందుకోవడం తన అదృష్టమని, సమాజంలో మహిళా అక్షరాష్యతను పెంచి వారి అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మ అమరేష్, తెలంగాణ ఇన్కమ్ టాక్స్ కమిషనర్ లావుడ్యా జీవన్ లాల్, నిట్ వరంగల్ ప్రొఫెసర్ ఎన్.వి.ఉమా మహేష్, వరంగల్ ఎస్వీఎస్ విద్యా సంస్థల చైర్మన్ ఎర్రబెల్లి తిరుమలరావు, సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాసంస్థల సిఓఈ, సమన్వయ కర్త కొమ్మిని కిషోర్, ట్రస్మా రాష్ట్ర కోశాధికారి ఎన్.వి. రమణారావు, ట్రస్మా ఖమ్మం జిల్లా అధ్యక్షులు రాంచందర్ రావు, ట్రస్మా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు బండి లక్ష్మణ్, ఎస్ఆర్ఎఫ్ జిల్లా కోఆర్డినేటర్ దాసరి రమేష్, పలు విద్యా సంస్థల కరెస్పాండంట్ లు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుపై పటిష్ట పర్యవేక్షణ ఉండాలి

- జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల

భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 16, (మనం ప్రతినిధి): ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుపై పటిష్ట పర్యవేక్షణ ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయం నుండి ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుపై అన్ని శాఖల అధికారులతోను, వీడియో కాన్ఫరెన్సు ద్వారా తహసిల్దార్లు, యంపిడిఓలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల విధులు కేటాయింపు జిల్లా ట్రెజరీ అధికారి కార్యాలయం నుండి ప్రభుత్వ సిబ్బంది డేటా తీసుకోవాలని చెప్పారు. ఎన్నికల విధులు ఎంతో ప్రధానమైనవని, ఎవరికీ మినహాయింపు లేదని చెప్పారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి డిసెంబర్ 5 వ తేదీ వరకు అమల్లో ఉంటుందని చెప్పారు. 24 గంటలు పటిష్ట ఎన్నికల ప్రవర్తనా నియమావళిపై నిరంతర పర్యవేక్షణ చేయాలని చెప్పారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో భాగంగా ప్రభుత్వ కార్యాలయాల్లోను , ప్రభుత్వ ఆస్తులపై ఉన్న రాజకీయ పార్టీల పోస్టర్లు, ఫోటోలను, ఫ్లెక్సీలను తొలగించాలని చెప్పారు. సెక్టోరియల్ అధికారులుగా విధులు కేటాయించిన సిబ్బంది వారి వారి పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాలను సందర్శించి వసతులను పర్యవేక్షణ చేయాలని చెప్పారు. ఎక్కడైనా లోటుపాట్లుంటే తక్షణమే నియోజకవర్గ రిటర్నింగ్ అధికారుల దృష్టికి తీసుకురావాలని చెప్పారు. ప్రతి పో లింగ్ కేంద్రంలో ర్యాంపులు, వీల్చైర్లు, మంచినీరు, విద్యుత్, మరుగుదొడ్డి సౌకర్యాలు ఎన్నికల సంఘ నియమ నిబంధనల ప్రకారం ఖచ్చితంగా ఉండాలని చెప్పారు. పోలింగ్ కేంద్రాల్లో కనీస మౌలికసదుపాయాలు కల్ప నలో ఏ మాత్రం నిర్లక్ష్యం వహించినా చర్యలు తప్పవని ఆమె హెచ్చరిం చారు. ఏర్పాట్లులో చివరి నిమిషం వరకు వేచి ఉండొద్దని చెప్పారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు రాంబాబు, మధుసూదన్రాజు, డిఆర్డీఓ రవీంద్రనాథ్, ఎన్నికల ప్రవర్తనా నియమావళి పర్యవేక్షణ నోడల్ అధికారి జడ్పి సిఈఓ విద్యాలత, అన్ని శాఖల జిల్లా అధికారులు, అన్ని మండలా ల తహసిల్దార్లు, యంపిడిఓలు తదితరులు పాల్గొన్నారు.



# రానున్నది ఇందిరమ్మ రాజ్యమే

- కాంగ్రెస్ పథకాలు కాపీ కొట్టారు
- జెడ్పీ ఛైర్మన్ కోరం కనకయ్య

ఇల్లందు, అక్టోబర్ 16, (మనం న్యూస్): రానున్నది ఇందిరమ్మ రాజ్యమేనని, కాంగ్రెస్ పథకాలు కాపీ కొట్టి బిఆర్ఎస్ నేతలు మ్యానిఫెస్టో విడుదల చేశారని జెడ్పీ ఛైర్మన్ కోరం కనకయ్య విమర్శించారు. ఇల్లందు పట్టణంలో గల జెడ్పీ ఛైర్మన్ క్యాంపు కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోని పోలిన హామీలను అమలు చేస్తామని ముఖ్యమంత్రి కెసీఆర్ ప్రకటించడం నిజంగా హాస్యాస్పదమన్నారు. గడిచిన నాలుగున్నరేండ్లలో ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు చేయలేదని,, పేదలకు మాత్రం సన్నబియ్యం పంపిణీ చేస్తామనడం హాస్యాస్పదమన్నారు. రాష్ట్రంలో డబుల్,బెడ్రూంల ఊసేలేదని, దళితబంధు పేరిట దగా చేస్తున్నారని, గృహలక్ష్మి పథకం కింద పక్కా గృహాలు వస్తాయన్న నమ్మకంతో నిరుపేదలు ఉన్న గృహాలు కూడా కూల్చుకుని దిక్కుతోచని స్థితిలో ఉన్నారని అన్నారు. గడిచిన తొమ్మిదిన్నర యేండ్లలో రాష్టంలో నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటాయని, బీఆర్ఎస్ పాలనలో సామాన్యుడి మనుగడ ప్రశ్నార్థకంగా మారిందన్నారు. పేదల సంక్షేమం కోసం ఏనాడూ గుర్తుకు రాని పథకాలు ఎన్నికల నాటికి ప్రవేశపెట్టి, కనీసం రాష్ట్ర మంత్రులను కానీ, ఎమ్మెల్యే లకు గానీ అందుబాటులో ఉండకుండా కేవలం ప్రగతిభవన్ కే పరిమితం అయి,నేడు ఎన్నికలు సమీపిస్తుండటంతో రాష్ట్రమంతటా సభలు, సమావేశాలు నిర్వహించి ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తూ, హడావుడి చేసి మూడోసారి గద్దెనెక్కటానికి తాపత్రయం పడుతున్నా రాష్ట్ర ప్రజలు మిమ్మల్ని నమ్మెందుకు సిద్ధంగా లేరని అన్నారు. రానున్న రోజుల్లో అటు కేంద్రంలో, ఇటు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టనుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ, మండల అధ్యక్షులు దొడ్డా డానియెలు, పులి సైదులు, పట్టణ, మండల ప్రధాన కార్యదర్శులు మహ్మద్ జాఫర్, అరెం కిరణ్,మున్సిపల్ మాజీ ఛైర్మన్. అనసూర్య, సర్పంచులు పాయం స్వాతి, కల్తీ పద్మ, పాయం లలిత,ఎంపీటీసీలు మండల రాము, పూనెం సురేందర్,పాయం కృష్ణప్రసాద్, తాటి యశోద,ఉప సర్పంచ్ తాటి రాంబాబు,వార్డు సభ్యులు ఊరుగొండ ధనుంజయ్, బానోత్ రాంబాబు,పట్టణ, మండల ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మానవీయ కోణంలో స్పందించిన కొత్తగూడెం డిఎస్పి రెహమాన్



భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 16, (మనంప్రతినిధి): సాధారణంగా పోలీస్ అధికారులు కఠినంగా ఉంటారని ప్రజలు అనుకుంటూ ఉంటారు. కానీ తమ 24 గంటల విధి నిర్వహణలో నిత్యం ఎన్నో విషయాలలో, స్వయంగా నిర్వర్తించాల్సిన బాధ్యతలలో తలమునకలై ఉంటూ కూడా ప్రజలకు సేవలు అందించడంలో అన్నివేళలా సిద్ధంగానే ఉంటారు. తలకు మించిన బాధ్యతలు నిర్వహిస్తూ కూడా సహనంతో ప్రజలకు సేవ చేసేందుకు అధికారులు విసుగు ప్రదర్శించకుండా సేవలందించడం కత్తి మీద సామే. ఇలా ఏదో ఒక విషయంలో అసహనం ప్రదర్శిస్తే అది పతాక శీరికల దాకా వెళుతుంది. కానీ విధులలో భాగంగా తమ 24 గంటల సేవలో కూడా ప్రజలకు తమ సేవలను అందించడంలో శాయశక్తుల ప్రయత్నిస్తూనే ఉంటారు. అలాంటి సందర్భమే కొత్తగూడెం డిఎస్పీ కార్యాలయంలో సోమవారం చోటుచేసుకుంది. సోమవారం కొత్తగూడెం డిఎస్పి కార్యాలయంలో ఓ దివ్యాంగురాలు కొత్తగూడెం డిఎస్పికి ఫిర్యాదు చేయడానికి వచ్చిందనే విషయాన్ని తెలుసుకున్న డిఎస్పి రెహమాన్ తన ఛాంబర్ నుండి బయటకు వచ్చి దివ్యాంగురాలు వద్దకే వెళ్లి ఆమె ఫిర్యాదును స్వీకరించారు. అనంతరం బాధితురాలి బాధను ఓర్పుగా విని ఆమెకు చట్టపరంగా న్యాయం జరిగేందుకు సహకరిస్తానని హామీనిచ్చారు. ఈ సంఘటనతో ఉన్నత స్థాయి పోలీసు అధికారులు కూడా సామాన్యుల బాధలకు మానవీయ కోణంతో స్పందిస్తారని పలువురు డిఎస్పి రెహమాన్ను అభినందిస్తున్నారు.

## గెలిచే స్థానాలను వదులుకోం

- కాంగ్రెస్ నాయకులకు రేవంత్ రెడ్డి హామీ



భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 16, (మనం ప్రతినిధి): కొత్తగూడెం నియోజకవర్గ స్థానాన్ని కాంగ్రెసు పార్టీ అభ్యర్థికే కేటాయించనున్నట్లు టిపిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి హామీ ఇచ్చినట్లు కాంగ్రెస్ నాయకులు వూకంటి గోపాలరావు, ఆళ్ళ మురళిలు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. గత కొన్ని రోజులుగా వివిధ మాధ్యమాలలో కొత్తగూడెం ఎమ్మెల్యే సీటు పొత్తులలో వామపక్షాలకు కేటాయిస్తున్నారని, మాధ్యమాలలో విపరీతంగా ప్రసారం అవుతున్న వార్తల్లో నిజం లేదని, కాంగ్రెస్ పార్టీ అధిష్టానం స్పష్టం చేసిందని, ఈ విషయంపై స్పష్టత రాలేదు. కాబట్టి ఎవరు కూడా దయచేసి ఆవేదన చెందవద్దని రేవంత్ రెడ్డి హామీనిచ్చినట్లు నాయకులు స్పష్టం చేశారు. టిపిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి కొత్తగూడెం నియోజకవర్గం సీటు కాంగ్రెస్ పార్టీకే కేటాయించ బడుతుందని హామీ ఇవ్వడం జరిగిందని ఈ విషయంలో కాంగ్రెస్ కార్యకర్తలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వూకంటి గోపాలరావు, ఆళ్ళ మురళి, ఆకునురి కనక రాజు, నాగేంద్ర త్రివేది బొదసు కనక రాజు, మైనారిటీ జిల్లా ఆర్గనైజర్ సెక్రెటరీ ఎండీ ఖలీల్, కుంచం వెంకటేష్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి అభిమానులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం అసెంబ్లీ సీటు కాంగ్రెస్ పార్టీకే కేటాయించాలి

- జిల్లా అధ్యక్షుడు పొదెం వీరయ్యను కలిసిన నాయకులు



భద్రాచలం, అక్టోబర్ 16, (మనం న్యూస్): భద్రాద్రికొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య ని కొత్తగూడెం నియోజక వర్గంలోని అన్ని మండల, పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు అందరం కలసి కొత్తగూడెం నియోజక వర్గ కాంగ్రెస్ టిక్కెటుకి పోత్తుల్లో భాగంగా సిపిఐ పార్టీకి కేటాయించ వద్దని కోరారు. బలమైన కాంగ్రెస్ పార్టీ ఓటింగ్ వున్న నియోజకవర్గాన్ని వదులు కోవద్దని, ఖమ్మం, మహబాబాబాద్ పార్లమెంటు నియోజక వర్గాలలో ఉన్నటువంటి 4 జనరల్ స్థానాల్లో 3 సానాలను ఓసిలకు కేటాయించనున్నారని, కొత్తగూడెం నియోజక వర్గంలో బీసీ సామంజిక వర్గ ఓట్లు అధిక శాతం ఉన్న నియోజకవర్గ అధిష్టానం ఆలోచించి, కొత్తగుడెం నియోజన వర్గాన్ని కాంగ్రెస్ తరుపున బీసీ వ్యక్తికి ప్రకటించాలని కోరారు. కలసినవారిలో శాంతయ్య, వీరయ్యచౌదరి. కొత్తగూడెం, పాల్వంచ పట్టణ నాయకులు మల్లికార్జున రావు, అర్జున్, నూకల రంగారావు మండల కాంగ్రెస్' అధ్యక్షుడు, చింతలుపుడి రాజు శేఖర్ లక్ష్మీదేవి పల్లి మండల అద్యక్షుడు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే సత్యవతి కన్నుమూత



భద్రాచలం, అక్టోబర్ 16, (మనం న్యూస్): ఎన్నికల వేళ రాష్ట్రంలో తీవ్ర విషాదం నెలకొంది. భద్రాచలం మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నాయకురాలు కుంజా సత్యవతి కన్నుమూశారు. నిన్న అర్ధరాత్రి భద్రాచలంలోని ఆమె నివాసంలో తీవ్రమైన ఛాతి నొప్పి వచ్చింది. దీంతో కుటుంబ సభ్యులు ఆసుప త్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో తుదిశ్వాస విడిచారు. ఆమె మృతిపట్ల ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని నేతలు దిగ్భ్రాంతికి గురయ్యారు. బీజేపీ నేతలు, కార్యకర్తలు సంతాపం తెలిపారు. సత్యవతి 2009 ఎన్నికల్లో భద్రాచలం నుంచి కాంగ్రెస్ ఎమ్మెల్యేగా గెలిచారు. వైఎస్ మరణానంతరం వైఎస్సార్సీపీలో చేరారు. కొన్నాళ్ల తరువాత మళ్లీ కాంగ్రెస్లోకి వెళ్లారు. కొంతకాలం నుంచి ఆ పార్టీతోనూ, ఇతర ఏ పార్టీతోనూ సంబంధం లేకుండా ఉన్నారు. చివరకు బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. బిజెపిలో రాష్ట్ర కార్యదర్శిగా కొనసాగుతున్నారు. ఆమె మృతి పట్ల భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం వెంకట్రావు, సిపిఐ పార్టీ రావులపల్లి రాంప్రసాద్, సిపిఎం పార్టీ నాయకులు మచ్చ వెంకటేశ్వర్లు, గడ్డం స్వామి, ఎంబి నర్సారెడ్డి, టిడిపి నాయకులు కొడాలి శ్రీనివాస్, అజీమ్, ఉపాధ్యాయ సంఘం నాయకులు దొనకొండ శ్రీనివాసరావు, గాదే మాధవరెడ్డి, బిజెపి నాయకులు ఆవుల సుబ్బా రావు రామ్మోహన్ రావు, నాగబాబు, ఇతర నాయకులు ఆమె భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.



## సెర్ఫ్ ఉద్యోగుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా జర్పుల



ఏన్కూరు, అక్టోబర్ 16, (మనం న్యూస్): తెలంగాణ గ్రామీణ అభివృద్ధి ఉద్యోగుల సంక్షేమ సంఘం (సెర్ఫ్) జిల్లా ఉపాధ్యక్షుడుగా ఏన్కూరు మండలం గార్లఒడ్డు గ్రామానికి చెందిన జర్పుల వెంకటేశ్వర్లను ఎన్నుకున్నారు. ఖమ్మంలో జరిగిన గ్రామీణ అభివృద్ధి ఉద్యోగుల సంక్షేమ సంఘం జనరల్ బాడీ సమావేశంలో జర్పుల వెంకటేశ్వర్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్ష, కార్యదర్శులతో పాటు గౌరవ అధ్యక్షులను, కోశాధికారిని, సహాయ కార్యదర్శిలను, ప్రచార కార్యదర్శులను, సలహాదారులను, మహిళా కన్వీనర్, మహిళ కో-కన్వీనర్లను ఎన్నుకున్నారు. గ్రామీణాభివృద్ధి ఉద్యోగుల సంక్షేమానికి తాను శాయశక్తులా కృషి చేస్తానని జిల్లా ఉపాధ్యక్షునిగా ఎంపికైన జర్పుల వెంకటేశ్వర్లు అన్నారు. ప్రస్తుతం వెంకటేశ్వర్లు ఏన్కూరు మండలంలో కమ్యూనిటీ కోఆర్డినేటర్గా విధులు నిర్వహిస్తున్నారు.

## సర్వేపల్లి రాధాకృష్ణన్ అవార్డు అందుకున్న సాయి ప్రవీణ్



కారేపల్లి రూరల్, అక్టోబర్ 16, (మనం న్యూస్): కారేపల్లి గ్రామంలో లిటిల్ స్టార్స్ కరస్పాండెంట్ యర్రా సాయి ప్రవీణ్ సర్వేపల్లి రాధాకృష్ణ అవార్డు ఆదివారం ఖమ్మం లో జరిగిన కార్యక్రమంలో అందుకున్నారు. శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ 20వ వార్షికోత్సవ వేడుకలు, జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సమాజ శ్రేయస్సు కొరకు నిరంతరం శ్రమిస్తూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్ కొరకు కృషి చేస్తూ సామాజిక దృక్పథం కలిగినందుకు గాను ఈ అవార్డును అందుకున్నారు. అవార్డుని ఆదివారం ఖమ్మం పట్టణం దానవాయిగూడెం లో గల శ్రీ. వెంకటేశ్వర ఫంక్షన్ హాల్లో ఎస్ఆర్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మ అమరేష్, తెలంగాణ ఇన్కమ్ టాక్స్ కమిషనర్ లావిడియ జీవన్ లాల్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ తనకు అవార్డు రావడం సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో నిట్ వరంగల్ ప్రొఫెసర్ ఎన్.వి. ఉమా మహేష్, వరంగల్ ఎస్.వి.ఎస్. విద్యా సంస్థల చైర్మన్ ఎర్రబెల్లి తిరుమలరావు, సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాసంస్థల సిఓఈ సమన్వయ కర్త కొమ్మిని కిషోర్, ట్రస్మా రాష్ట్ర కోశాధికారి ఎన్. వి. రమణారావు, ట్రస్మా ఖమ్మం జిల్లా అధ్యక్షులు రాంచందర్ రావు, ట్రస్మా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు బండి లక్ష్మణ్, ఎస్.ఆర్.ఎఫ్ జిల్లా కోఆర్డినేటర్ దాసరి రమేష్ మరియు రాష్ట్రంలో పలు విద్యా సంస్థల కరెస్పాండంట్లు తదితరులు పాల్గొన్నారు.

## సెర్ఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పెద్దపాక ఏకగ్రీవ ఎన్నిక



నేలకొండపల్లి, అక్టోబర్ 16, (మనం న్యూస్): తెలంగాణ గ్రామీణ అభివృద్ధి ఉద్యోగుల సంక్షేమ (సెర్ఫ్) సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా నేలకొండపల్లి మండల సెర్ఫ్ కమ్యూనిటీ కోఆర్డినేటర్గా పని చేస్తున్న పెదపాక వెంకటేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తెలంగాణ గ్రామీణ అభివృద్ధి ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా జనరల్ బాడీ సమావేశం జిల్లా బీసీ జేఏసీ కార్యాలయంలో సోమవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న కాలంలో తెలంగాణ గ్రామీణ అభివృద్ధి ఉద్యోగుల సంక్షేమ సంఘం తరపున ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తనవంతు బాధ్యతగా కృషి చేస్తానన్నారు. గ్రామీణ ప్రాంతాలలో మహిళల ఆర్థిక అభివృద్ధి సాధించేందుకు, అన్ని రంగాలలో రాణించేందుకు అవసరమైన చైతన్యాన్ని పెంచేందుకు పని చేయనున్నట్లు తెలిపారు. తనపై నమ్మకంతో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నందుకు ఉద్యోగస్తులందరికీ ఆయన కృతజ్ఞతలు తెలియజేయశారు. పెదపాక వెంకటేశ్వరరావు ఏకగ్రీవ ఎన్నిక పట్ల పలువురు అభినందనలు తెలిపారు.

# ఎన్నికల నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలి

- కలెక్టర్ విపి గౌతమ్



ఖమ్మం, అక్టోబర్ 16, (మనం బ్యూరో): ఎన్నికల నియమ నిబంధనలపై అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. సోమవారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఏఎల్ఎంటి, ఏఆర్ఓ లకు ఎన్నికల ప్రక్రియలో అర్హత, అనర్హత, నామినేషన్ స్క్రూటిని, విత్ డ్రాయల్స్, గుర్తుల కేటాయింపుపై నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అధికారులు ఎన్నికల ప్రతి ప్రక్రియలో జాగ్రత్తలు వహించి, సమర్ధవంతంగా విధులు చేపట్టాలన్నారు. ఎన్నికల కమిషన్ సూచించిన మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలన్నారు. నామినేషన్ స్క్రూటిని ప్రక్రియ ఎంతో కీలకమయినదని, నిబంధనల మేరకు పూర్తి చేయాలన్నారు. ప్రతిపాదిత వ్యక్తి, ఆయా నియోజకవర్గంలో ఓటు హక్కు కలిగి ఉండాలన్నారు. గుర్తింపు పొందిన జాతీయ, రాష్ట్రీయ, గుర్తింపు పొందని పార్టీల విషయమై మార్గదర్శకాల మేరకు నడవాలన్నారు. ఎస్సి, ఎస్టీ రిజర్వ్ స్థానాల్లో అభ్యర్థి ఆయా వర్గానికి చెందినవారై ఉండాలన్నారు. ప్రతి దశలో ఎలాంటి తప్పిదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అధికారులకు నామినేషన్ స్క్రూ టిని, గుర్తుల కేటాయింపు తదితరాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, శిక్షణా సహాయ కలెక్టర్ మయాంక్ సింగ్, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, జిల్లా ఉపాధి కల్పనాధికారి శ్రీరామ్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ మదన్ గోపాల్, కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ రాంబాబు, ఏఎల్ఎంటి, ఏఆర్ఓ లు తదితరులు పాల్గొన్నారు.

## వేముల వీరేశం రాకతో కాంగ్రెస్ పార్టీకి బలం చేకూరింది

- కేసీఆర్ లా మాకు పిట్టకథలు చెప్పలేం
- కేసీఆర్ కు మస్తి ఎక్కి కాంగ్రెస్ పార్టీ నీ అంటున్నడు
- ఎంపీ కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి విమర్శలు

నల్లగొండ, అక్టోబర్ 16, (మనం న్యూస్): నల్లగొండ జిల్లా నార్కట్ పల్లిలోని టెల్ వివేరా లో ఎంపీ కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి సమక్షంలో 200 మంది బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు.వారికి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. వేముల వీరేశం రాకతో కాంగ్రెస్ పార్టీకి బలం చేకూరిందన్నారు. కేసీఆర్ లాగా మాకు పిట్టకథలు చెప్పి ప్రజలను మాయ చేయరాదని, సోనియా గాంధీ ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రంను ఇచ్చిందన్నారు. కేసీఆర్ కు మస్తి ఎక్కి కాంగ్రెస్ పార్టీ నీ బేకర్ పార్టీ అంటుండని, 45 రోజుల తర్వాత ప్రగతి భవన్ ఖాళీ చేయాలి కేసీఆర్ అంటూ వెంకట్ రెడ్డి వ్యాఖ్యానించారు. అంతేకాకుండా. మహిళా ప్రజాప్రతినిధులను ఇబ్బందులకు గురి చేశాడు నకిరేకల్ ఎమ్మెల్యే లింగయ్య అని, ఒక్క ఓటుకు 5 వేలు డబ్బులు ఇస్తారు బీఆర్ఎస్ పార్టీ నాయకులు వారు ఇచ్చిన డబ్బులు తీసుకోనీ ఓటు మాత్రం కాంగ్రెస్ పార్టీ కే వేయాలని వెంకట్‌రెడ్డి అన్నారు. వచ్చే ఎన్నికల్లో 70 సీట్లలో గెలిచి, ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని కోమటిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. రాబోయే సెకండ్ లిస్ట్ లోనూ బీసీలకు పెద్దపీట వేస్తామని, కేసీఆర్ కంటే 4 సీట్లు ఎక్కువే ఇస్తామన్నారు. టికెట్లు రానోళ్లు నిరాశ చెందవద్దు. అందరి ఉమ్మడి లక్ష్యం తెలంగాణలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడమే. అందు కోసం అందరూ కలసికట్టుగా పని చేయాలి అని పిలుపునిచ్చారు. కష్టపడి జెండాలు మోసిన అందరికీ పదవులు దక్కుతాయన్నారు.

## భారీగా బంగారం, వెండి ఆభరణాల పట్టివేత

- 27.540 కిలోల బంగాం.. 15.650 కిలోల వెండి వస్తువులు స్వాధీనం

హైదరాబాద్, అక్టోబర్ 16, (మనం న్యూస్): మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో భారీగా బంగారం, వెండి ఆభరణాలను పోలీసులు పట్టుకున్నారు. సోమవారం మియాపూర్ ఎక్స్ రోడ్డు వద్ద పోలీసులు తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో అక్రమంగా తరలిస్తున్న 27.540 కిలోల బంగారం, 15.650 కిలోల వెండి వస్తువులు పట్టుకున్నారు. పట్టుబడ్డ బంగారం, వెండి ఆభరణాలకు బిల్లులు చూపక పోవడంతో వాటిని పోలీసులు సీజ్ చేశారు. బంగారం, వెండి ఆభరణాలు తీసుకెళ్తున్న ముగ్గురు వ్యక్తులను మియాపూర్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కాగా రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులో ఉండడంతో వాహన తనిఖీలు వితంగా జరుగుతున్నాయి. సరైన ఆధారాల్లేకుండా తరలిస్తున్న నగదు, బంగారంతోపాటు అక్రమంగా నిల్వ చేసిన, తరలిస్తున్న మద్యాన్ని పోలీసులు ఎక్కడికక్కడ సీజ్ చేస్తున్నారు. ఇందులో భాగంగా కారు సీటు కింద దాచిపెట్టి తరలిస్తున్న రూ.3.04 కోట్లు నగదును నల్లగొండ జిల్లా పోలీసులు సినీఫక్కీలో పట్టుకున్నారు. ఆదివారం ఉదయం ఐదున్నర గంటల ప్రాంతంలో టోల్‌గేట్ వద్ద పోలీసులు వాహన తనిఖీలు చేస్తుండగా ఓ కారు తప్పించుకుని అతివేగంగా మిర్యాలగూడ వైపు దూసుకెళ్లింది. ఆ కారును అడ్డుకునేందుకు ఈదలగూడ జంక్షన్ వద్ద యత్నించిన మిర్యాలగూడ పోలీసుల విఫలయ్యారు. అయితే, వాడపల్లి అంత రాష్ట్ర సమీకృత చెక్‌పోస్టు దగ్గర పోలీసులు ఆ కారును పట్టుకున్నారు. అందులో తనిఖీ చేయగా కారు ముందుభాగంలోని సీటు కింద గుట్టుగా దాచిన రూ.3.04కోట్లను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. కారులో ఉన్న గుజరాత్‌కు చెందిన విపుల్‌కుమార్, అమర్‌సిన్హాజాను అదుపులోకి తీసుకున్నారు. కాగా, ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఆదివారం వేర్వేరు చోట్ల మొత్తం రూ.3,14,58,300 నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిర్మల్‌జగిత్యాల జిల్లాల సరిహద్దు చెక్‌పోస్టు వద్ద చేపట్టిన తనిఖీల్లో ఓ కారులో గుర్తించిన రూ.1.44 లక్షలను స్వాధీనం చేసుకున్నారు. అలాగే దస్తురాబాద్ మండలం మున్యాల్ గ్రామంలో బెల్టు షాపులపై దాడి చేసి 15.55 లీటర్ల మద్యాన్ని సీజ్ చేశారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం శేరిగూడ వద్ద రెండు కార్లలో 53 తులాల బంగారం పట్టుబడింది. చేవెళ్ల మండలం అంతారం స్టేజీ వద్ద తనిఖీల్లో ఓ కారులో తరలిస్తున్న రూ.2లక్షలు పట్టుకున్నారు. ఇక, కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో వాహన తనిఖీల్లో పోలీసులు రూ.2.01 లక్షలు పట్టుకున్నారు. మంచిర్యాల జిల్లాలో రూ.లక్ష, పెద్దపల్లి జిల్లాలో రూ.60 వేల నగదు స్వాధీనం చేసుకున్నారు.

ఇక, హైదరాబాద్, రాయ దుర్గం పోలీసులు శనివారం రాత్రి చేపట్టిన తనిఖీల్లో భాగంగా రూ.51లక్షల నగదు, రూ.లక్ష విలువైన మద్యం సీసాలు సీజ్ చేశారు. నేరేడ్‌మెట్ పోలీసులు శనివారం అర్ధరాత్రి ఓ ద్విచక్రవాహనదారుడి వద్ద రూ.3,40,000 గుర్తించి సీజ్ చేశారు. కాగా, గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 14వ తేదీ ఉదయం 6 గంటల నుంచి 15వ తేదీ ఉదయం 6 గంటల వరకు చేపట్టిన తనిఖీల్లో రూ.39.49 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నామని జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్ తెలిపారు.

# సంపద సృష్టించడం.. ప్రజలకు పంచడం

(మొదటిపేజి తరువాయి)

మైండ్ బ్లాంక్ అయిందని ఎద్దేవా చేశారు కవిత. కాంగ్రెస్ ఇచ్చిన గ్యారెంటీలో టిష్యూ పేపర్లని ఆరోపించారు. గ్యారెంటీ లేని హామీలతో ప్రజలను మభ్యపెట్టలేరని అభిప్రాయపడ్డారు. అలాంటి గ్యారెంటీలు పట్టుకొని ప్రమాణాలు చేయడానికి రమ్మని సవాల్ చేయడం హాస్యాస్పద మన్నారు. సంపద సృష్టిస్తూ దాన్ని ప్రజలకు పంచడంలో దేశానికే తెలంగాణ రోల్‌మోడల్‌గా నిలిచిందన్నారు కవిత. 2014తో పోల్చుకుంటే తెలంగాణ తలసరి ఆదాయం రూ. 3 లక్షల 15 వేలకు చేరిందన్నారు. ఈ ఎన్నికల్లో కారు జోరు కొనసాగుతుందని ధీమా వ్యక్తం చేశారు. అధికారంలో ఉన్న పార్టీ అన్ని లెక్కలను సరి చూసుకొని సాధ్యాసాధ్యాలను బేరీజు వే సుకొని హామీలు ఇస్తుందన్నారు ఎమ్మెల్సీ కవిత. ఇందులో ఆర్థిక క్రమశి క్షణ, రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కలిసి ఉంటాయన్నారు. కానీ ప్రజ లను మోసం చేయాలని గెలిస్తే చాలాన్న ఉద్దేశంతో ప్రతిపక్షాలు నోటికు వచ్చిన హామీలు గుప్పిస్తాయని విమర్శించారు. బీఆర్ఎస్ మేనిఫెస్టో చిత్తుకాగితంతో సమానమన్న రేవంత్ వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి గొప్ప హామీలు బీఆర్ఎస్ ఇస్తుందని కాంగ్రెస్ ఊహించలేదని అందుకే నోటికి వచ్చినట్టు మాట్లాడుతున్నారని ఫైర్ అయ్యారు కవిత. అసలు చిత్తుకాగితం ఎవరిదో ప్రజలు తేలుస్తారని అభిప్రాయపడ్డారు. ఇప్పటకే నోటికి వచ్చినట్టు హామీలు ఇచ్చి కర్ణాటకలో అధికారంలోకి వచ్చారని అక్కడ వాటిని అమలు చేయలేక చేతులు ఎత్తేస్తున్న వార్తలను నిత్యం వింటున్నామన్నారు. కాంగ్రెస్ చేస్తున్న తప్పులను వదిలేసి అమరవీరుల స్థూపం దగ్గర ప్రమాణాలు చేద్దామని పిలువడం ఎంత వరకు కరెక్టని కవిత ప్రశ్నించారు. అసలు రేవంత్‌కు ఆ స్థాయి లేదని విమర్శించారు. తెలంగాణలో అమరవీరుల మరణాలకు కాంగ్రెస్ కారణం కాదా అని నిలదీశారు. అమరులపై అంత ప్రేమ ఉంటే రాహుల్ గాంధీతో స్థూపం వద్ద ప్రమాణం చేయించాలని సవాల్ చేశారు. అప్పుడైనా కాంగ్రెస్ చేసిన పా పాలు కొంతైనా పోతాయని అభిప్రాయపడ్డారు. అబద్దాలు చెప్పడంలో కాంగ్రెస్‌ను బీజేపీ బీట్‌అవుట్ చేసిందన్నారు కవిత. 2014లో ఇచ్చిన హా మీలనే ఇంత వరకు బీజేపీ అమలు చేయాలదని విమర్శించారు. ఒక్కొక్కరి ఖాతాల్లో రూ. 15 లక్షలు వేస్తాం, ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన వాళ్లు వాటి సంగతే పట్టించుకోవడం లేదని ఆరోపించారు. తెలంగాణలో మాత్రం తాము చెప్పిన హామీలను 99 శాతానికిపైగా అమలు చేశామన్నారు కవిత. రెండు లక్షలకుపైగా ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని, ప్రైవేటు రంగంలో 30 లక్షల ఉద్యోగాలు ఇచ్చామని తెలిపారు. విభజన చట్టంలో పెట్టిన వాటిని కూడా అమలు చేయలేకపోయారని బీజేపీపై విరుచుకుపడ్డారు కవిత. వాటికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అందుకే తెలంగాణలో బీజేపీకి డిపాజిట్లు రావడం లేదన్నానారు. 2018 ఎన్నికల్లో 105 స్థానాలాల్లో డిపాజిట్లు పోతే. ఈసారి 119 స్థానాల్లో డిపాజ్లు గల్లంతు అవుతాయని ఎద్దేవాచేశారు.

# గ్రామాల్లో అభివృద్ధి ఎక్కడ?

- బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి యెర్రా కామేష్
- మన కొత్తగూడెం-మన కామేష్ ప్రారంభం
- ఎవరు గెలిచినా అభివృద్ధి శూన్యం
- వలస వాదులకు ఓటు ద్వారా బుద్ధి చెప్పండి



భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 16, (మనంప్రతినిధి): నియోజకవర్గంలోని మారుమూల గ్రామాల్లో అభివృద్ధి శూన్యమని బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి యెర్రా కామేష్ అన్నారు. సోమవారం మన కొత్తగూడెం-మన కామేష్ పేరుతో నియోజకవర్గంలో రేగులగూడెం, మామిడి గూడెం, చంద్రలగూడెం, మల్లారం గ్రామాల్లో ఇంటి ఇంటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ముందుగా పూలే, అంబెడ్కర్, కాన్షిరాంల చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కామేష్ మాట్లాడుతూ, స్వాత్రంత్రం వచ్చి 76 యేండ్లు గడుస్తున్నా నేటికి నియోజకవర్గంలో కనీస అవసరాలైన ఇండ్లు లేవని, ప్రజలు తడికలతో కట్టుకున్న ప్రహరీలతో జీవనం సాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎవరు ఎమ్మెల్యేగా గెలిచినా మౌలిక సదుపాయాలైన ప్రజలకు త్రాగునీరు, విద్యుత్, డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. ఈసారి ఎన్నికలు స్థానికులకు-వలస వాదులకు మధ్య జరుగుతున్న పోరుగా వర్ణించారు. ఎమ్మెల్యేలుగా పోటీ చేస్తున్న అవినీతి పరులను ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గ అభివృద్ధి బీఎస్పీతోనే సాధ్యమని ఈ గడ్డ మీద పుట్టిన బిడ్డగా ఆశీర్వదించాలని కోరారు. ఈకార్యక్రమంలో మండల,పట్టణ అధ్యక్షులు కాటబోయిన వసుంధర, కోళ్ళపూడి ప్రవీణ్ కుమార్,జిల్లా మహిళా అధ్యక్షురాలు బండి రమణి, అసెంబ్లీ మహిళా అధ్యక్షురాలు కేతిని కుమారి, ఎర్రంశెట్టి రాజేశ్వరి,ఏడెల్లి మర్థమ్మ తదితరులు పాల్గొన్నారు.

# బంగారు తెలంగాణ కాదు.. తాగుబోతుల తెలంగాణ

- పాత మెనిఫెస్టోలో ఇంటికో ఉద్యోగం ఇవ్వలే
- కేసీఆర్ వాయిస్ సల్లబడ్డది
- కేంద్ర నిధులతోనే జాతీయ రహదారి
- ప్రజల జీవితాలను అంగట్లో పెడుతున్న బీఆర్ఎస్
- ఏ టీమ్, బీ టీమ్‌లుగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు
- బీజేపీ నాయకురాలు కర్ణకంటి మంజులారెడ్డి



హుస్నాబాద్, అక్టోబర్ 16, (మనం న్యూస్): బంగారు తెలంగాణ కాదు. తాగుబోతుల తెలంగాణగా రాష్ట్రాన్ని కేసీఆర్ సర్కార్ మార్చారని బీజేపీ నాయకురాలు కర్ణకంటి మంజులారెడ్డి విమర్శించారు. పట్టణ కేంద్రంలోని ఆమె కార్యాలయంలో సోమవారం బీజేపీ నాయకులతో కలిసి ఆమె మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంజులారెడ్డి మీడియాతో మాట్లాడుతూ గత ఎన్నికల్లో ప్రకటించిన మెనిఫెస్టోలో ఇంటికో ఉద్యోగం రాలేదని, నిరుద్యోగ భృతి ఇవ్వలేదని ఆమె మండిపడ్డారు. ప్రస్తుతం ప్రకటించిన మెనిఫెస్టోలో అంగన్ వాడీలు, ఆశా కార్యకర్తలకు ఆశ లేదన్నారు. ఏటీమ్‌గా కాంగ్రెస్, బీ టీమ్‌గా బీఆర్ఎస్‌లు పని చేస్తున్నాయని ఆమె ఆరోపించారు. ప్రజల జీవితాలను బీఆర్ఎస్ అంగట్లో పెట్టి అమ్ముతున్నారంటూ ఆమె ధ్వజమెత్తారు. కేసీఆర్ వాయిస్ సల్లబడ్డదని, పైసలిచ్చి జనం తెచ్చుకొని ఆశీర్వాద సభను నిర్వహించుకున్నారని ఆమె ఆరోపించారు. గ్యాస్ సిలిండర్ ధరను కేంద్ర ప్రభుత్వం పెంచిందంటూ ధర్నాలు, అందోళనలు చేసిన బీఆర్ఎస్ రూ.400 లకే సిలిండర్‌ను ఎలా అందిస్తుందంటూ ఆమె ప్రశ్నించారు. కేంద్ర నిధులతోనే ఎల్కతుర్తి-రామాయంపేట జాతీయ రహదారి అవుతుందని స్పష్టం చేసారు. ఇన్ని లక్షల రోడ్లు వేసినం అని చెబుతున్న ఎమ్మెల్యే నిధులు కేంద్రానివో, రాష్ట్రానివో కూడా తెలుసుకోనే పరిస్థితిలో లేడన్నారు. సిద్దిపేట టూ హైదరాబాద్‌కు రైలును కేటాయించిన ఘనత మోడీదే అన్నారు. పేద ప్రజల కోసం నెలకు రూ.320 తో నెల రోజుల పాటు రైలులో ప్రయాణించే వెసులుబాటును కూడా బీజేపీ కల్పించిందన్నారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ బిల్లును అమోదించిన ఘనత మోడీదే అన్నారు. మద్యం తాగి ఎందరో తల్లిదండ్రులు ప్రాణాలు కోల్పోతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేసారు. బెల్ట్‌షాపులతో మాంగళ్యాన్ని కోల్పోతున్నారన్నారు. బీఆర్ఎస్ ప్రజలను మభ్యపెట్టి ఏమీ సాధించలేరన్నారు. ఒక్కసారి బీజేపీకి పట్టం కట్టండి బంగారు తెలంగాణ కాదు భాగ్య తెలంగాణగా మార్చుకుందమన్నారు. గల్లీ గల్లీకో బెల్ట్‌షాపుతో అపవిత్రం అయ్యిందని అధికారంలోకి వచ్చిన తర్వాత గంగ నీళ్లతో రాష్ట్రాన్ని ప్రక్షాళన చేసుకుందమన్నారు. ఈ సమావేశంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్‌బాబు, కౌన్సిలర్‌లు మ్యాదరబోయిన వేణుయాదవ్, దొడ్డి శ్రీనివాస్, చిగురుమామిడి మండల అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, అక్కనపేట మండల అధ్యక్షుడు గొల్లపల్లి వీరాచారి, నాయకులు పిల్లి నర్సయ్య, శ్రీకాంత్, ఆయా గ్రామాల బీజేపీ కార్యకర్తలు, నాయకులు, తదితరులున్నారు.

## ఈవిఎం భద్రత, రిసిప్షన్ కేంద్రాల ఏర్పాటుకు

- ప్రతిపాదిత భవనాలను పరిశీలించిన కలెక్టర్, సీపి



ఖమ్మం, అక్టోబర్ 16, (మనం బ్యూరో): రానున్న శాసనసభ ఎన్నికల దృష్ట్యా ఇవిఎంల భద్రత, రిషిప్షన్ కేంద్ర ఏర్పాటుకు ప్రతిపా దిత భవనాలను జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్‌తో కలిసి సోమవారం పరిశీలించారు. వైరా అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి వైరా వ్యవసాయ మార్కెట్ కమిటీ గోడౌన్లు, సత్తుపల్లి అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి జ్యోతి నిలయం హైస్కూల్‌లను పరిశీలించి, చేయాల్సిన ఏర్పాట్ల గురించి అధి కారులకు సూచనలు చేశారు. ఇవిఎంల భద్రతకు గదులు, భద్రత దృష్ట్యా చేపట్టాల్సిన చర్యల గురించి పరిశీలించారు. రిషిప్షన్ కేంద్ర ఏర్పాటు, భోజన ఏర్పాట్లు, వాహనాల పార్కింగ్‌ల ఏర్పాటుపై చు ట్టూ తిరిగి పరిశీలించారు. బ్యారికేడ్ల ఏర్పాటు విషయమై అధికారులకు సూచనలు చేశారు. విద్యా సంస్థల్లో ఎన్నికల ప్రక్రియ చేపడుతున్న రోజులు ముందస్తుగా ఆయా విద్యాసంస్థల యాజమాన్యంకు తెలియపర్చి, ఆ రోజుల్లో పాఠశాలకు సెలవులు ఇచ్చేలా చూడాలన్నారు. ఇవిఎం స్ట్రాంగ్‌రూమ్, అదనపు ఇవిఎంలతో సహా భద్రపర్చడానికి సరియైన హాల్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఇవిఎం కమీషనింగ్‌కి అనువైన హాల్ చూడాలన్నారు. అనువుగా ఉండుటకు భవనాలకు ఏమైనా తాత్కాలిక మార్పులు చేపడితే, ఎన్నికల ప్రక్రియ తర్వాత యదాస్థితి తిరిగి అప్పగించాలన్నారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, అదనపు డిసిపి ప్రసాద్ రావు, కల్లూరు ఆర్డీవో అశోక్ చక్రవర్తి, ఏసీపీలు రహమాన్, రామాంజనేయులు, తహసీల్దార్లు శ్రీనివాస్, బాబ్జి ప్రసాద్, మునిసిపల్ కమిష నర్లు వెంకటేశ్వర్లు, సుజాత, వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి ప్రసాద్, అధికారులు తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన టీఆర్ఎస్ నాయకులు కొత్తపల్లి నరసింహారావు



మధిర, అక్టోబర్ 16(మనం న్యూస్): మధిర పట్టణంలో లడక బజార్ 17వ డివిజన్ టీఆర్ఎస్ నాయకులు కొత్తపల్లి నరసింహారావు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు.మధిర నియోజకవర్గ శాసనసభ్యులు, శాసనసభాపక్షనేత మల్లు భట్టి విక్రమార్క సతీమణి, అమ్మ ఫౌండేషన్ నందిని విక్రమార్క కొత్తపల్లి నరసింహారావు ఇంటికి వెళ్లి సాదరంగా కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.. ఈ సందర్భంగా కొత్తపల్లి నరసింహారావు, సంగెపు వెంకటేశ్వర్లు, కంభంపాటి అరుణ, కాంగ్రెస్ పార్టీలో చేరారు. మల్లు నందిని విక్రమార్క, సూర్య విక్రమాదిత్య కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలో ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రంగా హనుమంతరావు, మున్సిపాలిటీ కౌన్సిలర్ కోన ధనికుమార్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దారా బాలరాజు,17వ డివిజన్ కమిటీ అధ్యక్షుడు తలుపుల వెంకటేశ్వర్లు కాంగ్రెస్ నాయకులు పారుపల్లి విజయకుమార్, చెరుకూరి నాగార్జున, మొండితోక సుధాకర్, రంగా అప్పారావు, టీవి రెడ్డి, బొల్లెద్దు రాజేంద్ర, ఆదిమూలం శ్రీనివాసరావు, ఆదిమూలం పుల్లారావు, మొదలవారు పాల్గొన్నారు.

## చెక్‌పోస్టుల వద్ద విస్తృత తనిఖీలు

- పరిశీలించిన కలెక్టర్, సీపి



కల్లూరు, అక్టోబర్ 16, (మనం న్యూస్): చెక్‌పోస్టుల వద్ద పటిష్ఠ నిఘా చర్యలు చేపట్టి విస్తృత తణిఖీలు నిర్వహించాలని, నగదు, మద్యం రవాణాను నియంత్రించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. కలెక్టర్, సోమవారం పోలీసు కమీషనర్ విష్ణు. యస్ వారియర్తో కలిసి తిరువూరు క్రాస్ రోడ్ చెక్ పోస్ట్, కల్లూరు మండలం పేరువంచ గ్రామం వద్ద ఏర్పాటు చేసిన ఇంటర్ స్టేట్ (తెలంగాణ-ఏపీ సరిహద్దు) చెక్పోస్ట్, ముత్తగూడెం గ్రామం విఎం బంజర వద్ద ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ ఇంటర్ స్టేట్ (తెలంగాణ-ఏపీ సరిహద్దు) చెక్పోస్టులను ఆకస్మిక తనిఖీ చేశారు. పోలీసు సిబ్బంది విధులు నిర్వహణ, ఎన్ని వాహనాలు తనిఖీ చేసింది అడిగి తెలుసుకున్నారు. ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలని ఆయన తెలిపారు. నగదు, మద్యం రవాణా నియంత్రించాలన్నారు. సిసి కెమెరాల ఏర్పాటు చేయాలన్నారు. వాహనాల తనిఖీ సంబంధించి రిజిష్టర్లు నిర్వహించాలన్నారు. ప్రతి చెక్ పోస్ట్‌లో వీడియోగ్రఫీకి చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. అప్రమత్తంగా వుంటూ, 24 గంటల పటిష్ఠ నిఘా పెట్టాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా అదనపు డిసిపి ప్రసాద్ రావు, కల్లూరు ఆర్డీవో అశోక్ చక్రవర్తి, ఏసీపీ రామాంజనేయులు, తహశీల్దారు, అధికారులు తదితరులు ఉన్నారు.

## గాంధీ భవన్‌కు తాకిన సామాజికవర్గాల్లో అసమ్మతి సెగలు

- తొలి జాబితా ప్రకటించిన కాంగ్రెస్ పార్టీకీ పలు నియోజకవర్గాల్లో నిరసన
- టికెట్ ఆశించి భంగపడిన కొందరు నేతలు పార్టీకి రాజీనామా

హైదరాబాద్, అక్టోబర్ 16, (మనం న్యూస్): అసెంబ్లీ అభ్యర్థుల తొలి జాబితా ప్రకటించిన కాంగ్రెస్ పార్టీకి పలు నియోజకవర్గాల్లో నిరసన ఎదురైంది. టికెట్ ఆశించి భంగపడిన కొందరు నేతలు పార్టీకి రాజీనామా చేసి, పీసీసీ అధ్యక్షుడిపై ఆరోపణలు చేయగా. మరికొందరు గాంధీభవన్‌లో ఆందోళనకు దిగారు. కాంగ్రెస్ తొలి జాబితా ఆ పార్టీలో అగ్గి రాజేసింది. వివిధ సామాజికవర్గాల్లో అసమ్మతి సెగలు ఎగిసిపడ్డాయి. గాంధీ భవన్‌లో మేడ్చల్ నియోజకవర్గ నేతలు ఆందోళన చేపట్టారు. కాంగ్రెస్ బచావ్ అంటూ హరివర్ధన్ రెడ్డి అనుచరులు నినాదాలు చేశారు. మేడ్చల్ సర్వేల రిపోర్ట్ బయట పెట్టాలని డిమాండ్ చేశారు. హరివర్ధన్ రెడ్డి మేడ్చల్ నియోజకవర్గం నుంచి టికెట్ ఆశిస్తున్నారు. సర్వేల ఆధారంగా టికెట్ కేటాయించాలని కార్యకర్తలు డిమాండ్ చేశారు. ఉదయ్ పూర్ డిక్లరేషన్ ను అమలు చేయాలని కార్యకర్తలు కోరారు. మరోవైపు కాంగ్రెస్ అధిష్టానం ఇప్పటికే ప్రకటించిన తొలి జాబితాలో మేడ్చల్ టికెట్‌ను తోటకూర వజ్రేష్ యాదవ్‌కు కేటాయించారు. మరోవైపు. టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి కారణంగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా నష్టపోతోందని టీపీసీసీ కార్యదర్శి డాక్టర్ కురువ విజయ్ కుమార్ ఆరోపించారు. గన్ పార్క్ అమరవీరుల స్థూపం వద్ద ఆయన తన అనుచరులతో కలిసి ఆందోళనకు దిగారు. తెలంగాణ ఉద్యకారులకు టికెట్లు ఇవ్వకుండా వివక్ష చూపుతున్నారని ఆయన ఆరోపించారు. రేవంత్ రెడ్డి అక్రమాలపై ఈడీ, ఎలక్షన్ కమిషన్ కు ఫిర్యాదు చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన మొదటి లిస్ట్‌ను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఇక ఉప్పల్‌లో రాగిడి లక్ష్మారెడ్డి. పార్టీకి రాజీనామా చేశారు. టీపీసీసీ చీఫ్ నియంతలా వ్యవహరిస్తున్నారని. సెల్యూట్ కొట్టేవారికి టికెట్లు ఇస్తున్నారన్నారు. 30 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేస్తే మొండిచెయ్యి చూపించారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. తాను చేసిన తప్పేంటో ఉప్పల్ చౌరస్తాలో నిరూపిస్తారా అంటూ సవాల్ చేశారు రాగిడి లక్ష్మారెడ్డి. మరోవైపు కొల్లాపూర్ టిక్కెట్‌ను కాంగ్రెస్ పార్టీ జూపల్లి కష్ణారావుకు కేటాయించింది. దీంతో చింతలపల్లి జగదీశ్వర్ రావు ఆఫీస్‌లోని పార్టీ ఫ్లెక్సీలను అనుచరులు చించేశారు. అయితే ఇలా టికెట్లు ప్రకటించారో లేదో కాంగ్రెస్ పార్టీలో అలజడి మొదలైంది.ఇక పొత్తులో భాగంగా కొత్తగూడెం ఇవ్వొద్దని. కాంగ్రెస్ పార్టీనే పోటీ చేయాలని కాంగ్రెస్ నేతలు అంబేద్కర్ విగ్రహం దగ్గర ఆందోళన చేపట్టారు. కాంగ్రెస్ పార్టీ గెలిచే టిక్కెట్లను పొత్తులో భాగంగా %ూ%కి గానీ, గానీ ఇవ్వొద్దని నేతలు డిమాండ్ చేస్తున్నారు. సగం కంటే తక్కువ స్థానాలకే అభ్యర్థులను ప్రకటిస్తేనే ఈ స్థాయిలో రచ్చ జరిగితే ఇక మొత్తం స్థానాలకు అభ్యర్థుల జాబితా విడుదలైతే పరిస్థితి ఇంకెలా ఉండేదోనని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## నగదు పట్టివేత



నస్పూర్, అక్టోబర్ 16 (మనం న్యూస్): సరైన పత్రాలు లేని 3.10 లక్షల నగదు పట్టుకున్నట్లు ఎస్ఐ రవికుమార్ తెలిపారు. సోమవారం సిసిసి నస్పూర్‌లోని రాయల్ టాకిస్ ఏరియాలో పోలీసులు వాహనలు తనిఖీ చేస్తుండగా పోతురాజుల మల్లేష్ వద్ద 2.10 లక్షలు, పసుపునురి శంకర్ వద్ద లక్ష నగదు లభించాయని వాటికి సరైన పత్రాలు చూపించకపోవడంతో ఆ డబ్బును సీజ్ చేసి తదుపరి విచారణ కోసం ఎఫ్ఎస్టీ టీంకు అప్పగించమని ఎస్ఐ రవికుమార్ తెలిపారు.

## ఖోఖో పోటీలో బంగారు పతకం సాధించిన రాకేష్



లక్షెట్టిపేట్, అక్టోబర్ 16 (మనం న్యూస్): పట్టణంలోని మహాత్మ జ్యోతి బాపూలే బాలుర గురుకుల కళాశాల విద్యార్థి రాకేష్ రాష్ట్రస్థాయి ఎస్‌జిఎఫ్ అండర్ 17 ఖోఖో పోటీల్లో బంగారు పతకం సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ గౌతమ్ కుమార్ రెడ్డి తెలిపారు. అక్టోబర్ 13 నుండి 15 వరకు మహబూబ్ నగర్ జిల్లాలోని వనపర్తి లో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా తరపున పాల్గొని బంగారు పతకం సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రాకేష్ ను ఏటీపీ సునీత, పిడి రాజేష్, పిఇటి కార్తీక్, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది అభి నందించారు.

## బాధిత కుటుంబానికి ఆర్య వైశ్య సంఘం చేయూత



రామకృష్ణాపూర్, అక్టోబర్ 16 (మనం న్యూస్) : క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డు జ్యోతి నగర్ కు చెందిన బత్తిని శ్రీనివాస్ గౌడ్ ఇంట్లో సోమవారం ఉదయం కరెంట్ షర్ట్ సర్క్యూట్ కావడంతో మంటలు చెలరేగి ఇంట్లోని సామగ్రి, బట్టలు, సర్టిఫికెట్లు, కూలర్, టివి,20 వేల రూపాయల నగదు కాలిపోయిన విషయం తెలుసుకున్న రామకృష్ణాపూర్ ఆర్యవైశ్య సంఘం సభ్యులు నిత్యావసర సరుకులు,దుప్పట్లను సహాయంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ పుల్లురి సుధాకర్,మందమర్రి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కటకం నాగరాజు,రామకృష్ణాపూర్ పట్టణ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి అకెనపల్లి సురేష్, జాయింట్ సెక్రటరీ కలిపాక రామకృష్ణ,సభ్యులు ఏల్లంకి భీమయ్య, ఏల్లంకి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల వేళ.. విస్తృత తనిఖీలు



బెల్లంపల్లి, అక్టోబర్ 16 (మనం న్యూస్): అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా బెల్లంపల్లి పట్టణంలో ఎన్నికల అధికారులు, పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేస్తున్నారు. సోమవారం బెల్లంపల్లి వన్ టౌన్ పరిధిలో సిఐ బన్సిలాల్ చేపట్టిన తనిఖీల్లో స్థానిక కన్నాల హనుమాన్ విగ్రహం వద్ద ఒక వ్యక్తి వద్ద లక్ష రూపాయల నగదు లభించాయి. అదేవిధంగా పట్టణంలోని ఎస్బిఐ బ్యాంక్ సమీపంలో ఒక వ్యక్తి దగ్గర రెండు లక్షల 47 వేల రూపాయలు, మరో వ్యక్తి వద్ద మూడు లక్షల రూపాయలు లభించినట్లు తెలిపారు. ఆ నగదుకు సంబంధించి ఎలాంటి పత్రాలు చూపించకపోవడంతో నగదును ఫ్లయింగ్ స్కాడ్ టీంకు అప్పగించడం జరిగిందన్నారు. ఎన్నికల కోడ్ నియమావళి అమలులో ఉన్నందున ప్రజలు ఎవరైనా ఎలాంటి సరైన ధృవీకరణ పత్రము లేకుండా 50 వేలకు మించి నగదును ఉంచుకొని ప్రయాణం చేయవద్దని అధికారులు తెలిపారు. లభ్యమైన నగదుకు సంబంధించిన ఎలాంటి పత్రాలు లభించకపోవడంతో నగదును సీజ్ చేసినట్లు వివరించారు.

## నాకో అవకాశమివ్వండి.. అభివృద్ధి చేసి చూపిస్తా..



మంచిర్యాల, అక్టోబర్ 16 (మనం న్యూస్) : తనకో అవకాశమివ్వాలని.. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా అంటూ నస్పూర్ మున్సిపల్ వైస్ చైర్మన్, బిఎస్పీ అభ్యర్థి తోట శ్రీనివాస్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మంచిర్యాల అసెంబ్లీ నియోజకవర్గంలో బిఎస్పీ అభ్యర్థిగా బరిలో నిలిచిన ఆయన సోమవారం ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని హనుమంతుని పల్లె గ్రామంలో ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించిన ఆయన ఈ ఎన్నికల్లో తనకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు.

# అభివృద్ధి, సంక్షేమ పథకాలను సమగ్రంగా పరిశీలించి అధ్యయనం చేయాలి

- కలెక్టర్ బదావత్ సంతోష్

మంచిర్యాల ప్రతినిధి, అక్టోబర్ 16 (మనం న్యూస్): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై సమగ్రంగా పరిశీలించి అధ్యయనం చేయాలని కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి బి. శేషాద్రి, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్రావు, జిల్లా సంక్షేమాధికారి కె. చిన్నయ్య, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి నరేందర్, జిల్లా వ్యవసాయ అధికారి కల్పన లతో కలిసి సెంట్రల్ సెక్రటేరియట్ సర్వీస్ నుండి అసిస్టెంట్ సెక్షన్ అఫీసర్స్ ప్రొబేషనర్స్‌లు శిక్షణా కార్యక్రమంలో భాగంగా జిల్లాకు వచ్చిన ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలచే అమలు చేయబడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను సమగ్రంగా పరిశీలించి అధ్యయనం చేయాలని తెలిపారు. జిల్లాలోని లక్షెట్టిపేట మండలంలోని గుల్లకోట, హాజీపూర్ మండలంలోని దొనబండ, తాండూర్ మండలంలోని మాదారం, బెల్లంపల్లి మండలంలోని పాతబెల్లంపల్లి, భీమిని మండలంలోని బిట్టూర్పల్లి గ్రామ పంచాయతీలలో కొనసాగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను పరిశీలించాలని, గ్రామీణ జీవితంలోని సామాజిక ఆర్థిక అంశాలు, నిర్దిష్ట లక్ష్యాలు తెలుసుకోవాలని, అనుభవపూర్వక అభ్యాసానికి ఇది మంచి అవకాశమని తెలిపారు. ఒక గ్రామంలో ఉన్న సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితుల ప్రగతి గతిశీలతను అధ్యయనం చేయాలని, గ్రామీణ ప్రజలు, ముఖ్యంగా బి.పి.ఎల్. కుటుంబాలు, భూమి లేని కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, ఇబ్బందులను తెలుసుకోవడం, సామాజిక, ఆర్థిక, రాజకీయ కార్యకలాపాలలో మహిళల భాగస్వామ్య స్థాయిని తెలుసుకోవడం, జీవన నాణ్యత, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ప్రభావం పరంగా గ్రామంలో సంభవించిన మార్పులను అధ్యయనం చేయడం అవసరమని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను పూర్తి స్థాయిలో పరిశీలించాలని తెలిపారు. శిక్షణ కొరకు వచ్చిన బృందానికి గ్రామాలలో ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ల్యాండ్ రెవెన్యూ సంబంధించిన అంశాలు, మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం పరిధిలో జరుగుతున్న కార్యక్రమాలను పరిశీలించాలని తెలిపారు. గ్రామాల వారిగా అన్ని సదుపాయాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి, మంచిర్యాల డి.ఎల్.పి.ఓ.లు, ఫణింధర్రావు, ప్రభాకర్ రావు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి అబ్దుల్ హై, మండల పంచాయతీ అధికారులు, సబ్దల్ అలీ, వేదాల శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, సత్యనారాయణ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## వైఎస్ఆర్‌టీపీ బీ-ఫామ్ కోసం కారుకూరి సురేందర్ దరఖాస్తు

- మంచిర్యాల నియోజకవర్గంలో బీసీలకు రాజ్యాధికారం దక్కాలి

లక్షెట్టిపేట్, అక్టోబర్ 16 (మనం న్యూస్) : మంచిర్యాల నియోజకవర్గంలో బీసీల రాజ్యాధికారం కోసం పరితపిస్తున్న తనకు వై ఎస్ ఆర్ తెలంగాణ పార్టీ తరపున బీ – ఫామ్ కోసం శనివారం హైదరాబాద్ లో దరఖాస్తు చేసుకున్నట్లు మంచిర్యాల వైఎస్ఆర్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్, ప్రముఖ న్యాయవాది కారుకూరి సురేందర్ సోమవారం విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా కారుకూరి సురేందర్ మాట్లాడుతూ వైఎస్ ఆర్ సెంట్రల్ పార్టీ ఆఫీస్ ఇంచార్జ్ అరె లింగారెడ్డికి బీ– ఫామ్ కోసం దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. ఉద్యమం పేరుతో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ నాయకులు ప్రజల సంక్షేమాన్ని విస్మరించారని విమర్శించారు. ఇతర ప్రతి పక్షాలు సైతం ప్రజా వ్యతిరేక విధానాలను కనీసం ఖండించే స్థాయిలో కూడా లేరని మండిపడ్డారు. కేవలం వైఎస్ఆర్ పార్టీ నుంచి షర్మిలమ్మ మాత్రమే ప్రభుత్వ విధానాలను గట్టిగా వ్యతిరేకించి ప్రజలకు అండగా నిలిచిందన్నారు. ముఖ్యంగా మంచిర్యాల నియోజకవర్గం నుంచి ఒక్కసారి మాత్రమే బీ సీ ఎమ్మెల్యే పాలన సాగిందన్నారు.నియోజకవర్గంలో 70 శాతం బీసీలు, 28 శాతం ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు ఉండగా కేవలం 2 శాతం ఉన్నటువంటి దొరల పాలన ఎలా కొనసాగుతుందో ప్రజలు ఆలోచించవలసిన సమయం వచ్చిందన్నారు. బీసీ నాయకులు, కార్యకర్తలు, సమస్త ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని కోరారు. అంతేకాకుండా దళిత బంధు ఇతర పథకాల్లో అవినీతి జరిగిందని ఆరోపించారు. వై ఎస్ ఆర్ పార్టీ నుంచి అసెంబ్లీకి పోటీ చేయనున్న తనను కుల, మతాలకు అతీతంగా ప్రజలు ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. దొరల పాలనకు చరమగీతం పాడాలని ప్రజలకు పిలుపునిచ్చారు. వై ఎస్ ఆర్ పార్టీ అధికారంలోకి రాగానే అనేక రకాల సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట నాయకులు ఎంబడి వెంకటేష్, రవితేజ, చిరుత ప్రవీణ్, రాచర్ల సునీల్, బెల్లంపల్లి నియోజకవర్గ సమన్వయ కర్త చిలుక సంతోష్ తదితరులు వున్నారు.



## బిజెపి నుంచి బిఆర్ఎస్‌లో చేరికలు



హుజురాబాద్ టౌన్, అక్టోబర్ 16 (మనం న్యూస్): నియోజకవర్గంలోని బిజెపి నాయకులు దాదాపు రెండు వందల మంది కార్యకర్తలతో ఎమ్మెల్సీ పాడి కౌషిక్‌రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. సోమవారం హుజురాబాద్‌లోని సిటీ సెంట్రల్ హాల్లో నిర్వహించిన కార్యక్రమంలో వారికి కౌషిక్‌రెడ్డి గులాబీ కండువాలను కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఇదే రోజున జమ్మికుంట మండల కేంద్రంలో బిజెపి సభ జరగడం, దానికి కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ హాజరవడం గమనార్హం. ఈ సందర్భంగా జవ్వాజి కుమారస్వామి, యాద్గా అరవింద్, రాపర్తి అఖిల్ ,పొన్నాల అనిల్, ఎండి జానీ, విజయగిరి రాకేష్, కనుకుల రాజు ,గోనె రాజు, ప్రవీణ్, వీరస్వామి బ్రహ్మం, మహమ్మద్ పాషా, మహమ్మద్ ,అసిఫ్, శ్రీకాంత్, బన్నీ వంశీ ముఖ్య నాయకులు తో పాటు 200 మంది కార్యకర్తలు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ కనుమల్ల విజయ, కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ పింగిలి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి అధికారంలోకి రాగానే సింగరేణి కార్మికులకు ఐటి మినహాయింపు

- బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు వివేక్ వెంకటస్వామి

నస్పూర్, అక్టోబర్ 16 (మనం న్యూస్): బిజెపి అధికారంలోకి రాగానే సింగరేణి కార్మికులకు ఐటి మినహాయింపు వర్తింపజేయాలని బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎంపి వివేక్ వెంకటస్వామి తెలిపారు. శ్రీరాంపూర్ సింగరేణి ఏరియా ఆర్కే5 గని పై బి ఎం ఎస్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులతో సోమవారం గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికులు కలుస్తూ వారిని ఆప్యాయంగా పలకరించారు. సింగరేణిలో ప్రస్తుతం ఎలాంటి పరిస్థితులు ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో సింగరేణి కార్మికుల కీలకపాత్ర పోషించారని, 1995 లో సింగరేణి అప్పులో కి కోరుకుపోయినప్పుడు ఎన్టిపిసి నుంచి 400 కోట్లు ఇప్పించి లక్ష మంది కార్మికుల జీవితాలను తన తండ్రి, కేంద్ర మాజీ మంత్రి వెంకటస్వామి కాపాడారని తెలిపారు. తాను ఎంపీగా ఉన్నప్పుడు రెండు లక్షల వరకు ఇన్కమ్ టాక్స్ మినహాయింపు ఇప్పించినట్లు గుర్తు చేశారు. కోల్ ఇండియాలో ఉన్నట్టుగా సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు కూడా జీతాలు సౌకర్యాలు కల్పిస్తామని కార్మికులకు రెండు గుంటల భూమి ఇస్తామని చెప్పారు.

సింగరేణి సంస్థను ప్రైవేటీకరణ చేసే అధి కారం కేంద్రానికి లేదని ఈ విషయంలో అపోహాలు వద్దన్నారు. తెలం గాణ రాష్ట్ర ప్రభుత్వానికి సంస్థలో అధిక వాటా ఉన్నప్పటికీ సింగరేణికి చేసిందేమీ లేదని విమర్శించారు. మంచిర్యాల జిల్లా బిజెపి అధ్యక్షుడు రఘునాథ్ ఎర్రబెల్లి మాట్లాడుతూ సింగరేణి అభివృద్ధి, కార్మికుల సంక్షే మం కోసం రాబోయే ఎన్నికల్లో బిజెపికి మద్దతివ్వాలని విజ్ఞప్తి చేశారు. గతంలో సింగరేణి ఎన్నికల సందర్భంగా సీఎం కేసీఆర్ కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మోసం చేశారని విమర్శించారు. ఈ సమావేశంలో బిఎమ్ఎస్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ పెరం రమేష్, బిజెపి జిల్లా జనరల్ సెక్రెటరీ అందుగుల శ్రీనివాస్ బిజెపి నాయకులు, కార్యకర్తలు, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల్లో వసతులపై ప్రత్యేక దృష్టి

- ఎసిపి తిరుపతి రెడ్డి



లక్షెట్టిపేట్, అక్టోబర్ 16 (మనం న్యూస్): అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అన్ని పోలింగ్ కేంద్రాల్లో వసతులు, శాంతి భద్రతలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు ఎసిపి తిరుపతి రెడ్డి తెలిపారు. సోమవారం మండలంలోని ఇటిక్యాల, తిమ్మాపూర్, జెండా వెంకటాపూర్, వెంకట్రావు పేట్ గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాల్లో విద్యుత్ సరఫరా, ఓటింగ్ కోసం వచ్చే వృద్ధులకు ర్యాంపు సౌకర్యాలు, ఇతర ఏర్పాట్లను సిఐ కృష్ణ, ఎస్సై లక్ష్మణ్ తో కలిసి పరిశీలించారు. పోలింగ్ కేంద్రం గ్రామానికి ఎంత దూరంలో ఉంది, ఏమైనా సమస్యలు ఉంటాయా? అనే కోణంలో కూడా పరిశీలించారు. ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు ఎన్నికలు సజావుగా జరుగడానికి అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద తగిన ఏర్పాట్లు చేయనున్నట్లు ఎసిపి వివరించారు. గ్రామాల్లో ఏమైనా శాంతి భద్రతల సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, ఎన్నికలు సజావుగా జరిగేలా సహకరించాలని ప్రజలను కోరారు.ప్రతి రాజకీయ పార్టీ నాయకులు, కార్యకర్తలు నిబంధనల మేరకు తమ పార్టీ ప్రచారాలు చేసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలు పాటించాలని లేనిచో కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలి

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బదావత్ సంతోష్

మంచిర్యాల ప్రతినిధి, అక్టోబర్ 16 (మనం న్యూస్): శాసనసభ నియోజకవర్గాల ఎన్నికల నిర్వహణకు జిల్లాలో అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి రాములు, మున్సిపల్ కమీషనర్ మారుతి ప్రసాద్‌తో కలిసి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, రాజస్వ మండల అధికారి కార్యా లయాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్నందున అధికారులు బాధ్యతా యుతంగా విధులు నిర్వహించాలని, ఎన్నికల నిర్వహణకు అవసరమైన పూర్తి స్థాయి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. నవంబర్ 3వ తేదీన ఎన్నికల నోటిఫికేషన్ విడుదల, 10వ తేదీ నామినేషన్ సమర్పిం చేందుకు ఆఖరు తేది అని, 13న నామినేషన్ల పరిశీలన, 15 న అభ్యర్థులు నామినేషన్ ఉపసంహరణ, 30వ తేదీన పోలింగ్, డిసెంబర్ 3వ తేదీన కౌంటింగ్ జరుగుతాయని, ఎన్నికల నిబంధనలు డిసెంబర్ 5వ తేదీ వరకు అమలులో ఉంటాయని తెలిపారు. ఈ నేపథ్యంలో ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రం, మంచిర్యాల రాజస్వ మండల అధికారి కార్యాలయంలో నామినేషన్ కౌంటర్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## డిఫెన్స్ కొలువుల సాధనలో ఢిల్లీ డిఫెన్స్ కళాశాల విద్యార్థుల ప్రభంజనం





కొత్తపల్లి, అక్టోబర్ 16 (మనం న్యూస్): ఇటీవల ప్రకటించిన వివిధ ఆర్మీ నియామక ఫలితాల్లో ఢిల్లీ డిఫెన్స్ కళాశాలకు చెందిన విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఆర్మీలో 144, ఎస్ఎస్సి జిడిలో 22, తెలంగాణ పోలీస్ కానిస్టేబుల్ లో 21 మంది మొత్తం 187 విద్యార్థులు ఉద్యోగాలు సాధించారు. సోమవారం నగర శివారు లోని ఒక ఫంక్షన్ హాల్లో ఆర్మీ విజయోత్సవం -2023 పేరిట విజయోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఢిల్లీ డిఫెన్స్ కాలేజీ చైర్మన్ కొత్త సతీష్ రెడ్డి మాట్లాడుతూ డిఫెన్స్ రంగంలో వివిధ విభాగాల్లోకి ఏకంగా 1207 మంది పైగా ఒకేసారి ఎంపిక అయినందుకు చాలా గర్వంగా, సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించడం కొరకు అన్ని రకాల వసతులు, నాణ్యతమైన విద్యాబోధన తమ విద్యాసంస్థలో అందిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం తాము నిరంతరం కృషి చేస్తున్న కారణంగానే మెరుగైన ఫలితాలు సాధిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థుల వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఇంపాక్ట్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు

తిమ్మాపూర్, అక్టోబర్ 16 (మనం న్యూస్) : మండలంలోని ఎల్ ఎండి కాలనీ తాపాల లక్ష్మి నర్సింహా స్వామి దేవస్థాన ఆవరణలో సోమవారం కరీంనగర్ ఇంపాక్ట్ వారియర్స్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ పూలతో బతుకమ్మలను అందంగా రూపొందించిన మహిళలు ఆటపాటలు, కోలాటాల మధ్య బతుకమ్మలను కొలుచుకున్నారు. అనంతరం ఇంపాక్ట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంకట్రావు మాట్లాడుతూ తెలంగాణ ఆడపడుచులకు ముఖ్య పండుగ బతుకమ్మ పర్వదినమన్నారు. కరీంనగర్ ఇంపాక్ట్ ఆధ్వర్యంలో తొలిసారిగా బతుకమ్మ పండుగ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇంపాక్ట్ కరీంనగర్ సలహాదారులు అనిత మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కాలనీ వాసులతో, కుటుంబ సభ్యులతో మాత్రమే జరుపుకునే బతుకమ్మ పండుగను ఇంపాక్ట్ కుటుంబంతో జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఇంపాక్ట్ డైరెక్టర్ కుతాడి తిరుపతి మాట్లాడుతూ మనం తర తరాలనుండి వస్తున్న సంప్రదాయాలను గౌరవించుకొని భవిష్యత్తు తరాలకు అందించడం మన బాధ్యత అన్నారు. ఇంపాక్ట్ ఆధ్వర్యంలో జరిగే తొలి బతుకమ్మ పండుగ కరీంనగర్ లో జరుపడం అనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఇంపాక్ట్ సభ్యులు పిన్నం రవి, లక్ష్మణ్ కుమార్, సయ్యం సాయిబాబు, సుధాకర్ తో పాటు సుమారు వంద మంది ఇంపాక్ట్ ట్రైనర్స్ పాల్గొన్నారు.





## ఇంగ్లండ్ బౌలింగ్‌లో వాళ్లిద్దరూ వేస్ట్.. ఇలా అయితే టోర్నీలో కష్టమే..!

ఆఫ్ఘన్ చేతిలో దారుణంగా ఓడిన డిఫెండింగ్ ఛాంపియన్ ఇంగ్లండ్ ఇప్పుడు హాట్ టాపిక్గా మారింది. అసలు ఆఫ్ఘన్ చేతిలో ఇంగ్లండ్ ఓడిపోవడానికి కారణాలేంటని వెతికేపనిలో విశ్లేషకులున్నారు. ఇదే టైంలో కామెంటేటర్ ఆకాష్ చోప్రా ఇంగ్లండ్ జట్టుపై విరుచుకుపడ్డాడు. ఇంగ్లండ్ ఓటమికి బౌలర్లే కారణమంటూ ఇద్దరు బౌలర్లని టార్గెట్ చేశాడు ఆకాష్. ఆకాష్ చోప్రా తన యూట్యూబ్ చానల్లో ఇంగ్లండ్ ఓటమి గురించి విశ్లేషించాడు. 'ఇంగ్లండ్ టాస్ గెలిచిన తర్వాత బౌలింగ్ ఎంచుకోగానే నేను చాలా ఆశ్చర్యపోయాను. అది చిన్న గ్రౌండ్. పిచ్ కూడా ఫ్లాట్గా ఉండి పూర్తిగా బ్యాటింగ్కు అనుకూలించేలా ఉంది. అయితే బౌలింగ్ ఎంచుకో వడానికి పిచ్పై మంచు కురిసే అవకాశం ఉండడమేనని ఇంగ్లండ్ కెప్టెన్ బట్లర్ చెప్పాడు. కానీ అదే ప్పి భారత్ సెకండ్ బ్యాటింగ్ చేసినప్పుడు మంచు ప్రభావం పెద్దగా కనిపించలేదు. మరి ఇంగ్లండ్ బౌలింగ్ ఎందుకు ఎంచుకుందో అర్థమే కాలేద'న్నాడు. అలాగే ఈ ప్పి ఇంగ్లండ్ లాంటి డెప్త్ బ్యాటింగ్ లైనప్ ఉన్న జట్టు మొదట బ్యాటింగ్ చేసి ఉంటే కనీసం 350 నుంచి 400 పరుగులు చేసే అవకాశం ఉండేదని ఆకాష్ చెప్పుకొచ్చాడు. దానికి తోడు ఇంగ్లండ్ బౌలింగ్ లైనప్ ఆఫ్ఘన్ బ్యాటర్ల ముందు తేలిపో యింది. రీస్ టాప్లే ఒక్క మ్యాచ్లో బాగా ఆడాడు. క్రిస్ వోక్స్, శామ్ కర్రాన్ సగం సగం బౌలర్లలా కనిపించార న్నాడు. మార్క్ వుడ్ బాగా బౌలింగ్ చేసినా ఆశించినంతగా రాణించలేదు. ఇక స్పిన్ విభాగంలో కేవలం ఒకే ఒక్క లెగ్ స్పిన్నర్ ఆదిల్ రషీద్తో ఇంగ్లండ్ బరిలోకి దిగడాన్ని కూడా ఆకాష్ తప్పుబట్టాడు. లియామ్ లివింగ్స్టోన్ 10 ఓవర్లు వేయగలిగే బౌలర్ అని, జో రూట్ కూడా ఎక్కువ ఓవర్లు వేయగలడు. కానీ వీటన్నింటినీ ఉపయోగించుకోవడంలో ఇంగ్లండ్ పూర్తిగా ఫెయిల్ అయిందని, ఇంగ్లండ్ ఓటమికి బౌలింగే కారణమని ఆకాష్ కంక్లూడ్ చేశాడు.

## ఫిట్‌నెస్ టెస్టులే లేవు.. ఎలా గెలుస్తారు?

## పాక్ జట్టుపై వసీం అక్రమ్ షాకింగ్ కామెంట్స్



ఫిట్నెస్ టెస్టులే లేవు.. ఎలా గెలుస్తారు? పాక్ జట్టుపై వసీం అక్రమ్ షాకింగ్ కామెంట్స్ బాబర్ ఆజమ్ సారథ్యంలోని పాకిస్తాన్ క్రికెట్ జట్టుపై దిగ్గజ పేసర్ వసీం అక్రమ్ సంచలన ఆరోపణలు చేశాడు. అసలు పాక్ టీమ్లో ఫిట్నెస్ టెస్టు అనేదే నిర్వహించడం లేదని ఆరోపించాడు. భారత్తో మ్యాచ్లో ఫీల్డ్లో పాక్ ఆటగాళ్ల ఆట చూశాక అక్రమ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. భారత్తో మ్యాచ్లో దారుణ పరాజయం తర్వాత అక్రమ్ ఓ టీవీ ఛానెల్ వేదికగా స్పందిస్తూ.. 'ఈ జట్టు ఆటగాళ్ల ఫిట్నెస్పై నాకు ఆందోళనగా ఉంది. ప్రస్తుతం పాక్ టీమ్లో ఫిట్నెస్ టెస్టు లేదు. మిస్బా ఉల్ హక్ సారథిగా ఉన్నప్పుడు యో-యో టెస్టుతో ఇతర ఫిట్నెస్ టెస్టులను రెగ్యులర్గా నిర్వహించేవాళ్లు. ప్రొఫెషనల్ క్రికెటర్ తప్పకుండా నెలకు ఒకసారి అయినా ఫిట్నెస్ టెస్టులో పాల్గొనాలి. అలా చేయకుంటే మీకు ఇలాంటి ఫలితాలే (భారత్తో మ్యాచ్లో ఓటమిని ప్రస్తావిస్తూ) ఎదురవుతాయి..'అని అన్నాడు. అంతేగాక అక్రమ్ పాకిస్తాన్ క్రికెట్ మేనేజ్మెంట్పైనా విమర్శలు గుప్పించాడు. 'గత మూడేండ్లలో పాకిస్తాన్ క్రికెట్ బోర్డుకు ముగ్గురు ఛైర్మన్లు మారారు. దీంతో ఆటగాళ్లలో కూడా అభద్రతాభావం పెరిగింది. తర్వాత సిరీస్లో మేం ఆడతామో లేదో అన్న భావన ఆటగాళ్లలో ఉంది. భారత్తో మ్యాచ్లో 154-2గా ఉన్న స్కోరు ఉన్నఫళంగా 191 పరుగులకే ఆలౌట్ అవడం చాలా నిరాశపరిచింది..' అంటూ ఆవేదన వ్యక్తం చేశాడు. అహ్మదాబాద్ వేదికగా రెండ్రోజుల క్రితం భారత్ - పాక్ మధ్య జరిగిన మ్యాచ్లో తొలుత బ్యాటింగ్ చేసిన పాకిస్తాన్.. 42.5 ఓవర్లలో 191 పరుగులకే ఆలౌట్ అయింది. అనంతరం భారత్.. లక్ష్యాన్ని మూడు వికెట్లు మాత్రమే కోల్పోయి మరో 20 ఓవర్లు మిగిలుండగానే ఛేదించింది. ఈ విజయంతో భారత్.. వన్డే ప్రపంచకప్లో పాకిస్తాన్పై ఆధిక్యాన్ని 8-0కు పెంచుకుంది.

## అధికారిక పోస్టర్ రిలీజ్.. కోహ్లీపై ప్రశంసలు!



న్యూఢిల్లీ: నాలుగేళ్లకు ఒకసారి యావత్ క్రికెట్ ప్రపంచం పోటీ పడే ఒలింపిక్స్లో క్రికెట్కు చోటు దక్కింది. ఇటీవలే ఈ ప్రతిపాదనపై ఇంటర్నేషనల్ ఒలింపిక్ కమిటీ(ఐఓసీ) ఆమోదం తెలపగా.. తాజాగా ఐఓసీ సదస్సులో ఓటింగ్ నిర్వహించారు. ఐఓసీలోని ఇద్దరు సభ్యులు మాత్రమే క్రికెట్ను వ్యతిరేకించగా.. మిగిలిన వారంతా అనుకూలంగా ఓటేసారు. ముంబైలోనే ఐఓసీ సదస్సు జరగడం విశేషం. ఐఓసీ సభ్యుల ఆమోదం కూడా లభించడంతో క్రికెట్ ఒలింపిక్స్లో భాగమైనట్లు అధికారిక పోస్టర్ రిలీజ్ చేశారు. ఐదు క్రీడలను చేర్చాలనే ప్రతిపాదనకు ఆమోదం లభించిందని ఐఓసీ అధ్యక్షుడు థామస్ బాచ్ కూడా ప్రకటించారు. అయితే 2028 లాస్ ఏంజెల్స్ ఒలింపిక్స్ నుంచి టీ20 ఫార్మాట్లో క్రికెట్ మ్యాచ్లు నిర్వహించనున్నారు. క్రికెట్ (టీ20)తో పాటు బేస్ బాల్- సాఫ్ట్ బాల్, ఫ్లాగ్ ఫుట్బాల్, లక్రాస్ (సిక్సస్), స్క్వాష్లకు కూడా ఒలింపిక్స్లో అవకాశం కల్పించారు. ఇక ఐఓసీ విడుదల చేసిన పోస్టర్లో క్రికెట్ ఐకాన్గా టీమిండియా మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ ఫోటోను ఉపయోగించారు. లాస్ ఏంజెల్స్ 2028 ఒలింపిక్స్ నిర్వాహకులు విరాట్ కోహ్లీపై ప్రశంసల జల్లు కురిపించారు. విరాట్ కోహ్లీకి ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు ఉందని ఓ ఆర్గనైజర్ వెల్లడించాడు. 'సోషల్ మీడియాలో విరాట్ కోహ్లీకి 340 మిలియన్ల ఫాలోవర్స్ ఉన్నారు. ప్రపంచంలోనే అత్యధిక ఫాలోవర్లు కలిగిన మూడో అథ్లెట్ అతను. అతను ఇప్పటికే టైగర్ వుడ్స్, లీబ్రోన్, టామ్ బ్రాడీలను వెనక్కునెట్టాడు.'అని సదరు ఆర్గనైజర్ చెప్పుకొచ్చాడు. తాజా నిర్ణయంతో 148 ఏళ్ల తర్వాత ఒలింపిక్స్లోకి క్రికెట్ రీఎంట్రీ ఇవ్వబోతుంది. చివరి సారిగా 1900 ఒలింపిక్స్లో క్రికెట్ భాగంగా ఉంది. అదే తొలిసారి, చివరిసారి కూడా. అప్పుడు డెవాన్ అండ్ సోమర్సెట్ వండరర్స్ క్లబ్ (బ్రిటన్), ఫ్రెంచ్ అథ్లెటిక్ క్లబ్ యూనియన్ (ఫ్రాన్స్) మధ్య రెండు రోజుల మ్యాచ్ నిర్వహించారు. అయితే ఈ మ్యాచ్లో ఒక్క జాతీయ ఆటగాడూ లేకపో వడంతో పాటు జట్టుకు 12 మంది చొప్పున ఆటగాళ్లు ఆడారు. దాంతో ఈ మ్యాచ్కు ఫస్ట్క్లాస్ హోదా కూడా దక్కలేదు. తొలి ఇన్నింగ్స్లో బ్రిటన్ 117 పరుగులు చేయగా.. ఫ్రాన్స్ 78 పరుగులకే ఆలౌటైంది. రెండో ఇన్నింగ్స్లో 145/5 వద్ద బ్రిటన్ డిక్లేర్ చేసింది. ఛేదనలో ఫ్రాన్స్ 26 పరుగులకే కుప్పకూలడంతో బ్రిటన్ 158 పరుగుల తేడాతో నెగ్గింది. అప్పుడు బ్రిటన్కు రజతం, ఫ్రాన్స్కు కాంస్యం అందించారు. ఆ తర్వాత వీటిని పసిడి, రజత పతకాలుగా మార్చారు.

## పాక్ కొంపముంచిన బాబర్ ఆజామ్ కక్కుర్తి!



న్యూఢిల్లీ: పాకిస్థాన్ కెప్టెన్ బాబర్ ఆజ్మా టీమిండియా మాజీ ఓపెనర్ గౌతమ్ గంభీర్ ఘాటు విమర్శలు చేశాడు. భారత్తో జరిగిన మ్యాచ్లో బాబర్ ఆజామ్ హాఫ్ సెంచరీ కోసం కక్కుర్తి పడ్డాడని మండిపడ్డాడు. వ్యక్తిగత రికార్డు కోసం అతను నెమ్మదిగా బ్యాటింగ్ చేయడం పాకిస్తాన్ ఓటమిని శాసించిందని అభిప్రాయపడ్డాడు. వన్డే ప్రపంచకప్ 2023లో భాగంగా భారత్తో గత శనివారం జరిగిన మ్యాచ్లో పాకిస్థాన్ 7 వికెట్ల తేడాతో చిత్తుగా ఓడిన విషయం తెలిసిందే. ఈ గెలుపుతో వన్డే ప్రపంచకప్లో పాకిస్థా టీమిండియా ఆధిపత్యం 87-0గా మారింది.

తాజాగా అధికారిక బ్రాడ్ కాస్టర్ స్టార్ స్పోర్ట్స్ షోలో మాట్లాడిన గంభీర్.. పాకిస్థాన్ ఘోర పరాజయాన్ని విశ్లేషించాడు. బాబర్ ఆజామ్ స్వార్థపూరిత బ్యాటింగే ఆ జట్టు విజయవకాశాలను దెబ్బ తీసిందని తెలిపాడు. 'బాబర్ ఆజామ్ పిరికివాడు. భాగస్వామ్యం నెలకొల్పే క్రమంలో ఇద్దరు బ్యాటర్లు నెమ్మదిగా ఆడవద్దు. ఒకరు ధాటిగా ఆడితే మరొకరు యాంకర్ రోల్ పోషించాలి. కానీ బాబర్, రిజ్వాన్ చాలా స్లోగా బ్యాటింగ్ చేశారు. రిజ్వాన్ కంటే ముందు బ్యాటింగ్కు వచ్చిన బాబర్ ఆజామ్ అటాకింగ్ గేమ్ ఆడాల్సింది. కానీ అతను హాఫ్ సెంచరీ చేసుకోవాలనే ఆలోచనతో నెమ్మదిగా ఆడాడు. దాంతో పాకిస్థాన్కు ఘోర పరాజయం తప్పలేదు. వ్యక్తిగత రికార్డుల కోసం ఆడితే ఇలాంటి ఫలితాలే ఎదురవుతాయి. వరల్ క్లాస్ బ్యాటర్ అయిన బాబర్ ఆజామ్ చెత్త షాట్ ఆడబోయి వికెట్ పారేసుకున్నాడు. అప్పటికే 60 బంతులు ఆడి 50 పరుగులు చేసి కూడా అలాంటి షాట్ ఆడటం దారుణం. అతను ఔటైన బంతి పెద్దగా బౌన్స్ కూడా అవ్వలేదు. లెంగ్త్ బాల్ కూడా కాదు. పంచ్ షాట్ ఆడకుండా లెట్ కట్ ఆడబోయి వికెట్ పారేసుకున్నాడు. ఇప్పటికే అంతర్జాతీయ క్రికెట్లో బాబర్ ఆజామ్ చాలా పరుగులు చేశాడు. ఎన్నో ఘనతలను అందుకున్నాడు. కానీ మునపటి పాకిస్థాన్ బ్యాటర్లలా మాత్రం నిర్భయంగా ఆడటం లేదు. గత పాకిస్థాన్ జట్టులో షాహిద్ అఫ్రిది, ఇమ్రాన్ నజీర్, తౌఫిక్ ఉమర్ దూకుడుగా బ్యాటింగ్ చేసవారు. ప్రస్తుత జట్టు టాప్ ఆర్డర్లో ప్రత్యర్థిపై విరుచుకుపడే బ్యాటర్ ఒక్కరు కూడా లేరు. టాప్ క్వాలిటీ బౌలింగ్ అటాక్ను ఎదుర్కొంటున్నప్పుడు ఎలాంటి భయం లేకుండా స్వేచ్ఛగా ఆడాలని డ్రెస్సింగ్ రూమ్లో చర్చించుకోవాలి. 150 పరుగులకే ఔటైనా.. ఏ మాత్రం భయపడకుండా బ్యాటింగ్ చేయాలి. టాప్-3 త్వరగా ఔటైనా.. నెంబర్ 4-5 బ్యాటర్లు జట్టును ఆదుకుంటారు.'అని గంభీర్ చెప్పుకొచ్చాడు.




మనం సినిమా

manamcinema

## ప్రతి సీన్ గొప్పగా అనిపిస్తుంది - రవితేజ



మాస్ మహారాజ్ రవితేజ హీరోగా టైగర్ నాగేశ్వరరావు బయోపిక్ రాబోతుంది. ఇండియన్ రాబిన్ హుడ్ గా పేరుగాంచిన స్టువర్ట్ పురానికి చెందిన వ్యక్తినే ఈ 'టైగర్ నాగేశ్వరరావు'. ఈ సినిమా ఈ నెల 20వ తేదీన థియేటర్లలో విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంటును హైదరాబాద్ 'శిల్పకళావేదిక'లో గ్రాండ్గా నిర్వహించారు. ఈ వేదికపై రవితేజ మాట్లాడుతూ .. ఈ సినిమాలో ప్రతి సీన్ చాలా గొప్పగా అనిపిస్తుంది .. అందుకు కారణం 'మధి' ఫొటోగ్రఫీ. జీవీ ప్రకాశ్ కుమార్ సంగీతం నెక్స్ట్ లెవెల్కి తీసుకుని వెళుతుంది. డైలాగ్స్ను విపరీతంగా ఎంజాయ్ చేస్తారు అని చెప్పాడు. అలాగే రేణు దేశాయ్ గురించి రవితేజ మాట్లాడుతూ.. రేణు దేశాయ్ గారు చాలా కాలం తరువాత కమ్ బ్యాక్ ఇచ్చారు. ఒరిజినల్ కేరక్టర్కి చాలా దగ్గరగా ఆమె కనిపిస్తారు. ఆ పాత్రకి ఆమె చాలా కరెక్టుగా సరిపోయారు. ఆమె పాత్ర సినిమాకి హైలైట్గా నిలుస్తుంది. డైరెక్టర్ వంశీ గురించి మాత్రం రిలీజ్ తర్వాత మాట్లాడ తాను అంటూ రవితేజ ముగించాడు. అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ బ్యానర్పై అభిషేక్ అగర్వాల్ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాడు. ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి.



## ఆ నిర్ణయం నాకు ఎంతో ఇంపార్టెంట్



'టైగర్ నాగేశ్వరరావు' సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ లో రేణు దేశాయ్ మాట్లాడిన మాటలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. రేణు దేశాయ్ ఈ సినిమాలో ముఖ్యమైన పాత్రను పోషించింది. ఈ సందర్భంగా రేణు దేశాయ్ మాట్లాడుతూ .. నేను సినిమా ఇండస్ట్రీకి వచ్చి దాదాపు 23 ఏళ్లు అయింది. అయినా నాకు మాత్రం 'బద్రీ' ఈ మధ్యనే రిలీజ్ అయిందనే ఫీలింగ్ ఉంది. ఇంతకాలంగా నేను తెలుగు సినిమాలు చేయకపోయినా, మీరంతా నా పై అదే ప్రేమను చూపిం చారు. ఈ సినిమాలో నాకు ఛాన్స్ ఇచ్చిన దర్శక నిర్మాతలకు నేను థ్యాంక్స్ చెబుతున్నాను అని రేణు దేశాయ్ చెప్పుకొచ్చారు. రేణు దేశాయ్, రవితేజ గురించి కూడా మాట్లాడుతూ.. 'రవితేజగారి వంటి సీనియర్ స్టార్ తో కలిసి పనిచేయడం ఆనందంగా అనిపిస్తోంది. రవితేజ తీసుకున్న నిర్ణయం నాకు ఎంత ఇంపార్టెంట్ అనేది ఆయనకు తెలియదు. ఈ వేదిక ద్వారా .. పర్సనల్ గాను రవితేజ గారికి థాంక్స్ చెబుతున్నాను' అని రేణు దేశాయ్ ఎమోషనల్ కామెంట్స్ చేసింది. ఇండియన్ రాబిన్ హుడ్ గా పేరుగాంచిన స్టువర్ట్ పురానికి చెందిన వ్యక్తినే ఈ 'టైగర్ నాగేశ్వరరావు'. ఈ సినిమా ఈ నెల 20వ తేదీన థియేటర్లలో విడుదల కానుంది. అభిషేక్ అగర్వాల్ ఆరట్స్ బ్యాన్న అభిషేక్ అగర్వాల్ అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాడు.

ఇప్పుడు కుర్రకారు జపం చేస్తున్న పేరేదైనా ఉందా..? అంటే ఒక్క క్షణం ఆలోచించకుండా చెప్పే పేరు మృణాల్ఠాకూర్. ఈ మరాఠీ ముద్దుగుమ్మ లవ్ సోనియా సినిమాతో సూపర్ పాపులారిటీ తెచ్చుకుంది. 2022లో సీతారామం చిత్రంలో సీతామహాలక్ష్మి (ప్రిన్సెస్ నూర్ జహాన్) పాత్రకు ప్రాణం పోసి.. తెలుగులో కూడా కోట్లాది మంది అభిమానులను సంపాదించుకుంది. ట్రెండీ డ్రెస్‌లోనైనా, చీరకట్టులోనైనా మృణాళ్ ఠాకూర్ సోయగానికి ఫిదా అవ్వాల్సిందే. సోషల్ మీడియాలో చురుకుగా ఉండే ఈ వన్ ఆఫ్ ది లీడింగ్ బ్యూటీ తాజాగా బ్లాక్ ఔట్‌ఫిట్‌లో అదరగొట్టేసింది. మృణాళ్ తారక దిగొస్తుందా..? అన్నట్టుగా క్యారవాన్ నుంచి బ్లాక్ కాస్ట్యూమ్స్‌లో నడుచుకుంటూ వస్తున్న విజువల్స్ ఇప్పుడు నెటిజన్లను కట్టిపడేస్తున్నాయి. మృణాళ్ ఠాకూర్ ప్రస్తుతం కామెడీ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతున్న హిందీ మూవీ ఆంక్ మిచోలి. పరేశ్ రావల్, అభిమన్యు దస్సానీ ఇతర ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ మూవీ అక్టోబర్ 17న గ్రాండ్‌గా విడుదల కానుంది. రిలీజ్ డేట్ దగ్గర పడుతున్న నేపథ్యంలో ప్రమోషన్స్‌లో భాగంగా ఇలా దర్శనమిచ్చింది మృణాళ్ ఠాకూర్. అందానికే అసూయ పుట్టేలా ఉన్న మృణాళ్ ఠాకూర్ సోయగాలకు నెటిజన్లు ఫిదా అవుతున్నారు.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500037.Telangana and Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952. E-mail Id: editor@manamnews.com.